

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 59 • పేజీలు : 12 • గురువారం 28 నవంబరు 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati

## మోదీతో డిప్యూటీ సీఎం పవన్ సమావేశం

◆ జలజీవన్ మిషన్,ఏపికి రావలిసిన నిధులపై చర్చలు
◆ ఏపికి కేంద్రం చేస్తున్న సాయానికి పవన్ కృతజ్ఞతలు
◆ దాదాపు అరగంట పాటు సాగిన మోదీ,పవన్ సమావేశం
◆ డిప్యూటీ సీఎం హోదాలో ఢిల్లీకి వెళ్లడం ఇది రెండోసారి
◆ వరుసగా పలువురు కేంద్రమంత్రులను కలిసిన పవన్
◆ ఎగుమతుల ప్రక్రియను సింగల్ విండో విధానానికి మార్చాలి..



అమరావతి, నవంబర్ 27 (ఆంధ్రప్రత్రిక): ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటనలో బిజీ బిజీగా ఉన్నారు.నిన్న పలువురు కేంద్ర మంత్రులను కలవగా.. ఇవాళ ప్రధానమంత్రి మోదీతో భేటీ అయ్యారు.పార్లమెంట్ భవనంలోని ప్రధాన మంత్రి కార్యాలయంలో మోదీతో పవన్ సమావేశమయ్యారు. జలజీవన్ మిషన్ అమలు, ఏపీకి నిధులపై మిగతా 7లో

◆ అదానీ విషయంలో కేంద్ర సర్కార్ వైఖరి ఏమిటో చెప్పాలి..
◆ సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపైనా లోక్‌సభలో చర్చ
◆ అసభ్యకర పోస్టుల వ్యవహారంపై కేంద్రం సీరియస్
◆ కఠినమైన చట్టాలను రూపొందించాన్న మంత్రి అశ్విని వైష్ణవ్
◆ ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో జరిగిన హింసాకాండపై చర్చించాలి
◆ భారత గ్రోత్ స్టోరీని అడ్డుకోవడమే యూఎస్ ఆరోపణల ఉద్దేశం
◆ సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టే వాళ్లను వదిలిపెట్టబోం..
◆ సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. దేశవ్యాప్తంగా ఉంది..



## లోక్‌సభలో విపక్షాల గందరగోళం

న్యూఢిల్లీ, నవంబర్ 27 : అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని రాహుల్ డిమాండ్అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీపై అమెరికాలో లంచం ఆరోపణలు, ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో జరిగిన హింసాకాండపై బుధవారం లోక్‌సభలో విపక్షాలు గందరగోళం సృష్టించాయి. ఈ సందర్భంగా విపక్ష ఎంపీలు కూడా నినాదాలు చేశారు. దీంతో తొలుత లోక్‌సభ 12 గంటల వరకు వాయిదా పడినప్పటికీ, ఆ తర్వాత మిగతా 7లో

## విమానాలకు బాంబు బెదిరింపులు..

- ఈ ఏడాదిలో విమానాలకు 994 బాంబు బెదిరింపులు : కేంద్రమంత్రి




న్యూఢిల్లీ,నవంబరు 27 : ఇటీవల పలు భారత విమానయాన సంస్థలకు వరుస బాంబు బెదిరింపులు కలకలం రేపిన విషయం తెలిసిందే. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా ఈ విషయంపై చర్చలు జరిగాయి. ఈ నేపథ్యంలో కేంద్ర విమానయాన శాఖ సహాయ మంత్రి మిగతా 7లో

## అదానీని కాపాడుతున్న కేంద్రం

- లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ,నవంబరు 27 : సౌర విద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించి అదానీ లేదా, అదానీ గ్రూపు వ్యక్తులు భారతీయ అధికారులకు ముడుపులు ముట్టజెప్పారని అమెరికా కోర్టులో కేసు నమోదైంది. ఈ వ్యవహారం ప్రస్తుతం పెను సంచలనం సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్రంపై విరుచుకుపడ్డారు. బుధవారం మిగతా 7లో

## మోదీ నిర్ణయమే ఫైనల్

- మా మధ్య ఎలాంటి విభేదాలు లేవు ఏక్‌నాథ్ షిండే కీలక వ్యాఖ్యలు



ముంబై, నవంబరు 27 : మహారాష్ట్రలో సీఎం పదవిపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ, రాష్ట్రపు అపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ మిగతా 7లో




## రంగంలోకి 'ఈగల్'

- గంజాయి విక్రయిస్తే సంక్షేమ పథకాలు కట్
- గంజాయి, డ్రగ్స్ పై ఇక యుద్ధమే - నిర్మూలనకు క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఉక్కుపాదం మోపాలి - నార్కోటిక్స్ నియంత్రణపై కేబినెట్ సబ్ కమిటీ భేటీలో మంత్రి లోకేష్
- ఏపీ యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ ఇకపై ఈగల్‌గా మార్పు

మంగళగిరి,నవంబర్ 27 (ఆంధ్రప్రత్రిక): రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ పూర్తిస్థాయి నియంత్రణకు యుద్ధం చేయాలని, ఇకపై క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఉక్కుపాదం మోపాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు మిగతా 7లో

## డీఎస్సీ అభ్యర్థులు శుభవార్త



◆ డీఎస్సీకి సిలబస్ నోటిఫికేషన్ ఇస్తామని ప్రకటన..
◆ చదివేందుకు మరింత సమయం ఇస్తాం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

## ఎపి గవర్నర్‌ను కలిసిన వైఎస్ షర్మిల



అమరావతి,నవంబరు 27 (ఆంధ్రప్రత్రిక): ఏపి గవర్నర్‌ను బుధవారం నాడు వైఎస్ షర్మిలా కలిసారు. కలిసిన వెంటనే అదానీ,జగన్ మధ్య అవినీతి డీల్ మీద గవర్నర్‌కి వైఎస్ షర్మిలా ఫిర్యాదు చేశారు.ఈ డీల్ వల్ల ఆంధ్రకు తీవ్ర నష్టం జరుగుతుంది అని వైఎస్ షర్మిలా మిగతా 7లో

◆ అదానీ,జగన్ మధ్య అవినీతి డీల్ మీద గవర్నర్‌కి ఫిర్యాదు చేశాం..
◆ ఈ డీల్ వల్ల ఆంధ్రకు తీవ్ర నష్టం జరుగుతుంది..
◆ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు భారం..లాభం అదానీకి
◆ ఈ డీల్ కోసం ఆంధ్ర రాష్ట్ర ప్రజలను తాకట్టు పెట్టారు..
◆ ఇలాంటి ముడుపుల డీల్స్ వల్ల ప్రజలపై విద్యుత్ భారం
◆ మన ప్రభుత్వం కనీసం ఒక్క చర్య కూడా లేదు..
◆ వైఎస్ షర్మిల

## మృతుడి కుటుంబాన్ని ఆదుకోండి

◆ పరవాడ ఫార్మా కంపెనీలో విషవాయువుల లీకేజీ ప్రమాదం..
◆ పరవాడ ఫార్మా కంపెనీ ఘటనపై జగన్ దిగ్భాంతి
◆ క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించండి



అమరావతి,నవంబరు 27 (ఆంధ్రప్రత్రిక): అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మా కంపెనీలో విషవాయువుల లీకేజీ ప్రమాదంపై మిగతా 7లో

## సురక్షితంగా ఒడ్డుకు చేరిన మత్స్యకారులు



◆ ఇంజన్ విఫలమై తొమ్మిది మందితో సముద్రంలో నిలిచిపోయిన బోటు
◆ యుద్ధప్రాతిపదికన చర్యలకు ఉపక్రమించిన విపత్తుల నిర్వహణ శాఖ
◆ 9 మంది ప్రాణాలు కాపాడిన ఆపద సహాయక బృందాలు
◆ రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా

అమరావతి,నవంబరు 27 (ఆంధ్రప్రత్రిక): ఇంజన్ విఫలమై తిరుపతికి 35 కిలోమీటర్ల దూరంలో కృష్ణ పట్నం పోర్టుకు సమీపంలో నిలిచిపోయిన బోటును సురక్షితంగా వెనక్కు తీసుకురాగలిగామని రెవిన్యూ ( భూ పరిపాలన, విపత్తుల నిర్వహణ, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, మిగతా 7లో



## తప్పకుండా వారిని శిక్షించాలి

◆ నన్ను హింసించిన వారంతా జైలుకు వెళ్లడం ఖాయం
◆ సునీల్‌కుమార్ విదేశాలకు పారిపోకుండా లుకౌట్ నోటీసులు ఇవ్వాలి
◆ ఎపి డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు

అమరావతి, నవంబరు 27 (ఆంధ్రప్రత్రిక): సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయ్ పాల్ అరెస్టును ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ మిగతా 7లో

## భార్గవ్‌రెడ్డికి ఎపి హైకోర్టులో ఎదురుదెబ్బ



◆ సజ్జల భార్గవ్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్లు..
◆ ఈ కేసును 29కి వాయిదా వేసిన ఎపి హైకోర్టు
◆ ఇక ఇలాంటి అన్ని కేసుల పిటిషన్లు 29 విచారిస్తాం
◆ ప్రస్తుతం 9 కేసులు ఉంటే..90కి మించి పెరిగేలా కేసులు

అమరావతి,నవంబరు 27 (ఆంధ్రప్రత్రిక): సజ్జల భార్గవ్ రెడ్డికి ఏపీ హై కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. వైసీపీ సోషల్ మీడియా వింగ్ నేత సజ్జల భార్గవ్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్లు ఈ నెల 29కి వాయి దా వేసింది ఏపీ హైకోర్టు. సజ్జల భార్గవ్ రెడ్డి తరఫున వాదనలు మిగతా 7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు

# తప్పెవరిది?

దేశంలో, రాష్ట్రాలలో ఎన్నో ఎన్నికలు వస్తున్నాయి, పోతున్నాయి, అధికా రాలు మారుతున్నాయి.కానీ!మారనిది ఒక్కటి పెరుగుతున్న నిరుద్యోగం.మరొకటి పెరుగుతూనే వున్న ధరలు. లక్షల ఉద్యోగాల కల్పన అంటూ ఎన్నికల వేళ అన్ని రాజకీయపార్టీలు ఊదరగొడుతుంటాయి.అధికారంలోకి రాగానే ఆ అంశం అసంపూర్ణంగానే మిగిలిపోతోంది.సంస్థలు, వ్యవస్థలు, వ్యాపారాలు,చదువులు అన్నీ పెరుగుతున్నాయి.ఉద్యోగ కల్పనలో సమన్వయం లోపిస్తూనే వుంది. ఈ తప్పెవరిది?పాలకులదే!రెండేళ్ల నాడు నిరుద్యోగితా రేటు 8.3శాతానికి ఎగబాకిందని'సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ'(సీఎంఐఈ) అం దించిన నివేదిక ద్వారా అర్థమవుతోంది.ఈ నివేదిక వచ్చి కూడాచాలాకాల మైంది.ఉపాధిలో సమగ్రత,సమతుల్యత ఇంకా ప్రశ్నార్థకంగానే వున్నాయి.పట్టణా ల్లో నిరుద్యోగం మరింత ప్రబలుతున్నట్లు సంఖ్యలు చెబుతున్నాయి.ఈ మధ్య కాలంలోనే ఇదే అధికమని చెబుతున్నారు.పట్టణాలతో పోల్చుకుంటే గ్రామీణ ప్రాంతాలు కాస్త మెరుగ్గా ఉన్నాయి.కరోనా సృష్టించిన ఆర్థిక మందగ మనం,ప్రపంచంలో వచ్చిన మార్పులు,ఉక్రెయిన్ –రష్యా యుద్ధం మొదలైనవి ఈ దుస్థితికి ప్రధానమైన కారణమని భావించాలి.కరోనా మళ్ళీ జూలు దులుపుతోందనే వార్తలు గత కొన్ని రోజుల నుంచి వినపడుతున్నాయి. పెరుగు తున్న ధరలు,డిమాండ్ మందగించడం,ఆర్థిక రికవరీ నెమ్మదించడం మొదలైన కారణాల వల్ల ఉద్యోగ,ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయని పరిశీలకులు భావి స్తున్నారు.నిరుద్యోగపర్వంలో రాజస్థాన్, హరియాణా,ఝార?ండ్,బీహార్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నట్లు అంకెలుచెబుతున్నాయి.ఉత్తరాది రా ష్ట్రాలతో పోల్చుకుంటే దక్షిణాది రాష్ట్రాలు కాస్త మెరుగ్గా ఉన్నాయనే వార్త కాస్త ధైర్యాన్నిస్తోంది.నిన్నటి తీక్ష్ణ కరోనా కాలంలో లక్షలాదిమంది ఉపాధిని, ఉద్యోగాలను కోల్పోయారు. సాధారణ పరిస్థితులు రావాలంటే ఇంకాస్త సమయం పట్టవచ్చునని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.ఉపాధి,ఉద్యోగకల్పనలో ప్రయాణం మందకొడిగా సాగడమేకాక,వినిమయం కూడా గణనీయంగా పడిపోయింది.తయారీ రంగం కూడా ఇంకా కోలుకోవాల్సి వుంది.ద్రవ్యోల్బణ భయాలు, సరఫరా చైన్ లోని ఇబ్బందులు తయారీ రంగంపై దుష్ప్రభావాన్ని చూపించాయి.ముడిపదార్థాల ధరలు పెరగడం,నిర్వహణ ఖర్చులు చేయిదాటి పోవడంతయారీ రంగాన్ని కుదిపేశాయి.తయారీ కార్యకలాపాలుకొంత ఆందోళన కరంగా ఉన్నప్పటికీ,ఉత్పత్తి పెరుగుతోందని సంబంధిత వర్గాలు అంటున్నాయి. ఇది కాస్త ఊరటనిచ్చే మాట.ఇది ఇలా ఉండగా, మన దేశంలో నిరుద్యోగ సమస్యే ఉండదని మన ప్రధాని నరేంద్రమోదీ బలంగా చెబుతున్నారు. స్వావలంబన సాధించేందుకు ఆత్మనిర్భర్ వైపు దేశం అడుగులు వేస్తోందని ప్రధానమంత్రి అంటున్నారు.ప్రజలంతా స్థానికంగా తయారైన ఉత్పత్తులను కొనుగోలు చేస్తే దేశంలోని నిరుద్యోగ సమస్య తీరుతుందని జాతికి నరేంద్రమోదీ సూచిస్తున్నారు.కాకపోతే, నిరుద్యోగం పూర్తిగా సమసిపోవాలంటే మరో పాతికేళ్ళు ఆగాలని ప్రధాని అంటున్న మాటలను కూడా పరిగణలోకి తీసుకోవాలి. ప్రతి పక్షాలు మాత్రం 'మేక్ ఇన్ ఇండియా'పై మండిపడుతున్నాయి.దేశం నుంచి పలు అంతర్జాతీయ వాహన తయారీ సంస్థలు నిష్క్రమించాయని,అందుకుకేంద్ర ప్రభు త్వం తీరే కారణమని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.గత ఐదేళ్లలో దాదాపు రెండుకోట్లమంది ఉద్యోగాలు కోల్పోయారని మీడియాలో వచ్చిన కథనాలే ప్రబలిన నిరుద్యోగితకుప్రత్యక్ష సాక్ష్యమని విపక్షనేతలు వాపోతున్నారు.ఉపాధిలేమితో ఉత్పాతం రాకుండా చూసుకోవడం ప్రభుత్వాల బాధ్యత.సారవంతమైన పంట భూములు, అపారమైన ఖనిజసంపద, సహజవనరులు అనేకం మనకున్నా యి.వాటిని సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవడంలో మనం ఎంతో వెనకబడి ఉన్నామన్నది పచ్చినిజం.పల్లెలను ఉత్పత్తి కేంద్రాలుగా మార్చి,పరిశ్రమలను, పెట్టుబడులను ఆకర్షిస్తే గ్రామీణభారతంలోఉపాధి అవకాశాలు పెరుగుతాయని నిపుణులు సూచిస్తున్నారు.ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలోరాష్ట్ర ప్రభుత్వాలుఇంకా చురుకుగాముందుకు సాగాలి. కష్టాలను అధిగమిస్తూ కొత్త అవకాశాలను సృష్టించుకుంటూ,స్పృశించని రంగాల వైపు దృష్టి సారించడం, ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను ఎంచుకోవడం మొదలైనవిపరిష్కార మార్గాలు. నిరుద్యోగం శాపం కారాదు. ప్రతిభకు సానబడుతూ, అవసరాలను,ఎక్కువ డిమాండ్ ఉన్న రంగాలను గుర్తిస్తూ ముందుకు సాగడం శ్రేయస్కరం.ఉద్యోగిత,ఉపాధి పెరు గుదలలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు,వ్యక్తులు కూడా భాగస్వామ్యం కావాలి. ఏలి కలు హృదయపూర్వకంగా దృష్టిపెడితే,నిరుద్యోగిత దూరమవుతుంది.సార్వత్రిక ఎన్నికలు వచ్చి వెళ్ళిపోయాయి.నిజంగా జమిలి ఎన్నికలు వస్తే,మళ్ళీ కొత్త ప్రభుత్వాలు,కొత్త హామీలు, పాత నేతలు,పాత మాటలు..షరా మామూలే! మారనిది ఒకటే నిరుద్యోగం! స్వయంగా రాణించాలంటే యువతలో నాణ్యతా ప్రమాణాలు పెరగాలి.ఉత్పాదకతను పెంచడం ప్రభుత్వాల ముఖ్య కర్తవ్యం.జాతి నిర్మాణంలో భాగస్వామ్యులు పెరగాలి.అభివృద్ధిలో కేంద్ర –రాష్ట్ర సంబంధాలు కూడా కీలకం. రాజకీయాలకు రాష్ట్రాలను తద్వారా యువతను బలిచేయడం ధర్మం కాదు.కొత్త పరిశ్రమలు, సంస్థలు,వ్యవస్థలు నిర్మాణమయ్యే క్రమంలో రాష్ట్రాలాన్నింటికి సరి యైన వాటాలు దక్కాలి. వెనుకబడిన రాష్ట్రాలకు,కష్టాల్లో ఉన్న రాష్ట్రాలకు వాటాలు పెర గాలి.ఇంకా కుదురుకోని,వెనుకబడిన రాష్ట్రంగానే వున్న ఆంధ్రప్రదేశ్ వైపు కేంద్రం మరింత ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.

# ముందు జాగ్రత్తలే అల్జీమర్స్‌కు మందు

ప్రపంచ మానవాళిని పీడిస్తున్న అనారోగ్య సమస్యల్లో అల్జీమర్స్ వ్యాధి ప్రమాదకరంగా పరిణమించింది .ఈవ్యాధివైద్య ఆరోగ్యశాస్త్రానికి గొప్ప సవాల్ గా నిలవటం శోచనీయం..అల్జీమర్స్ వ్యాధికి గురై చాలామంది మృత్యువాత పడుతున్నారు.అల్జీమర్స్ ఒక న్యూరలోజికల్ డిజార్డర్ 'మరియు మెదడు సంకోచం' బ్రెయిన్ సెల్స్ డై 'వంటి సమస్యలకు కారణం అవుతుంది. అల్జీమర్స్ వల్ల జ్ఞాపకశక్తి కోల్పోవడం' భాష సమస్య పరిష్కార మరియు ఇతర ఆలోచన సామర్థ్యాలు కోల్పోవడం జరుగుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల చేసిన అధ్యయనం ప్రకారం అల్జీమర్స్ వ్యాధి వల్ల అమెరికాలో 7వ మరణానికి దారితీసే వ్యాధిగా గుర్తించి నట్లు అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. 65ఏళ్ల కంటే ఎక్కువ వయసు ఉన్నవారు అల్జీమర్స్ తో చాలా మంది మరణిస్తున్నారు. ఈవ్యాధి వృద్ధులను ఎక్కువగా ప్రభావితం చేస్తుంది.ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిశోధన ప్రకారం ఈ వ్యాధి 30 లేదా 40 యేళ్లలోపు వ్యక్తులను కూడా ప్రభావితం చేస్తుంది. 65 సంవత్సరాల వయసు దాటిన ప్రతి 9మందిలో ఒకరు ఈ వ్యాధికి గురయ్యే అవకాశం ఉందనీ ఆరోగ్య అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. కేవలం వృద్ధులకు మాత్రమే పరిమితమైంది కాదు. 40 బి 50 ఏళ్ల మధ్య వయసు వున్న వ్యక్తుల్లో కూడా "అల్జీమర్స్" కనిపిస్తుంది. మధ్య వయసు వారిలో కనిపించే దానిని మతిమరుపు. గానో లేక ఒత్తిడి గానో' మానసిక కుంగుబాటుగానో గుర్తిస్తున్నారు.మహిళల్లో మోనోపాజ్ వంటి లక్షణాలతో బావిస్తున్నారు.వయసు పై బడిన వారికి జ్ఞాపకశక్తి తగ్గడం. ఈవ్యాధి ముదిరితే ఆలోచించడం 'తినటం మాట్లాడటం 'వ్యక్తి సాధారణ సహజ సామర్థ్యాలను కోల్పోతారు.వయసు పైబడిన వారిలో కొందరి లో అనివార్యంగా వస్తున్న వ్యా ది అల్జీమర్స్.ప్రతి సంవత్సరం లిసెప్టెంబర్ 21 న లిప్రపంచ అల్జీమర్స్ డే లిప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహిస్తుందిఅల్జీమర్స్ వ్యాధికి కారణాలు లక్షణాలు వాటి తీవ్రత పట్ల అవగాహన కల్పించి అల్జీమర్స్ వ్యాధి ని అదుపులో వుంచడానికిసదస్సులు సమావేశాలు నిర్వహించి చైతన్యం కలిగిస్తుంది.అల్జీమర్స్ వ్యాధిని మొదటిసారి1906 లోజర్మన్ సైక్యాట్రిస్ట్ నూరోపతాలోజిస్ట్ డాక్టర్ అల్జీమర్స్ వ్యాధినీ కనుగొన్నారు. అసాధారణ మానసిక వ్యాధి తో మరణించిన మహిళా మెదడు కణజాలంలో మార్పులను గమనించడం జరిగింది. 2012 లో మొదటి సారి ప్రపంచ అల్జీమర్స్ డే నిర్వహించబడింది.వాస్తవానికి సెప్టెంబర్ మాసాన్ని అల్జీమర్స్ మాసంగా పిలుస్తారు.అల్జీమర్స్ వ్యాధికి చికిత్స లేదు. తాత్కాలికంగా వ్యాధి తీవ్రతను లక్షణాలను తగ్గించే ఔషదాలు



అందుబాటులో ఉన్నాయి. అల్జీమర్స్ రోజున" అల్జీమర్స్ అసోసియేషన్" ప్రపంచ వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుంది.అల్జీమర్స్ అదుపు బినివారణా మార్గాలు"లి1) అల్జీమర్స్ వ్యాధిని ప్రారంభములో గుర్తించి మందులు వాడాలి. 2)కుటుంబ సభ్యులు సహకారం వల్ల అల్జీమర్స్ వ్యాధి పెరగటాన్ని జీవన నాణ్యత దిగజారిపోవాటాన్ని అదుపుచేయ వచ్చు. 3)విటమిన్స్ బి, సి 'ఇ ఫోలేట్ వంటి తోసప్లిమెంట్స్ తీసుకోవడం ద్వారా అల్జీమర్స్ వ్యాధి రాకుండా జాగ్రత్త పడాలి. 4)పోషకాలతో కూడిన సప్లమెంట్లు ఫలాలు ఆహారం వృద్ధులకు ఇవ్వడం ద్వారా వ్యాధులకు దూరంగా ఉంచవచ్చు.
5)సప్లిమెంట్స్ వాడకం ద్వారా అల్జీమర్స్ ను నిరోధించడం సాధ్యం కాదు కానీ దాని తీవ్రతను తగ్గించవచ్చు.6)సులభమైన వ్యాయామాలు. 7)టంగ్ ఎక్సర్సైజ్ బ్రెయిన్ ఆక్టివేట్ ఎక్సర్సైజ్ చేయడం ద్వారా అల్జీమర్స్ రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి.అల్జీమర్స్ వ్యాధిపైసమాజములో ఛైతన్యం పెరిగింది.ఆధునిక కాలములో ఎక్కువ మందికి రావడముతో దీనికి చికిత్సఅందుబాటులో కి రాలేదు .8)టంగ్ ఎక్సర్సైజ్ 'బ్రెయిన్ ఆకివ్వేటింగ్ ' ఎక్సర్సజ్ లాంటి "చిట్కా చికిత్సలు" ప్రచారములోవున్నాయి. టంగ్ ఎక్సర్సైజ్ వల్లఅల్జీమర్స్ రాకుండా జాగ్రత్త పడడం అంతేకాకుండా ఒక వేల వ్యాధి వచ్చిన ముదరకుండ అదుపుచేయవచ్చు.9)వ్యక్తి ఉదయం లేవగానే అద్దం ముందు నిలబడి నాలుకను నోటి నుంచి బయటకు పెట్టికుడి వైపుకు ఎడమవైపుకు సాగదియ్యాలి.రోజు కనీసం 10 సార్లు చేస్తే మెదడులోని ప్రధాన భాగాలు ప్రేరేపితమై అల్జీమర్స్ రాకుండా వుంటుందని ఒకఅంచనా .11) గుంజీలు ( బస్కీలు)తీయటం వల్ల మెదడు చైతన్య వంతమైన వ్యక్తి మేధస్సు మెరుగు పడుతుంది.

12)క్రమంతప్పకుండ వ్యాయమాం చేయటం'యోగ ' మెడిటేషన్ ' ప్రాణాయామం 'భజన ' ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలలో భాగస్వామ్యం కావడం పర్యాటక ప్రదేశాల సందర్శన ' తీర్థయాత్రలు ప్రకృతితో మమేకమై న జీవన విధానం 'మనోల్లాస కార్యక్రమాలలో క్రియాశీలకంగా పాలుగొనాలి. సంతులిత ఆహారం 'శరీర బరువును తగ్గించుకోవడం 13) ధూమపానానికి 'మద్యపానానికి దూరంగా వుండడం14) వెనుక వైపు నడక ఆరోగ్యకరమైన జీవన విధానం మెదడును ఆరోగ్యంగ వుంచడానికి దోహదపడుతుంది.చెక్కర వ్యాధి బిపి అదుపులో ఉంచుకోవడం.15)చురుకైన సామాజిక సంబంధాలు కొనసాగించడం వల్ల మెదడులోని నాడికణాల మద్యసంభందాలు బలపడి మెదడు చురుకుగా పనిచేస్తుంది.ఇది వ్యక్తి ఆలోచన శక్తి దెబ్బతినకుండ ఉండడానికి దోహదపడతుంది.జీవన శైలిలో మార్పులద్వారా అల్జీమర్స్ వ్యాధిరాకుండా అడ్డుకోవచ్చు. 16)ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి ఆరోగ్య సిబ్బంది డాక్టర్స్ మందులు ఉచితంగా ప్రజలకు అందుబాటులో ఉంచాలి .మండల జిల్లా కేంద్రంలో మానసిక ఆరోగ్య అక్షరాస్యత ఆరోగ్య సూత్రాల పట్ల అవగాహన చైతన్యము కలిగించాలి. కౌన్సెలింగ్ కేంద్రాల ద్వారా మానసిక అనారోగ్యం సమస్యల గుర్తింపు చికిత్స సౌకర్యాలు మెరుగు పరచడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. మానసిక వ్యాధి నిపుణులు డాక్టర్స్ వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేట్లు కార్యాచరణ రూపొందించి అమలుచేయాలి .గ్రామాలలో మూఢ విశ్వాసాలను అరికట్టడంలో ప్రజలను చైతన్య పరచాలి. ప్రభుత్వం సామాజిక స్వచ్ఛంద సంస్థలు గ్రామీణ ప్రజలకుఆరోగ్య సూత్రాల పట్ల అవగాహన సదస్సులు నిర్వహించాలి. స్వచ్ఛంద సమిష్టి కృషి ప్రభుత్వం పౌరసమాజం వైద్యులు ఆరోగ్య శాఖ స్వచ్ఛంద సంస్థలు సామాజిక సాంస్కృతిక సంస్థలు ప్రసార సాధనాలు ఎలక్ట్రానిక్ మీడియా సోషల్ మీడియా అల్జీమర్స్ వ్యాధిని అదుపులో వుంచడానికిసమిష్టి కృషి చెయ్యాలి . ఆరోగ్యకర జీవన విధానం మెరుగైన ఉమ్మడి కుటుంబ వ్యవస్థ పునరుద్దరణ ఆందోళన రహిత మెరుగైన సామాజిక సంబంధాల బలోపేతం తో సామాజిక ఉద్రిక్తతలు సామాజిక హింస నిర్మూలనా సామాజిక శాంతి కోసం చర్యలుచేపట్టాలి . అహ్లాధకర సమాజ నిర్మాణంతో అల్జీమర్స్ వ్యాధి రహిత సమాజ స్థాపనకు పునరంకితం కావాలి

**నేదునూరి కనకయ్య**

# జైపూర్ కృత్రిమ కాలు సృష్టికర్త సేథీ

## నవంబర్ 28...ప్రమోద్ కరణ్ సేథీ జయంతి

తెలుగు చలన చిత్ర రంగంలో ఒక మరపురాని అద్భుత చిత్రరాజం మయూరి. ఆ రోజుల్లో ఆ సినిమా ఒక సంచలనం. సింగీతం శ్రీనివాస రావు దర్శకత్వంలో ఉషాకిరణ్ మూవీస్ పతాకంపై రామోజీరావు నిర్మించగా, 1985లో విడుదల చేసిన చిత్రం. నర్తకియైన సుధా చంద్రన్ నిజ జీవితం ఆధారంగా సహజత్వం ఉట్టిపడేలా తీసిన చిత్రం. ప్రమాదం కారణంగా ఒక కాలు కోల్పోయిన స్థితిలో, నిరాశ నిస్పృహలకు లోను కాకుండా కృత్రిమ కాలు అమర్చుకుని, కష్ట పడి సాధన చేసి, కృత్రిమ కాలు తోనే నాట్య ప్రదర్శనలు ఇచ్చి అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన నాట్య మయూరి జీవితమే ఆ సినిమా కథ నేపథ్యం. ఆ నర్తకే సుధా చంద్రన్. ఆమె జీవిత నేపద్యమే మయూరి సినిమా కథా వస్తువు. ఆ సినిమాలో మయూరి పాత్ర పోషించింది స్వయాన సుధా చంద్రన్ కావడమే విశేషం. సుధాచంద్రన్ జైపూర్ వెళ్ళి కృత్రిమ కాలును అమర్చు కోవడాన్ని మయూరి సినిమాలో చూస్తాం. ఆ కృత్రిమ పాదం, కాలు రూపకర్త ఎవరో చాలా మందికి తెలియదు. ఆయనే... కాళ్ళు కోల్పోయిన ఎందరికో, కృత్రిమ కాళ్ళు అమర్చి వారి జీవితాలలో వెలుగులు నింపిన, దేశం గర్వించ దగిన ప్రముఖ శస్త్ర వైద్యుడు పి.కె.సేథీగా పేరెన్నిక గన్న ప్రమోద్ కరణ్ సేథీ. ప్రమోద్ కరణ్ సేథీ (నవంబర్ 28, 1927 – జనవరి 7, 2007) భారతీయ శస్త్ర వైద్యుడు, జైపూర్ కృత్రిమ పాదం (జైపూర్ ఫూట్) సృష్టికర్త. 1927, నవంబర్ 28 న ఉత్తర ప్రదేశ్ లోని వారణాసిలో జన్మించాడు. కాళ్ళు కోల్పోయిన అనేక మందికి కృత్రిమ కాలు అమర్చి ఎందరికో నడక నేర్పిన సేథీ గిన్నిస్ బుక్ రికార్డులో కూడా నమోదు కాబడి, ప్రశంసాపత్రం అందుకున్నాడు. 1981లో సామా జిక సేవా రంగంలో ఆసియా లోనే అత్యుత్తమమైన మెగ్సేసే అవార్డు కూడా అయన పొందాడు. భారత ప్రభుత్వం ఆయన సేవలను గుర్తిం చి పద్మశ్రీ పురస్కారంతో సత్కరిం చింది. పుట్టుకతోనే కాలు లేకుండా జన్మించిన వికలాంగులకు, విధి వంచితులై,



ఎన్నో రకాలుగా కాళ్ళు కోల్పోయిన వారికి, ఎందరో సైనికులకు, దాడుల్లో గాయపడిన అమా యకులకు ఇలా ఎందరికో, అంగ వైకల్యం కలుగ కుండా, తిరిగి నడక నేర్పాడు, జీవితాలలో వెలుగు ప్రసాదించాడు సేథీ.ఎముకల వైద్య నిపుణుడైన సేథీ 1969లో పరిచితుడైన, నిరక్షరా స్యుడైన చేతివృత్తి నిపుణుడు రామచంద్ర శర్మతో కలిసి జైపూర్ పాదాన్ని తయారు చేశాడు. కొత్త ఆవిష్కరణకు తెర లేపాడు. అంతకు ముందు, జైపూర్ పాదం తయారు చేయడానికి ముందు కృత్రిమ కాలు అమర్చుకోవాలంటే ఖర్చు ఎక్కువగా అయ్యేది. దీన్ని దృష్టిలో పెట్టుకొని సేథీ... రబ్బరు, చెక్క, అల్యూమినియంతో కృత్రిమ పాదం తయారుచేసి తక్కువ ధరలో సామాన్యులకు అందు బాటులో ఉండేలా కృషి చేశాడు. 1975 వరకు కూడా ఈ కృత్రిమ పాదాన్ని అమర్చుకున్న వారు చాలా తక్కువే. అఫ్ఘనిస్తాన్ యుద్ధం తరువాత జైపూర్ ఫుట్ ప్రపంచ ప్రఖ్యాతి గాంచింది. ఈ యుద్ధంలో సోవియట్ యూనియన్ (ప్రస్తుత రష్యా) అమర్చిన మందు పాతరల వల్ల కాళ్ళు కోల్పోయిన అనేక మందికి అంతర్జాతీయ రెడ్ క్రాస్ సంస్థ జైపూర్ ఫుట్‌లను అమ ర్చింది. కార్గిల్ యుద్ధంలో కాళ్ళు కోల్పోయిన అనేక సైనికులు కూడా జైపూర్ పాదాలనే అమర్చు కున్నారు. ప్రముఖ నటి సుధా చంద్రన్ కూడా జైపూర్ ఫుట్‌నే అమర్చుకొని మయూరి చిత్రంలో నటించి పలువురి ప్రశంసలు అందుకొన్న విషయం తెలిసిందే.ప్రమోద్ కరణ్ సేథీ సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో సత్కరించగా, అత్య ధికులకు కృత్రిమ అవయవం అమర్చినందులకు సేథీ పేరును గిన్నిస్ బుక్ లో రికార్డు చేశారు. ఆసియాలోనే అత్యుత్తమమైన మెగ్సేసే అవార్డు కూడా సేథీని వరించింది.డాక్టర్ బిసి రాయ్ అవార్డు ప్రముఖ వైద్య ఉపాధ్యాయుడిగా, 1979, పద్మశ్రీ – ప్రభుత్వం ఆఫ్ ఇండియా 1981, మాగ్సేసే అవార్డు – మనీలా, 1981, సైంటిఫిక్ అచీవ్‌మెంట్ కోసం గిన్నిస్ అవార్డు, 1982, గౌరవ %ణ.ాఎ%. (రాజస్థాన్ విశ్వ విద్యా లయం) 1982, అత్యుత్తమ వైద్య పరిశోధనలకు ఆర్.డి.బిర్లా అవార్డు,1984, నాడ్ జాన్సెన్ లెక్చర్ అండ్ మెడల్ వరల్డ్ కాంగ్రెస్ ఆన్ ప్రోస్తేటిక్స్ అండ్ ఆర్థోయిటిక్స్, కోబ్, జపాన్ 1989, డాక్టర్ బిసి రాయ్ నేషనల్ అవార్డు ఆఫ్ ది ఇమినెంట్ మెడికల్ మ్యాన్ ఆఫ్ ది ఇయర్ న్యూ ఢిల్లీ 1989, డాక్టర్ బి. ముఖోపాధ్యాయ ఓరేషన్ ఆర్థో పెడిక్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ – బరోడా 1998, గౌరవ ఫెలోషిప్, ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ 1999, ప్రపంచ అండర్స్టాండింగ్ మరియు శాంతికి రోటరీ అంతర్జాతీయ అవార్డు శాన్ ఆంటోనియో, యుఎస్ఎ 2001, 20 వ శతాబ్దంలో అత్యుత్తమ పరిశోధనా శాస్త్రవేత్తకు అవార్డు – ఆర్థోపెడిక్ రీసెర్చ్ అండ్ ఎడ్యు కేషన్ ఫౌండేషన్ – పాట్నా 2002, నేషనల్ అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఇండియా – 2004, లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు ఆఫ్ ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసి యేషన్, డిసెంబర్ 2004 తదితర ఎన్నో అవార్డులను ఆయనను వరించాయి.కాళ్ళు కోల్పోయిన ఎందరికో కృత్రిమ కాళ్ళు అమర్చి వారి జీవితాలలో వెలుగులు నింపిన సేథీ 2007, జనవరి 7 న జైపూర్‌లో మరణించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

# బాల సాహిత్యంలో ధృవ తార అవసరాల

అవసరాల రామకృష్ణారావు ప్రముఖ సాహితీవేత్త, నవలా రచయిత. తెలుగు సాహిత్యం బతికి బట్ట కట్టినంత కాలం గుర్తుంచుకునే కథా కురు పితా మహుడు ఆయన. 1931, డిసెంబర్ 21న చెన్నైలో జన్మించిన రామ కృష్ణారావు కు బాల సాహిత్యంలో అజరామరంగా నిలిచిన చందమామతో ఆయనకు గల బంధం, అనుబంధం విడదీయరానిది.ఏడు పదుల ఏళ్ళ కిందట తన 15 సంవత్సరాల తొలి సంధ్యలో చంద మామ 1947 జూలై – సంచికలో "పొట్టిపిచిక కథ" తో ప్రారంభించింది మొదలు మలి సంధ్యలో 80ఏళ్ళ వయసు వరకు రచనా వ్యాసంగాన్ని కొనసాగించిన విశిష్ట కథా రచయిత .పొట్టి పిచిక కథ ప్రారంభ, ముగిం పులు ఇలా ఉంటాయి. అనగా అనగా ఓ వూర్లో వక పొట్టి పిచిక వుండేది. అదేం చేసింది. ఊరల్లా తిరిగి ఉలవగింజ, చేనల్లా తిరిగి సెనగ్గింజ పెరడల్లా తిరిగి పెసరగింజ ఇల్లాంటివి ఎన్నోగ్గింజలు పోగు చేసుకొని కొట్టి కొట్టి కొండంత రొట్టి చేసుకుంది. చేసుకుని, చింత చెట్టుమీద కూర్చుని, ఆపిచిక ఆ రొట్టెను ఎగరేసుకుంటూ ఎగరేసు కుంటూ, తింటూ ఉంటే, చీమ తలకాయంత ముక్క చెట్టు తొర్రలో పడిపోయింది. అప్పుడు ఈగ ఏం చేసింది. వెంటనే వెళ్లి ఆవు చెవులో దూరి నానా అల్లరి చేసింది. ఆవు ఆ బాధ భరించలేక అతని తన్నింది. తాతకి కోపం వచ్చి అవ్వని కొట్టాడు. అవ్వకు ఒళ్లు మండి పిల్లి మీద వేడి పాలోపింది, పిల్లి కోపం కొద్దీ ఎలక వెంట పడింది. ఎలక భరించలేక బోయ చెప్పులు కొరికింది. బోయ కోపం తీర్చుకోడానికి లేళ్ల కాళ్లను విరగ కొట్టేడు. లేళ్లు కోపంతో రాజుగారి తోటను పాడుచేశాయి. రాజుకి బుద్ధివచ్చి, వడ్డంగిని శిక్షించేడు. వడ్రంగి చచ్చినట్టు చెట్టును నరికి, తొర్ర తవ్వి చీమ తలకాయంత రొట్టె ముక్కను చేతిలో పెట్టాడు. పిచిక మళ్లీ ఎగవేసుకుంటూ ఆ రొట్టె ముక్కను కమ్మగా తిన్నది.ఒక చిన్న ప్రాణి, తాను కష్టపడి సంపాదించుకున్న చిన్న రొట్టె ముక్కను పోగొట్టుకుని, ఎవరి సాయం పొందక పోయినా, పట్టిన పట్టు విడువని చిన్ని జీవి నైజం, చివరకు అనుకున్నది సాధించిన వైనంకు సంబంధించిన కథ ఇది.'పొట్టి పిచిక కథ' రచనే తన విజయ సూత్రం అవుతుందని ఆనాడు, ఏనాడూ అనుకోలేదని చెప్పేవారు. పదిహేనేళ్ల ప్రాయంలో రాసిన, ఈ కథ ఇచ్చే సందేశం నిజంగా అద్భుతం.వెయ్యి పైగా రచనలు చేసి, తల వంచక, కలం దించక తెలుగు కథకుడిగా కొనసాగిన సుదీర్ఘ సాహితీ వ్యాసంగంలో పక్షులతో జంతువులతో మనుషుల్ని కలిపి సామాజికాంశాల్ని అలవోకగా కథా వస్తువులుగా చేసుకోవడానికి చందమామ పత్రికనే భూమిక అని చెప్పేవారు.చందమామ కథ ఇచ్చిన ఊపుతో తాను రాసిన సుప్రసిద్ధ పిల్లల రచనల్లో 'కేటూ డూప్లికేటూ,' 'మేథ మేట్రిక్స్,' మూడు భాగాలూ, 'ఆంగ్రేజీ మేడీజీ,' 'ఆంగ్రేజీ యమ ఈజీ' వంటి అరడజను రచనలు భాగమని కూడా ఆయన ఘనంగా చెప్పుకున్నారు. తెలుగులో నవలలు, కథలు వెయ్యికి పైగా రాసి వన్నెకెక్కిన కథా రచయితగా పేరు తెచ్చుకున్నారు.ఆయన తుని ఎస్సార్ ఉన్నత పాఠశాలలో లెక్కలు, సైన్సు బోధించారు. ఒరిస్సాలో ఇంగ్లీషు రీడర్ గా పని చేశారు. విశాఖ పట్నంలో ఇంగ్లీషు లెక్చరర్ గా పనిచేశారు. వృత్తి జీవితమంతా ఆంగ్ల భాష బోధించినా, తెలుగు భాష పై ఉన్న వ్యామోహంతోనే దశాబ్దాల కాలంలో వెయ్యికి పైగా రచనలు మాతృ భాష లోనే చేశారు.ఆధునిక సమాజం తెస్తున్న మార్పుల్లో కొన్నింటికి దూరంగానే ఉన్నానని అంగీకరించారు.తను పాటించే నీతికి విరుద్ధమని తోచిన సందర్భాలలో, ప్రచురణకు పంపకుండా ఎన్నో రచనలను ఆయన అముద్రితంగా ఉంచుకున్నారు."మనం మనుష్యులం, సహజీవన సౌభాగ్యం, ఇంకానా అంతరాలు?, అడుగో మావయ్య, ఆ వెనకే మేరీ, సంపెంగలూ, సన్న జాజులూ, మేం చేసిన తప్పు మీరూ చేస్తారా?, అది ప్రశ్న, ఇది జవాబు, హెడ్మిస్ట్రెస్ హేమ లత, పేక ముక్కలు, కథావాహిని, గణిత విశారద, కేటూ, డూప్లికేటూ, అర్ధమున్న కథలు, రామ చిలుక, మోహన రాగం,



నవంబర్ 28...అవసరాల రామకృష్ణారావు వర్ధంతి

మేథమే ట్రిక్స్–1, మేథ మేట్రిక్స్–2, మేథమే ట్రిక్స్–3, అంగ్రేజీ మేడీజీ" తదితర రచనలు చేశారు.ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ పురస్కారం (1969), తెలుగు విశ్వ విద్యాలయం హాస్య రచయిత పురస్కారం (1994), జ్యేష్ఠ లిటరరీ అవార్డు ( 1998), కొలసాని చక్రపాణి అవార్డు (1999), ఢిల్లీ తెలుగు ఎకాడమీ ఉగాది పుర స్కారం (2000), ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తెలుగు వైభవం పురస్కారం (2004) తదితర అవార్డులు, పురస్కారాలు ఆయనకు లభించాయి.చందమామకు తన చివరి కథలు పంపి, బాల సాహిత్యానికి తన అవసరం తీరిందనుకున్నారేమో, అవసరాల 2011, నవంబర్ 28 న హైదరాబాదులో తుది శ్వాస విడిచి, ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

# జీవితం ఆనంద బృంధావనం

మన మనసే మందిరం
మన మాటే ఆనందం
మన పలుకే పులకరింపు
మన చేతే చైతన్యం
మన చూపే దశ దిశ
మన చేష్టలే సంకల్పం
మన ఛేవయే దైర్యం

మన మనస్సుకు నచ్చిన వారితో మనసారా మాట్లాడితే సంతోషం సందడి చేస్తే ప్రతి రోజు పండుగే ఆనందాల వింథులేమన మనస్సు విప్పి మాట్లాడుదాం మమతలు పండిద్దాం మానవత్వాన్ని పంచుదాం మన నవ్వులతో నవ లోకాన్నిర్మిద్దాం మమత సమత సహనం మన ఆచరణ అవుతే ఆర్ధత అణుకువ ఆలంభనయై ఆత్మీయత అనురాగం మన సంపధ అవుతౌది సద్గుణమే మన సౌభాగ్యమౌతే శాంతి సహనం మన సౌంద ర్యమై సుఖ సంతోషాల పూతోటలో జీవితం ఆనంద బృందావనమై పాజిటివ్ ఆలోచనలతో మసకబారిన మనసులో చీకటి తొలిగేను జీవితంలో వెలుగు విరజిమ్మేను

**నేదునూరి కనకయ్య**

# ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక దృష్టిపెట్టండి

- పొలం పిలుస్తోంది.. కార్యక్రమాలను ప్రణాళికాయుతంగా నిర్వహించాలి

- తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించేలా రైతులను చేయిపట్టి నడిపించండి

- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, నంబరు 27 (ఆంధ్రపత్రిక):** మన ఆరోగ్యవంతమైన జీవనానికి స్వచ్ఛమైన ఉత్పత్తులు అందించడంతో పాటు పర్యావరణానికీ మేలుచేసే ప్రకృతి వ్యవసాయంపై అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించాలని, ప్రకృతి వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ.. వ్యవసాయ, ఉద్యాన, సూక్ష్మ సేద్య విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాల కార్యకలాపాలను ఆయా శాఖల అధికారులు వివరించారు. జిల్లాలో ప్రధాన వ్యవసాయ, ఉద్యాన పంటల సాగు విస్తీర్ణంబీ ఎరువులు, విత్తనాల నాణ్యత పరీక్షలుబీ సీసీఆర్‌సీ కార్డుల పంపిణీ, పంట రుణాలు, పంటల బీమా తదితరాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో జిల్లాను నెం.1 స్థానంలో నిలిపేందుకు కృషిచేయాలన్నారు. రైతులకు అధిక ఆదాయం లభించే ప్రత్యామ్నాయ పంటల సాగుపైనా రైతులను ప్రోత్సహించాలన్నారు. పత్తి వంటి పంటల్లో అంతర పంటలతో రైతులకు అధిక ఆదాయం లభిస్తుందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ విలువను పెంచే ఉద్దేశంతో మెరుగైన వ్యవసాయ విధానాలను ప్రోత్సహించేందుకు అందుబాటులో ఉన్న ఐఎన్ఎన్ సర్టిఫికేషన్ పైనా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైతులు పంటల సాగులో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించి, అధిక దిగుబడులు సాధించేలా, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పొలం పిలుస్తోంది కార్యక్రమాలను ప్రతి మంగళ, బుధవారాల్లో సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల (ఆర్ఎస్‌కే) సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు క్షేత్రస్థాయిలో కీలకంగా వ్యవహరించాలన్నారు. ఆర్ఎస్‌కే – ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జి.కొండూరు, మైలవరం, రెడ్డిగూడెం, తిరువూరు, ఎ.కొండూరు, విసన్నపేట, విజయవాడ రూరల్ మండలాల్లో మామిడి ప్రధాన ఉద్యాన పంటగా ఉందని అధికారులు వివరించారు. అదేవిధంగా జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు, వత్సవాయి, నందిగామ, చందర్లపాడు, వీరులపాడు, గంపలగూడెం మండలాల్లో మిర్చి ప్రధాన ఉద్యాన పంటగా ఉన్నట్లు తెలిపారు. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ (ఎన్ఎంఈవో)–ఆయిల్‌పామ్ కింద జిల్లాలో పంట వైవిధ్యంలో భాగంగా 2 వేల హెక్టార్ల మేర ఆయిల్‌పామ్‌ను విస్తరించాల్సిన ఉన్నందున.. ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషిచేయాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయం, అనుబంధ రంగాల అభివృద్ధికి, రైతు సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న కార్యక్రమాల అమల్లో జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు కృషిచేయాలని స్పష్టం చేశారు.
సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, ఏపీఎంఐపీ పీడీ పి.ఎం.సుభాని తదితరులు పాల్గొన్నారు.


భారత దేశపు మొట్టమొదటి స్నాప్ డ్రాగన్ ఎలైట్ ఫ్లాగ్ షిప్‌తో

## రియల్ మీ జీటీ 7 ప్రో

- రూ. 56,999 రూపాయలకు..




**విజయవాడ,నవంబర్ 27 (ఆంధ్రపత్రిక):** రియల్ మీ యువతలో అత్యంత పేరుగాంచిన బ్రాండ్. చాలా రోజుల నుంచి ఎదురుచూస్తున్న రియల్ మీ జీటీ 7 ప్రో ని భారత దేశపు మొట్టమొదటి స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్ ఫ్లాగ్ షిప్ చిప్ సెట్‌తో పరిచయం చేసింది. 'పుట్టిందే అధిగమించడానికి' అనే గమ్యంతో జీటీ డిజైన్ చేయబడినది. ఇది ఎక్కడా చూడని పనితీరుని అందిస్తుంది. రియల్ మీ జీటీ 7 అనేది ఎక్కడా చూడని పరికరం. అది పరిశ్రమ వివిధ మొదళ్ళను మెరుగుపరుస్తుంది. భారత దేశంలో స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్ ఫ్లాగ్ షిప్ చిప్సెట్ ఫీచర్‌ని అందించే మొదటి పరికరం ఇది. పనితీరుకు కొత్త ప్రమాణాలను సెట్ చేస్తుంది. అది ఆన్ టు టు స్కోర్‌తో 3 మిలియన్ల మందికి మెరుగైన పనితీరు తో నిలుస్తుంది. ఫోటోలు తీసుకోవాలి అనుకునే వారికి సోనీ ఐఎంఎక్స్ 882 పెరిస్కోప్ కెమెరాతో వస్తుంది. పరిశ్రమలో మొదటి ఏఐ కింద ఫోటోగ్రఫీ మోడ్‌ని అందిస్తుంది. వినియోగదారులు నీరు కింద కూడా ఆకర్షణీయమైన చిత్రాలను తీసుకునే విధంగా చేస్తుంది.


# సర్దార్ మరుపిళ్ళ చిట్టి జీవితం ఆదర్శప్రాయం

జాతీయ బిసి సంఘం నగర అధ్యక్షులు కనిశెట్టి లక్ష్మణరావు నివాళి



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 27 (ఆంధ్రపత్రిక):** స్వాతంత్ర సమరయోధులు సర్దార్ మరుపిళ్ల చిట్టి జీవితం ఆదర్శప్రాయమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం విజయవాడ నగర అధ్యక్షులు కనిశెట్టి లక్ష్మణ రావు నివాళులర్పించారు. బుధవా రం సాయంత్రం చిట్టినగర్ సెంటర్లో ఉన్న సర్దార్ చిట్టి విగ్రహం వద్ద బీసీ సంఘం విద్యార్థి విభాగం నాయకులు బాయన త్రినాధ్ ఆధ్వర్యంలో సర్దార్ చిట్టి 127వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనిశెట్టి లక్ష్మణరావు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం సర్దార్ చిట్టి తన జీవితాంతం వరకు కృషి చేసిన మహాను భావుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పోతిన బేసికంటేశ్వరుడు, విద్యార్థి, యూత్ నాయకులు దాడి మురళి, సప్పా శ్రీనివాస్, పోతిన గణేష్ తదితరులు పాల్గొని సర్దార్ చిట్టికి ఘన నివాళులు అర్పించారు.

## 100 పాఠశాలల్లో డిజిటల్ స్మార్ట్‌బోర్డ్‌లను ఏర్పాటు చేసిన హెచ్‌సిసిబి




**విజయవాడ,నవంబర్ 27 (ఆంధ్రపత్రిక):** ఒడిశా, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, గోవా, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణలోని 100 ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో వై4డి ఫౌండేషన్ సహకారంతో హిందూస్తాన్ కోకా–కోలా బెవరేజెస్ (హెచ్‌సిసిబి) డిజిటల్ స్మార్ట్‌బోర్డ్‌లను ఏర్పాటు చేశారు. హెచ్‌సిసిబి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా, ఆధునిక విద్యా సాంకేతికతను సమగ్రపరచడం ద్వారా తరగతి గది అభ్యాసాన్ని మెరుగు పరచడం, ఇంటరాక్టివ్‌ను ప్రోత్సహించడం, దాదాపు 15 వేల మంది విద్యార్థులకు ఆకర్షణీయమైన అభ్యాస వాతావరణాలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమ లక్ష్యం. తరగతి గదిలో సాంకేతికతను మిళితం చేయటం ద్వారా, కొత్తగా ఇన్‌స్టాల్ చేయబడిన స్మార్ట్ బోర్డ్‌లు ఇంటరాక్టివ్, ఆకర్షణీయమైన, డైనమిక్ లెర్నింగ్ వాతావరణాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు హెచ్‌సిసిబి చీఫ్ పబ్లిక్ అఫైర్స్, కమ్యూనికేషన్స్ సస్టైనబిలిటీ ఆఫీసర్ హిమాన్షు ప్రియదర్శి పేర్కొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన పెడన ఎమ్మెల్యే కాగిత



**పెడన, నవంబర్ 27 (ఆంధ్రపత్రిక):** పెడన నియోజవర్గంలోని పెడన టౌన్ గూడూరు బంటుమిల్లి పెడన కృత్తివెన్ను మండలాలలో అనారోగ్యంతో బాధపడుతున్న 19 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయక నిధి నుంచి వైద్య సేవల నిమిత్తం 19,76,082 రూపాయలు ఆర్థిక సహాయాన్ని బుధవారం పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ చెక్కుల రూపంలో బాధితులకు అందించడం జరిగింది. లబ్ధిదారులు అందరూ మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి మంజూరు అగుటకు కారణమైన పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్‌కి ధన్యవాదములు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



**మైలవరం, నవంబర్ 27: (ఆంధ్రపత్రిక):** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఇద్దరు లబ్ధిదారులకు ఆర్థికసాయం మంజూరైంది. మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఈ సాయాన్ని చెక్కుల రూపంలో మైలవరంలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. మైలవరం పట్టణానికి చెందిన కలకొండ రామారావుకి రూ.80 వేలు, సబ్జపాడు గ్రామానికి చెందిన మోదుగు వరపు శివకుమారికి రూ.44వేలు సి.ఎం.ఆర్.ఎఫ్ నుంచి మంజూరయ్యాయి. వీరు గతంలో అనారోగ్యానికి గురి కాగా శస్త్రచికిత్సలు చేయించుకున్నారు.వీరికి చెక్కులతో పాటు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు పంపిన లేఖలను కూడా అందజేశారు. వారు ఆయురా రోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. స్థానిక ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల భవిష్యత్తును కాపాడటం సామాజిక బాధ్యత

-ఎంఈఓ బాల త్రిపుర సుందరి



**బంటుమిల్లి, నవంబర్ 27 (ఆంధ్రపత్రిక):** ఆడపిల్లల భవిష్యత్తును కాపాడడం సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరు బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని అలాగే కిషోరి బాలికలు ఎటువంటి ఆకర్షణలకు లోను కాకుండా శ్రద్ధగా చదువుకుని మంచి భవిష్యత్తు పునాది వేసుకోవాలని బంటుమిల్లి ఎంఈఓ త్రిపుర సుందరి దేవి,బుధవారం బంటు మిల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గవర్నమెంట్ జిల్లా పరిషత్ హైస్కూల్ నందు కిశోర బాలికల అవగాహన సదస్సులో తెలియజేశారు. ఈ వయసులో చదువు పట్ల శ్రద్ధ వహించాలని మంచిగా చదువుకుంటే కలిగే ప్రయోజనాల గురించి ఎంఈఓ వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పిల్లల హక్కుల గురించి వివరించారు. సఖి వన్ స్టాప్ సెంటర్ సునీత,పిల్లలకు హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి మరియు పోక్సో చట్టం గురించి వివరించారు. తరువాత సుధా మాట్లాడుతూ పిల్లల అక్రమ రవాణా మరియు లైంగిక వేధింపులు గురించి వివరించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రేవు నాగలక్ష్మి మరియు అంగన్వాడి కార్యకర్తలు స్కూల్ టీచర్లు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## సర్ధార్ మరుపిళ్ల చిట్టి జయంతి వేడుకలు



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 27, (ఆంధ్రపత్రిక):** ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు సర్దార్ మరుపిళ్ళ చిట్టి 127వ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక రమణయ్య కూల్ డ్రింక్ షాప్ వద్ద ఉన్న చిట్టి గారి విగ్రహం వద్ద కార్పొరేటర్లు మహదేవు అప్పాజీ రావు, మరుపిళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో చిట్టి జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి), మండేపూడి చటర్జీ,జనసేన నాయకులు అత్తులూరి వెంకటేశ్వరరావు (పెదబాబు) పార్టీలకతీతంగా నాయకులు స్థానికులు పాల్గొని మరుపిళ్ల చిట్టి గారి విగ్రహానికి పూల మాలవేసి పూజా కార్యక్రమం నిర్వహించి ఘన నివాళులర్పించారు. సర్ధార్ చిట్టి ప్రజా సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మరుపిళ్ళ తిరుమలేష్, రాజు సోలంకి, రాంపిళ్ళ శ్రీనివాస్(అడ్వకేట్) స్థానిక టిడిపి, జనసేన, బీజేపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## బృందావన్ కాలనీలో రు.20 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 27 (ఆంధ్రపత్రిక):** స్థానిక 45 డివిజన్‌లోని బృందావన్ కాలనీలో రు. 19.70 లక్షలతో సిమెంట్ రోడ్డును నిర్మాణం చేస్తున్నట్లు 45వ డివిజన్ తెలుగుదేశం నాయకులు మైలవరపు కృష్ణ చెప్పారు. బుధవారం రోడ్డు నిర్మాణ పనులను కృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా మైలవరపు కృష్ణ మాట్లాడుతూ 45 డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్, విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వై.సుజనా చౌదరి మార్గదర్శకత్వంలో 45వ డివిజన్ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు కాంట్రాక్టర్ తిరుపాల్ రావు, సచివాలయం సెక్రటరీ బుచ్చిబాబు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఆకుల శ్రీనివాస్‌ను పరామర్శించిన కేంద్ర మాజీమంత్రి పల్లంరాజు



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 27, (ఆంధ్రపత్రిక):** పుత్ర శోకంతో తల్లడిల్లుతున్న ప్రముఖ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్‌ను కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు బుధవారం భవానిపురంలోని ఆయన స్వగృహంలో కలిసి ఓదార్చారు. భగవంతుడు శ్రీనివాస్‌కు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. దివంగత డాక్టర్ ఆకుల రాజ్ కుమార్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆకుల శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు. అలాగే ఆకుల శ్రీనివాస్ ను మాజీ పీసీసీ అధ్యక్షులు ఎన్. రఘువీరారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొలనుకొండ శివాజీ, నరహరశెట్టి నరసింహారావు తదితరులు పరామర్శించారు.

## సితార బైపాస్ రోడ్డులో ఫుడ్‌కోర్టు వద్దు

స్థానిక ప్రజల డిమాండ్



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 27, (ఆంధ్రపత్రిక):** స్థానిక సితార సెంటర్ బైపాస్ రోడ్డు సమీపంలో ఫుడ్ కోర్టు ఏర్పాటును విరమించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు. ఫుడ్‌కోర్టు వద్దంటూ నినాదాలు చేసారు. బుధవారం బైపాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్థానిక నివాసిత ప్రాంతాల నాయకులు పరిమి మల్లేశ్వరరావు, కటకం రామలింగేశ్వరరావు మాట్లాడుతూ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు వలన ప్రమాదాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. అలాగే చుట్టూ నివాసత ప్రాంతాలు ఉన్నందున స్థానిక ప్రజలకు ఇది ఇబ్బందికరంగా ఉంటుందని చెప్పారు. ఇప్పటికే నిత్యం ఈ రోడ్డుపై ప్రమాదాలు జరుగుతున్నాయని , ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేస్తే ప్రమాదాల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఇక్కడ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు ప్రతిపాదన వెంటనే విరమించాలని కోరారు. 1976లో బైపాస్ రోడ్డును 200 అడుగుల వెడల్పుతో గొల్లపూడి నుంచి సితార సర్కిల్ వరకు ఏర్పాటు చేయాలని నిర్ణయించి ఎక్విజేషన్ చేయడం జరిగిందన్నారు. అయితే బైపాస్ రోడ్డును 200 అడుగుల వెడల్పున అభివృద్ధి చేయనందువలన తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. కావున ఈ బైపాస్ రోడ్డునకు ఇరువైపులా ఓపెన్ డ్రైవ్‌లను ఏర్పాటు చేసి రోడ్డును అభివృద్ధి చేయాలని వారు కోరారు. ఈ విషయాన్ని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్, విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వై సుజనా చౌదరి, నగరపాలక సంస్థ కమిషనర్, స్థానిక కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య దృష్టికి కూడా తీసుకెళ్లనున్నట్లు వారు చెప్పారు. ఈ సమావేశంలో రాంపిళ్ల వెంకటరమణ, బాలాజీ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్, అల్లు మధు, మల్లంపాటి కొండలరావు, దేవరపు సూర్యనారాయణ, బోనం వెంకటయ్య, రావెళ్ల నాగేశ్వర రావు, సామా వెంకటస్వామి, కె.విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మరుపిళ్ల చిట్టి కార్యాలయంలో ఘనంగా చిట్టి జయంతి వేడుకలు



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 27 (ఆంధ్రపత్రిక):** స్వాతంత్ర్య సమరయోధులు, పేద బడుగు వర్గాల ఆశాజ్యోతి, కార్మిక నేత పశ్చిమ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు సర్దార్ మరుపిళ్ళ చిట్టి 127వ జయంతి వేడుకలు బుధవారం కొత్తపేటలో సర్దార్ శ్రీ మరుపిళ్ళ చిట్టి గారి కార్యాలయంలో కార్యాలయ అధ్యక్షులు పోతిన బేసికంటేశ్వరుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమంలో జెండాను పోతిన వెంకటేశ్వరరావు ఎగరవేశారు. చిట్టి గారి చిత్రపటానికి నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పూజా కార్యక్రమం నిర్వహించి, కేక్ కటింగ్ చేసారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదానం, వస్త్రాలు,పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుల పర్సనల్ సెక్రటరీ ప్రత్తిపాటి శ్రీధర్, బిజెపి జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, టీడీపీ నాయకులు ఎంఎస్ బేగ్, నగరాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాయన బాబూజీ (బాబ్జి) వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## భవ్య బందరుగా తీర్చిదిద్దడమే కొల్లు రవీంద్ర లక్ష్యం

45వ డివిజన్ టిడిపి ఇంచార్జ్ పివీ ఫణి కుమార్



**మచిలీపట్నం, నవంబర్ 27 (ఆంధ్రపత్రిక):** భవ్య బంగారు బందరుగా తీర్చిదిద్దడమే మంత్రి కొల్లు రవీంద్ర లక్ష్యం అని 45వ డివిజన్ టిడిపి పార్టీ ఇంచార్జ్, కృష్ణా జిల్లా ప్రచార కార్యదర్శి పివీ ఫణికుమార్ అన్నారు. బుధవారం డివిజన్ నందలి రేవతి సెంటర్ నుండి శక్తి గుడి వరకు గల ప్రధాన డ్రైన్ పూడిక పనులను ఫణి కుమార్ పర్యవేక్షించి, డ్రైన్ పూడికను దగ్గరుండి తీయించారు. రవీంద్ర సూచనలతో మంచినీటి చెరువు వద్ద గల రిజర్వాయర్లలోని బురదను ప్రక్షాళన చేయించి ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. నగరంలోని అన్ని డివిజన్‌లలో మంత్రి రవీంద్ర అధికారులతో పర్యవేక్షణ జరిపి ప్రజల ఇబ్బందులను తీర్చే విధంగా యుద్ధప్రాతిపదికన శానిటేషన్‌పై, వీధిలైట్లపై ప్రత్యేకదృష్టి పెట్టడం జరిగిందన్నారు. నగర అభివృద్ధి, సంక్షేమం కోసం కొల్లు రవీంద్ర చేసే కృషి అభినందనీయం అన్నారు. శానిటేషన్ పనులే కాక, నగరంలోని అన్ని రహదారులలో వీధి లైట్లు వెలిగేలా చూడడం, క్లీన్ అండ్ గ్రీన్ పాటించడం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో 45వ డివిజన్ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టు శిక్షణ ఒక విలువైన నైపుణ్యం

కొల్లు ఫౌండేషన్ అధినేత్రి కొల్లు నీలిమ



**మచిలీపట్నం, నవంబర్ 27 (ఆంధ్రపత్రిక):** మహిళలు ఏదైనా సాధించాలి అనే తపన, పనిచేయాలి అనే భావన ఉంటే జీవితంలో రాణించగలరని మంత్రి కొల్లు రవీంద్ర సతీమణి, కొల్లు ఫౌండేషన్ అధినేత్రి, కొల్లు నీలిమ అన్నారు. బుధవారం మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్లో,రోటరీ క్లబ్ హాలులో జరిగిన సమావేశంలో కొల్లు నీలిమ ముఖ్యఅతిథిగా పాల్గొని సుమారు 6 లక్షల రూపాయల విలువచేసే 25 కుట్టు మిషన్లను ఉచితంగా రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో పేద మహిళలకు నీలిమ, రోటరీ క్లబ్ గవర్నర్ రావూరి సుబ్బారావు దత్తులు అందజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి నీలిమ మీడియాతో మాట్లాడుతూ కుటుంబంలో మహిళ పిల్లలను, తన కుటుంబాన్ని ఎలా వృద్ధిలోకి తేవాలి? అని ప్రతినిత్యం ఆలోచిస్తూ పేదరికంతో చాలీచాలని సంపాదనతో కుటుంబ గౌరవం కోసం ప్రతినిత్యం పోరాటం వారికి అండగా ఉండాలనే సదుద్దేశంతో రోటరీ క్లబ్ చక్కటి ఆలోచన చేసి 15 రోజులపాటు రోటరీ హాలులో ఉచిత కుట్టు శిక్షణ ఇప్పించి 25 కుట్టు మిషన్లు పేద మహిళలకు అందిస్తున్న రోటరీ క్లబ్ సేవలు ఎనలేని వన్నారు. మహిళలు కుట్టులో శిక్షణ నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు. అన్ని వర్గాల మహిళలకు ప్రాథమిక కుట్టు, టైలరింగ్ నైపుణ్యాలు అందించడం, మహిళలకు ఒక ఉపాధి అవకాశంగా కుట్టు నేర్పించడం, వస్త్ర తయారీ, ఫ్యాషన్, మహిళలను ఆర్థికంగా ఎదగడానికి ప్రోత్సహించడం, మహిళలు తమ కళాత్మకత ప్రదర్శన, విశ్వాసాన్ని పెంచడం, వ్యాపార సంబంధాలు, ధర నిర్ణయం, అమ్మకాలు నేర్చుకునే అవకాశాలు, వారి సామర్థ్యాలను అభివృద్ధి చేయడం ద్వారా ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకోవచ్చు అన్నారు. రోటరీ క్లబ్ హాల్‌లో గత 15 రోజుల నుంచి కుట్టు మిషన్ల ద్వారా శిక్షణ ఇచ్చి మహిళలను తీర్చిదిద్ది వారి ఆర్థిక అభివృద్ధికి సహకరిస్తున్న రోటరీ క్లబ్ సేవలు ఎనలేనివని నీలిమ అన్నారు. గత 15 రోజుల నుంచి రోటరీ క్లబ్బులో వివిధ డిజైన్లతో మహిళలు కుట్టిన వస్త్రములను కొల్లు నీలిమ పరిశీలించి కుట్టు శిక్షణ నేర్చుకున్న మహిళలను అభినందించి ఆర్థికంగా ఎదగాలన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కొల్లు నీలిమను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రెపాటి గోపీచంద్, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, పి. వి. ఫణి కుమార్, రోటీరి గవర్నర్, సుబ్బారావు దత్త, రొటీరియన్ భాస్కరరావు, సీనియర్ రోటరీ ఎన్,డాక్టర్ బి.ధనవంతరి ఆచార్య, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్, ఏ.జ్యోతి, మహేష్ చందు జాజు, జి.కృష్ణారెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షుడు, లింగం మోజెస్, చల్లపల్లి ప్రసాద్, శివ బాబు, అజ్మతున్నీసా, సాయి ప్రసాద్, డాక్టర్ శ్రీనివాస్, మైకేల్ రవిశంకర్, పవన్ కుమార్, ఏ.సాయి ప్రసాద్ నూర్జహాన్, శంషాద్ బేగం, పి.వి.గాయత్రి, బడుగు ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## స్కౌట్ గైడ్స్‌కు బేసిక్ ట్రైనింగ్‌కు ఉపాధ్యాయుల ఎంపిక

శిక్షణ కార్యక్రమం ప్రారంభం



**మచిలీపట్నం నవంబరు 27 (ఆంధ్రపత్రిక):** పీఎం శ్రీ కు ఎన్నికైన పాఠశాలలలోని విద్యార్థినిలకు స్కౌట్స్, గైడ్స్ యూనిట్ రన్ చేయుటకు బేసిక్ ట్రైనింగ్ కొరకు ఆయా పాఠశాలల నుండి ఉపాధ్యాయినిలను ఎంపిక చేయడం జరిగింది. వీరు కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారి పివిజె.రామారావు ఉత్తర్వుల మేరకు స్థానిక చిలకలపూడిలోని స్కౌట్స్ అండ్ గైడ్స్ క్యాంప్ ట్రైనింగ్ సెంటర్లో శిక్షణ పొందుతున్నారు. డిసెంబర్ 1 వరకు వరకు గైడ్ టీచర్ ట్రైనింగ్ నిర్వహిస్తామని డీఈవో తెలిపారు. మదనపల్లె నుండి వచ్చిన డి.శకుంతల ఎల్‌టి.కృష్ణాజిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ జాయింట్ సెక్రటరీ సుభాషిని, స్టేట్ సెక్రటరీ రజియా బేగం శిక్షణార్థులకు శిక్షణ ఇస్తున్నారు. ట్రైనింగ్ సెంటర్‌లో 37 మంది ఉపాధ్యాయినిలు గైడ్ టీచర్ శిక్షణ పొందుతున్నారని శిక్షణ కార్యాలయపు ఏఎస్ఓసి భాస్కర్ తెలియజేశారు. డిఈఓ రామారావు ఉత్తర్వుల మేరకు గతంలో గైడ్స్ బేసిక్ అడ్వాన్స్ ట్రైనింగ్ పొందిన ఉపాధ్యాయులు కూడా ఇప్పుడు శిక్షణ పొందుతున్న వారికి సహాయకులుగా హాజరై శిక్షణలో మెళుకువలు వారి విలువైన సేవలు అందిస్తున్నారని తెలిపారు.

## పెన్షన్ రికవరీ కాల పరిమితి తగ్గింపు పట్ల హర్షం



**మచిలీపట్నం, నవంబర్ 27 (ఆంధ్రపత్రిక):** విశ్రాంత ఉద్యోగుల,ఉపాధ్యాయుల కమ్యూటెడ్ పెన్షన్ భాగం రికవరీ కాల పరిమితి తగ్గించినందుకు ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా శాఖ హర్షం వ్యక్తం చేసింది. విశ్రాంత ఉద్యోగుల పెన్షన్‌లో కమ్యూట్ చేసిన భాగం గతంలో 15 సంవత్సరాలు మినహాయించేవారు. ఆ కాలపరిమితిని 11 సంవత్సరాల 3 నెలలు అనగా 135 నెలలు పూర్తి చేసుకున్న వారికి మినహాయింపు పూర్తిగా నిలిపివేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు ఇచ్చిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారుమూరి రాజేంద్ర ప్రసాద్, కార్యదర్శి చేబ్రోలు ఆశీర్వాదం, జిల్లా కోశాధికారి ఏ.శంకరరావు ధన్యవాదాలు తెలియజేశారు.

ఆంధ్రపత్రిక

గుంటూరు - బాపట్ల

గురువారం 28 నవంబరు 2024

# టీడీపీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి

-ఎమ్మెల్యే డా..చదలవాడ అరవింద బాబు



**గుంటూరు నవంబర్ 27 (ఆంధ్రపత్రిక) :** టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే డా..చదలవాడ అరవింద బాబు కోరారు.నరసరావుపేట ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి నాయకులు,కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా..చదలవాడ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉంటే ప్రతి కార్యకర్తకూ ధైర్యం,భరోసా ఉంటుందన్నారు.బడుగు,బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా ఆవిర్భవించిన టీడీపీ.. అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తోందని చెప్పారు.సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో ఒక పక్క పార్టీ బలోపేతం కావటంతో పాటు మరో పక్క రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు.టీడీపీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు ఇక నుంచి రూ.5 లక్షల ఇన్సూరెన్స్ లభిస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్స్,క్లస్టర్,యూనిట్ పట్టణం నాయకులు పాల్గొన్నారు.

# స్కిల్ సెన్సస్ నిరుద్యోగులకు ఉపయోగకరంగా ఉండాలి!

### ప్రి ఎసెస్ మెంట్ తో పాటు అర్హతలను ఇంటిగ్రేట్ చేయాలి
### స్కిల్ డెవలప్ మెంట్ అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష



**మంగళగిరి, నవంబరు 27 (ఆంధ్రపత్రిక) :** స్కిల్ సెన్సస్ అంతిమంగా నిరుద్యోగ యువతకు ఉపయోగకరంగా ఉండాలని, యువతకు ఉద్యోగాల కల్పనే సెన్సస్ అంతిమ లక్ష్యమని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. స్కిల్ సెన్సస్, స్కిల్ డెవలప్ మెంట్ శాఖపై ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్ బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ఎసెస్ మెంట్ చేయకుండా కేవలం సెన్సస్ వల్ల ఎటువంటి ఉపయోగం ఉండదని, ప్రి ఎసెస్ మెంట్ కూడా వేగంగా పూర్తిచేయాలని అన్నారు. సెన్సస్ తోపాటే యువత, విద్యార్థుల అర్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లను కూడా ఇంటిగ్రేట్ చేయాలని, దీనివల్ల వారికి ఉద్యోగావకాశాలు మెరుగవుతాయని తెలిపారు. బేసిక్ ఎసెస్ మెంట్ చేయడానికి ఇన్ఫోసిస్ సంస్థ అంగీకరించినట్లు అధికారులు చెప్పారు. ఎన్యుమరేషన్ సమయంలో ఇళ్లవద్ద అందుబాటులో లేనివారు యాప్ ద్వారా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకునే అవకాశాన్ని కల్పించినట్లు వారు తెలిపారు. సెన్సస్ పూర్తయిన తర్వాత జె.పాల్ సంస్థ ద్వారా ఎనలిటిక్స్ కూడా త్వరితగతిన పూర్తిచేయాలని మంత్రి సూచించారు. స్కిల్ సెన్సస్ తర్వాత పూర్తిస్థాయి సమాచారాన్ని వివిధ పరిశ్రమలు, సంస్థలకు అందుబాటులోకి తెస్తే వారికి అవసరమైన వారిని రిక్రూట్ చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. రాష్ట్రానికి పెద్దఎత్తున తరలివస్తున్న కంపెనీ యాజమాన్యాలతో మాట్లాడి వారికి ఏవిధమైన సిబ్బంది అవసరమో తెలుసుకోవాలని, సంబంధిత అర్హతలుగల అభ్యర్థుల సమాచారాన్ని వారికి అందుబాటులో ఉంచాలన్నారు. సెన్సస్ డాటాను లింక్డ్ ఇన్, నౌకరీ. కామ్, జాబ్ ఎక్స్ తదితర సంస్థలకు అనుసంధానిస్తే ఆయా ఏజన్సీల ద్వారా కూడా ఉద్యోగావకాశాలు లభిస్తాయమని మంత్రి తెలిపారు. ఉద్యోగార్థుల ఖచ్చితమైన సమాచారం కోసం పిఎఫ్, ఈఎస్ఐ, జిఎస్ టి వంటి శాఖల సమాచారాన్ని కూడా ఇంటిగ్రేట్ చేయాలని సూచించారు. స్కిల్ డెవలప్ స్పెషల్ ప్రాజెక్టులపై మంత్రి సమీక్షించారు. ట్రైన్ అండ్ హైర్ ప్రాతిపదికన వివిధ యూనివర్సిటీల్లోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా శిక్షణ ఇచ్చేందుకు ఐబిఎం, మైక్రోసాఫ్ట్ కంపెనీలు అంగీకారం తెలిపినట్లు అధికారులు తెలిపారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ (న్యాక్) ఆధ్వర్యాన అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుచేసి, నిర్మాణ రంగ కార్మికులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సూచించారు. దీనిపై ఇప్పటికే ఎల్ అండ్ టి సంస్థతో చర్చలు జరుపుతున్నట్లు అధికారులు వివరించారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో పెద్దఎత్తున నిర్మాణ కార్యకలాపాలు జరగనున్నందున నిర్మాణరంగానికి సంబంధించిన కంపెనీలను రప్పించి శిక్షణ ఇప్పించాలని మంత్రి సూచించారు. ఓంక్యాప్ ద్వారా విదేశాల్లో డిమాండ్ ఉన్న కోర్సుల్లో యువతకు శిక్షణ ఇవ్వాలని అన్నారు. ముఖ్యంగా జర్మనీలో నర్సింగ్ స్టాఫ్ కు డిమాండ్ ఉన్నందున ఆ లాంగ్వేజ్ లో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల్లో విద్యార్థులకు శిక్షణ ఇప్పించడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాలసీకి లోబడి అమరావతిలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు కూడా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్కిల్ డెవలప్ మెంట్ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండి జి.గణేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్లు జి. అనిల్ కుమార్, కె. రఘు, అసిస్టెంట్ మేనేజర్ మోహన్ ఇమ్మని తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు రాజకీయరంగు పులవద్దు ఎమ్మార్పీఎస్

### సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి
### ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో తక్షణమే ఎస్సీ వర్గీకరణను చేపట్టాలి



**మంగళగిరి నవంబర్ 27 (ఆంధ్రపత్రిక) :** ఎస్సీ వర్గీకరణకు రాజకీయ రంగు పులవద్దుఅని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి చిలువూరు నాగరాజు విజ్ఞప్తి చేశారు. మంగళగిరి ఐబీఎన్ ప్రెస్ క్లబ్ నందు బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల పాటు పోరాడిన ఎస్సీ వర్గీకరణ న్యాయబద్ధమైనది అని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మాదిగ, మాల సోదరులు స్వాగతించి అమలు అయ్యే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. అణగారిన పేద ప్రజలకు సామాజికంగా న్యాయపరంగా తగిన న్యాయం జరిగేలా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించారని ఆయన ఆశయాలను మాదిగలు, మాలలు ఆచరించి ముందుకు వెళ్లాలని నాగరాజు సూచించారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్నాయి అని తెలుగు ఉభయ రాష్ట్రాలైన ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు చట్టబద్ధత కల్పించి అమలు చేసేందుకు సోదర భావంతో మాలలు మాదిగలు ఐక్యంగా కృషి చేయాలని కోరడం జరిగింది. కొన్ని రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణ రాజకీయ లబ్ధికోసం ప్రయత్నిస్తున్నాయని వాటిని ఐక్యంగా తిప్పి కొట్టాలని చిలువూరు నాగరాజు పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటులో పెట్టి చట్టం చేయవలసిన అవసరం లేదన్నారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణకు పరిష్కారం చూపకుండా ఏడు దశాబ్దాల పాటు దళితులను మోసం చేశారని నాగరాజు విమర్శించారు. ఈ మీడియా సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎమ్మెల్యే నవీన్ మాదిగ ఎరుకల హక్కుల పోరాట సమితి గుంటూరు జిల్లా నాయకులు కట్టా నాగరాజు, ఎమ్మార్పీఎస్ మంగళగిరి నియోజకవర్గ నాయకులు మందపాటి అజయ్ మాదిగ, మాదిగ విద్యార్థి సమైక్య నాయకులు దూరు వంశీ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## సూక్ష్మ, చిన్న, మధ్య తరహా
# పరిశ్రమల నిర్వహణ

### పరిశ్రమలపై సమగ్ర సర్వే - కలెక్టర్ మురళి



**బాపట్ల, నవంబర్ 27 (ఆంధ్రపత్రిక) :** సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలపై సమగ్ర సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఎంఎస్ఎంఇ(సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల) నిర్వహణ సర్వేపై బుధవారం స్థానిక కలెక్టరేట్ నుంచి జిల్లా, మండల స్థాయి అధికారులకు వీక్షణ సమావేశం ద్వారా కలెక్టర్ అవగాహన కల్పించారు. పరిశ్రమలను గుర్తించే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన అత్యాధునికమైన సర్వే సపోర్ట్ యాప్ లో ఎం ఎస్ ఎం ఈ లను నిక్షిప్తం చేయాలన్నారు. ఈనెల 29 నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు సర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ కనెక్షన్ లను సైతం క్యాటగిరి-1, క్యాటగిరి-2, క్యాటగిరి-3 కింద నిర్ధారించాలన్నారు. చిన్న పరిశ్రమలు, వివిధ ఉత్పత్తులు ఉండే వ్యాపారాలను సైతం ఇందులో చేర్చాలన్నారు. సర్వే కి సంబంధించిన వివరాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ ఇన్చార్జి జిఎం ఏ జయలక్ష్మి, ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ ఎం మధు, జోనల్ మేనేజర్ కె మంగాదేవి, పరిశ్రమల శాఖ ఏడి ఏ సుమధుర వాణి, ఐపీఓ వి సురేంద్ర, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, మండలాల నుంచి తహసిల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.



# రొంపిచర్లలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

### మొక్కజొన్న, శనగ, మిరప పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు



**రొంపిచర్ల, నవంబరు 27 (ఆంధ్రపత్రిక) :** మండల కేంద్రమైన రొంపిచర్లలో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. గ్రామంలో రైతులు సాగు చేస్తున్న మొక్కజొన్న, శనగ, మిరప పంటలను వ్యవసాయ శాఖ శాస్త్ర వేత్త డాక్టర్ నగేష్, జిల్లా వనరుల కేంద్రం డిడిఎ ఎం.శివకుమారి పరిశీలించారు. మొక్కజొన్నలో నత్రజని, భాస్వరం లోపాలను గుర్తించి తగు నివారణ చర్యలు గురించి వివరించారు. మొక్కజొన్న లో నత్రజని లోప నివారణకు 230 కేజీల నత్రజని, 69కిలోల భాస్వరం, 60కిలోల, పొటాష్ పంట కాలం మొత్తానికి సరిపోతుందని అన్నారు. అదే విధంగా ఆయా పంటల సాగులో కలుపు నివారణ చర్యలు గురించి వివరించారు. రైతులు ఈ క్రాఫ్ బుకింగ్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎడిఎ పి.మస్తానమ్మ, మండల వ్యవసాయ అధికారిణి పి.శివలలిత, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మాజీ సిఐడి అధికారి విజయపాల్ రాజ్ అరెస్ట్ రిమాండ్



**గుంటూరు జిల్లా నవంబర్ 27 (ఆంధ్రపత్రిక) :** మాజీ సిఐడి అధికారి విజయ్ పాల్ ను, రఘురామకృష్ణం రాజు కు సంబంధించిన కస్టోడి కేసులో ప్రకాశం జిల్లా ఒంగోలులో అరెస్టు చేసి పోలీసులు గుంటూరు ప్రొవిషన్ ఎక్సైజ్ కోర్టులో హాజరు పరచగా అతనికి రిమాండ్ విధించారు. నరసాపురం మాజీ ఎంపీ, ప్రస్తుత ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు ను వైసిపి ప్రభుత్వం లో అక్రమ కేసులు పెట్టి అతనిని కస్టడీ ఉన్న సమయంలో చిత్రహింసలు గురి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ,గుంటూరు నగరంపాలెం పోలీస్ స్టేషన్ లో ఆయన పిర్యాదు చేసారు. . ఈ నేపథ్యంలో కస్టడీ కేసులో ఏ4గా ఉన్న సిఐడి మాజీ ఏఎస్పీ విజయ్ పాల్ ను ఒంగోలు లో పోలీసులు అరెస్ట్ చేసి, గుంటూరు సిటీ నగరంపాలెం పోలీసులకు అప్పజెప్పారు. నగరంపాలెం సిఐ వీరా నాయక్ అతనిని ఎక్సైజ్ కోర్ట్ హాజరు పరచగా అతనికి 14రోజులు రిమాండ్ విధిస్తూ జడ్జి ఆదేశించారు. అతనిని విచారించాల్సి ఉందంటూ, పిపి కోర్ట్ లో పిటీషన్ దాఖలు చేశారు. కోర్ట్ ఆ పిటీషన్ ను డిస్మిస్ చేసింది.

# పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది

### నరసరావుపేట ఎమ్మెల్యే డా..చదలవాడ అరవింద బాబు



**నరసరావుపేట, నవంబర్ 27 (ఆంధ్రపత్రిక) :** పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు టీడీపీలో గుర్తింపు ఉంటుంద నీ,దానికి ఉదాహరణ దేగల ప్రభాకర్‌కి ఛైర్మన్ పదవి ఇవ్వట మేనని ఎమ్మెల్యే డా..చదలవాడ అరవింద బాబు అన్నారు. గుంటూరు నగరంలో ఛైర్మన్‌గా దేగల ప్రభాకర్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గుంటూరులో సిద్ధార్థ గార్డెన్స్‌లో జరిగిన అభినందన కార్యక్రమంలో ఎమ్మెల్యే డా..చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా..చదలవాడ మాట్లాడుతూ చంద్రబాబు,లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని,ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామికవేత్తల చూపు ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్ పైనే ఉందన్నారు. తప్పులు చేసినవారే రెడ్ బుక్ అంటే భయపడుతున్నారు,ఏ తప్పూ చేయని చంద్రబాబుని 53 రోజులు జైల్లో పెట్టారని,మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్ని గత సైకో ప్రభుత్వం 20 రోజులు జైల్లో పెట్టిందని విమర్శించారు.వైసీపీ ప్రభుత్వంలోవలె మన ప్రభుత్వంలో కక్ష సాధింపు లు,అక్రమ కేసులు ఉండవని,అలాగే తప్పు చేసిన వారిని చట్ట ప్రకారమే శిక్షిస్తామని తెలిపా రు.అమెరికాలో బయటపడ్డ జగన్ 1750 కోట్ల లంచం కేసు అతని అవినీతిలో కొంత భాగం మాత్రమేనని అన్నారు

# పరివర్తనలో కార్తీక మాస వన భోజనాలు



**సత్తెనపల్లి, నవంబర్ 27 (ఆంధ్రపత్రిక) :** స్థానిక పరివర్తన చెవిటి మూగ వికలాంగుల ఆశ్రమ పాఠశాల యందు కార్తీక మాస సందర్భంగా పట్టణానికి చెందిన లిటిల్ ఏంజెల్స్ ఇంగ్లీష్ అండ్ తెలుగు మీడియం పాఠశాల విద్యార్థులు, స్టాఫ్, డైరెక్టర్లు సహకారంతో కార్తీక మాస వన భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్తనపల్లి ఉప విద్యా శాఖ అధికారి వి. ఏసుబాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పరివర్తన నిర్వాహకులు కే కిషోర్ బాబు, వై మేరీ ఎస్ కుసుమ కుమారి, లిటిల్ ఏంజెల్స్ డైరెక్టర్లు బి నాగిరెడ్డి, షేక్ చిన్న మౌలాలి, తుమ్మల సుధాకర్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఉపవిద్యా శాఖ అధికారి మాట్లాడుతూ దివ్యాంగుల చిన్నారులకు ప్రతి ఒక్కరూ సహాయ, సహకారాలు అందించాలని, నా వంతుగా నా సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరివర్తన చిన్నారులు నృత్య ప్రదర్శన అందర్నీ ఆకర్షించింది.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనర్టీ సంక్షేమ శాఖ
# ప్రిన్సిపల్ సెక్రటరీ పైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి

### ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ... షేఖ్.నాగుల్ మీరా.



**ప్రత్తిపాడు నవంబర్ 27 (ఆంధ్రపత్రిక) :** పత్తిపాడులోని ముస్లీం హక్కుల పరిరక్షణ సమితి కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు నాగుల్మ్ మీరా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లా ఆఫీసర్స్ ( యామకం మరియు సర్వీస్ షరతులు)నియామకాలకు విరుద్ధంగా షేక్ .ఖాజభాషా ను వక్ఫ్ బోర్డు స్టాండింగ్ కౌనిసల్ నియమించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముస్లీం హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్.నగుల్ మీరా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.వాఖ్ బోర్డు అస్టియన్ట్ స్టాండింగ్ కౌన్సెల్ గా ఉన్న సమయం లో ఖాజా భాష ఫైల్ చేసిన మూడు రిట్ అఫిల్స్ గత నెలలో వక్ఫ్ బోర్డు కు వేతిరేకంగా హై కోర్టు ఉత్తర్వులు జారీచేసింది అని ,10 సంవత్సరాల అనుభవం ఉన్నవారికి స్టాండింగ్ కౌన్సిల్ గా నియమించాల్సి ఉన్న ఇతనికి 3 సంవత్సరాల అనుభవం మాత్రమే ఉన్నదని, స్టాండింగ్ కౌన్సిల్ అప్పఎన్మెంట్ ముందు మూడు సంవత్సరాల ఆదాయపు పన్ను చెల్లించి ఉండాలి ,ఇతను వకాల్తా వేసిన దాదాపు 90/ కేసులు వక్ఫ్ వేనని స్టాండింగ్ కౌన్సిల్ గా ఎలా నియమేంచారో ,ఎన్ని చేతులు తడేచాయో అని అనుమానా వ్యైట్టం చేశారు.

# బాల్యవివాహాలకు వ్యతిరేకంగా న్యాయ అవగాహన సదస్సు



**పిడుగురాళ్ల నవంబర్ 27 (ఆంధ్రపత్రిక) :** పిడుగురాళ్ల మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు వారి సూచనల మేరకు పిడుగురాళ్ళ మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ యమ్ మురళీ గంగాధర రావు ఆధ్వర్యములో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా న్యాయ అవగాహనా సదస్సు నవంబర్ 27న స్థానిక మన్యం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్ పిడుగురాళ్ళ పట్టణం నందు నిర్వహించడం జరిగినది. ఈ న్యాయ అవగాహనా సదస్సు నందు విద్యార్థిని, విద్యార్థులకు బుధవారం బాల్య వివాహ చట్టం గురుంచి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె కుమార్ స్వామి మాట్లాడుతూ.. బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి బాల్య వివాహాలు నిర్మూలించాలని తెలిపారు. మన దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తయినప్పటికీ ఇంకా బాలవివాహాలు జరగడం చాలా బాధాకరమని బాల్యవివాహాల వల్ల అమ్మాయి, అబ్బాయి జీవితాలు నాశనం అవుతున్నాయని, సచివాలయాల పరిధిలోని మహిళా పోలీసులు, పంచాయతీ సెక్రటరీలు, ఏఎన్ఎంలు, ఐసిడిఎస్ సిబ్బంది బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకి వివాహం చేస్తే పెళ్లి కుమారునికి వారి తల్లిదండ్రులకు పెళ్లిలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసినారు. మైనర్ బాలికను వివాహం చేసుకొని తనతో సంసారం చేసిన భర్తకు ఫోక్స్ చట్టం కింద పది సంవత్సరాలు జైలు శిక్ష కూడా విధించడం జరుగుతుందని తెలిపారు. చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుకునే వయసులోనే వివాహం చేసి చిన్నారుల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాల్యవివాహాలను అడ్డుకట్ట వేసేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతుందని, ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు ఎవరి దృష్టికి వచ్చినా హెల్ప్ లైన్ నెంబర్ ల ద్వారా వెంటనే సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు. బాల్య వివాహం నేరం %-% చట్టం ప్రకారం శిక్షార్హులు, బాల్య వివాహం చేసినా.. చేసుకున్నా.. ప్రోత్సహించినా రెండేళ్ల జైలు, లక్ష రూపాయల జరిమానా అనే నినాదాలతో తల్లిదండ్రుల్లో విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని తెలియజేశారు. బాల్యవివాహాలు చట్టవిరుదమని తెలియజేసినారు. ఈ కార్యక్రమములో న్యాయవాది మంద జాకబ్ మాట్లాడుతూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడాలని, వాటి వలన కలిగే నష్టాలను తెలియజేసినారు. అనంతరం హై స్కూల్ హెడ్మాస్టర్ ధనలక్ష్మి విద్యార్థిని, విద్యార్థుల చేత బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమములో బార్ అస్సోసియేషన్ ప్రెసిడెంట్ కె కుమారస్వామి, సెక్రెటరీ కోపూరి వెంకటేశ్వర్లు, న్యాయవాది మందా జాకబ్, పారా లీగల్ వాలంటీర్ వడ్లమూడి నాగార్జున, మన్యం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ఎల్ ధనలక్ష్మి , పట్టణ పోలీసులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమమును విజయవంతం చేసిన బార్ అసోసియేషన్ సభ్యులకు న్యాయమూర్తి యమ్ మురళీ గంగాధర రావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**దాచేపల్లి, నవంబరు 27(ఆంధ్రపత్రిక) :** రోడ్డు ప్రమాదం లో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణంలోని కళ్యాణి రెస్టారెంట్ వద్ద అద్దంకి -నార్కెట్ పల్లి జాతీయ రహదారిపై సోమవారం రాత్రి జరిగింది.దాచేపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పిడుగురాళ్లకు చెందిన కుక్కమూడి బుజ్జి బాబు (45) టెంట్ హౌస్ సహాయకుడిగా పనిచేస్తుంటాడు.ఈ నేపథ్యంలో రాత్రి సుమారు 11 గంటల సమయంలో దాచేపల్లి లో ఒక ఫంక్షన్ చూసుకొని టాటా ఎసి వాహనం లో సామాను వేసుకొని పిడుగురాళ్ల కు వెళ్లుచుండగా పట్టణంలోని కళ్యాణి రెస్టారెంట్ వద్ద టాటా ఎసి వాహనం పంక్చర్ పడింది.రోడ్డు కు అవతలి వైపు ఉన్న పంక్చర్ షాపు నకు వెళ్ళేందుకు రోడ్డు దాటుతున్న క్రమం లో దాచేపల్లి వైపు వస్తున్న లారీ వేగం గా బుజ్జి బాబు ను ఢీకొట్టింది.శరీరం ఛిద్రమై బుజ్జి బాబు అక్కడిక్కడే మృతి చెందాడు.మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.దాచేపల్లి ఎస్ ఐ పాపారావు సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలడిగి తెలుసుకున్నారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.ప్రమాదానికి కారణమైన లారీ ని గుర్తించినట్లు ఎస్ ఐ తెలిపారు.

**ప్రమాద వివరాలు:**

మృతుడు ఒక ఫంక్షన్‌లో పని ముగించుకుని పిడుగురాళ్ల నుంచి దాచేపల్లి వెళ్తుండగా, ఆయన ప్రయాణిస్తున్న టాటా ఏసీ వాహనం టైర్ పంచర్ కావడంతో, డ్రైవర్ వాహనాన్ని గోప్పుల సాంబయ్య షెడ్ వద్ద ఆపి, పంచర్ వేయించేందుకు షాప్‌కు వెళ్లాడు. ఈ సమయంలో, మృతుడు వాహనంపై నుంచి దిగిపోయి రోడ్డు అవతలికి వెళ్ళేందుకు ప్రయత్నించగా, ఒక లారీ ఢీకొనడంతో ఆయన అక్కడికక్కడే మరణించాడు.

**ప్రమాదానికి కారణమైన వాహనం:**

లారీ డ్రైవర్ పేరు: నూతలపాటి శాస్త్రి, వయసు: 32 సంవత్సరాలు, పశుపుగల్లు గ్రామం, ప్రకాశం జిల్లా

**తదనంతర చర్యలు:**

ఎస్సై పాపారావు గారు మృతదేహాన్ని గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. ప్రమాదం గురించి మృతుడి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు.రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించవలసిందిగా ఎస్సై పాపారావు గారు ప్రజలకు సూచించారు.

# నాగిరెడ్డి పాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది



**బెల్లంకొండ నవంబరు 27 (ఆంద్రపత్రిక) :** మండలం నాగిరెడ్డి పాలెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఖరీఫ్ 2024 లో చిరు సంచుల ప్రదర్శన లో భాగంగా తిప్పిరెడ్డికిచ్చా రెడ్డి గారి పొలంలో వేసినటువంటి వరి మినీ కిట్ ఆర్ జి ఎల్ 7034 వరి వంగడాన్ని పరిశీలించడమైనది ఈ వంగడం జులై 28 న నారు పోసి ఆగష్టు 18 న నాటు వేయడం అయినది. నేటికి 120 రోజులు అయినది, పైరు 120 సెంటి మీటర్ ల ఎత్తు, ఆకు పొడవు 18 సెంటి మీటర్స్, 2.5 సెంటి మీటర్ల వెడల్పు కలిగి, కాండం దృడంగా వుంది గాలికి, పంట బరువుకి పడిపోకుండా ఉన్నది, దుబ్బుకు 15 నుండి 16 పిలకలు కలిగి కంకికి 350 నుండి 375 గింజలు ఉండి అగ్గి తెగులు, దోమపోటు లేకుండా పంట ఆరోగ్యం గా ఉన్నట్లుగా గమనించడం అయినది. పంట 140 రోజులు కాల పరిమితి కలిగి స్థానిక వాతావరణం అనుకూలం గా ఉన్నట్లుగా గమనించినట్లు వ్యవసాయ అధికారి డి కృష్ణయ్య తెలిపినారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు అయ్యప్ప అభ్యుదయ రైతు తిప్పిరెడ్డి కిచ్చా రెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకట్రామిరెడ్డి,రామిరెడ్డి తదితరులు పాలుగోన్నారు.

# విద్యార్థుల ప్రోగ్రెస్‌పై సమీక్ష

## పక్కా ప్రణాళికతో సీఎం పర్యటన
## బాపట్ల కలెక్టర్ మురళి వెల్లడి



**బాపట్ల, నవంబర్ 27 (ఆంధ్ర పత్రిక) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను జయప్రదం చేయడానికి అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనపై జిల్లా అధికారులతో స్థానిక బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. ముందస్తు



ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను గొప్పగా నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారని తెలిపారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. జిల్లాలోని 1,431 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ సమావేశాలు జరపాలన్నారు. అతిథులంతా ఒకేచోట లేకుండా ప్రతి పాఠశాలలో స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఐదు నుంచి 10వ తరగతి వరకు విద్యాబోధన జరుగుతుండగా, 23 తరగతి గదులలో 912 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని చెప్పారు. పాఠశాలలో చదువుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలలో వసతి పొందుతున్న విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి వారి తల్లిదండ్రులకు ఆహ్వానం పంపాలన్నారు. పట్టణంలో ఉండే విద్యార్థుల తల్లిదండ్రులకు ఘనంగా ఆహ్వానం పంపాలన్నారు. ఆహ్వానించే ప్రక్రియలో సచివాలయాల సిబ్బంది సేవలను వినియోగించుకోవాలన్నారు. ఇందుకోసం ఆహ్వాన కమిటీ ఏర్పాటు చేశామని, కమిటీకి కోఆర్డినేటర్ గా రేపల్లె ఆర్డిఓ వ్యవహరిస్తారన్నారు. ఉన్నత స్థాయికి ఎదిగిన పూర్వ విద్యార్థులను ఆహ్వానించాలన్నారు. విద్యార్థుల ప్రోగ్రెస్ పై సమీక్షించేందుకు విద్యాశాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ చెప్పారు. కార్యక్రమానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులకు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన బందోబస్తు, లా అండ్ ఆర్డర్ పర్యవేక్షణ, వాహనాల పార్కింగ్ నిర్వహణ జిల్లా ఎస్పీ వ్యవహరించాలన్నారు. హెలిప్యాడ్ నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యత చీరాల ఆర్డిఓదేనన్నారు. సమావేశ ప్రాంగణం డిపిఓ పర్యవేక్షించాలన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అల్పాహారం, భోజనం ఏర్పాటు ప్రక్రియ డిఎస్ఓ కు అప్పగించారు. మున్సిపల్ పాఠశాల లోపల, వెలుపల పారిశుద్ధ్యం బాధ్యత చీరాల మున్సిపల్ కమిషనర్ దేనన్నారు. విద్యార్థుల తల్లులతో నిర్వహించే ముగ్గుల పోటీలు మహిళా, శిశు సంక్షేమ శాఖ పిడి పర్యవేక్షించాలన్నారు. విద్యార్థుల తండ్రులకు టగ్గాఫ్ వార్ పోటీలను జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి నిర్వహించాలన్నారు. పాఠశాల ప్రాంగణంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్ట్స్ కమిటీ కోఆర్డినేటర్ గా ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ ఐ ఓ పర్యవేక్షించాలన్నారు. పర్యావరణ సంరక్షణ కమిటీకి అగ్నిమాపక శాఖ అధికారి పర్యవేక్షణ చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యే సమావేశ వేదిక డ్వామా పిడి, అలంకరించే బాధ్యత ఉద్యానవన శాఖ అధికారిది అని చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### మెడల్స్ సాధించిన విద్యార్థులతో శాసనసభ్యులు కన్నా, దరువూరి
### విజేతలను అభినందించిన శాసనసభ్యులు కన్నా..



**సత్తెనపల్లి,నవంబర్ 27 (ఆంధ్రపత్రిక) :** సత్తెనపల్లి పట్టణంలోని నారాయణ స్కూల్ కి చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించడం జరిగింది. బహుమతులు సాధించిన వారిలో శ్రుతన్ గోల్డ్ మెడల్, ఎండి ఫరూక్ సిల్వర్ మెడల్, సలివేంద్ర హేమల్ బ్రాంజ్ మెడల్, దూలం భాస్కర్ బ్రాంజ్ మెడల్, రాజరాపు యశస్విని బ్రాంజ్ మెడల్ ఉన్నారు. వీరందరినీ స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు దరువూరి నాగేశ్వరరావు, స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

### గత ప్రభుత్వం జల జీవన్ మిషన్ నిధులను ఉపయోగించకుండా భ్రష్టు పట్టించింది
#### నీటి సంఘాల ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి
#### ప్రత్తిపాటి పుల్లారావు



**నాదెండ్ల నవంబర్ 27 (ఆంధ్రపత్రిక) :** గడిచిన 5 సంవత్సరాలలో జల జీవన్ మిషన్ నిధులను ఉపయోగించకుండా ఉండటం వల్ల, గ్రామాలలో నీటి సమస్యలు అలాగే ఉన్నాయని మాజీ మంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. చిలకలూరిపేటలో వారి నివాసంలో మంగళవారం ఉదయం మరియు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో డిసెంబర్ 5 నా జరిగే నీటి సంఘాల ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం అధికారులతో ప్రత్తిపాటి పుల్లారావు గారు మాట్లాడుతూ,చిలకలూరిపేట రూరల్ మండల పరిధిలో పసుమర్రు గ్రామంలో చెరువుకు 6 కోట్ల నిధులతో పనులు పూర్తి అయినప్పటికీ,గ్రామంలో నీటి సరఫరా జరగడం లేదు. నీటి సరఫరా సమస్యలు నిరంతరం ఎందుకు వస్తున్నాయని, వెంటనే చెరువుకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశించారు. నియోజకవర్గంలో 30 కోట్ల రూపాయల నిధులతో 64 పనులకు సంబంధించి,జల జీవన్ మిషన్ గ్రాంట్ కింద విడుదల అయిన పనుల పురోగతి వివరాలను ప్రత్తిపాటి పుల్లారావు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకూ 18 పనులు పూర్తి కాగా, 5 పనులు జరుగుతున్నాయని,41 పనులు ఇప్పటివరకూ మొదలు కాలేదని %జు.జు% తెలయజేయడం జరిగింది.ఇక మీదట ప్రణాళికా బద్ధంగా పనులన్నింటినీ ప్రాధాన్యతా క్రమంలో చేపట్టి పనులు పూర్తి చేయాలని అధికారులను ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశించడం జరిగింది.

## దుగ్గిరాల మండలంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ
### మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో చెక్కులు పంపిణీ చేసిన స్థానిక నాయకులు



**మంగళగిరి, నవంబరు 25 (ఆంధ్రపత్రిక) :** అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కులు మంజూరు కాగా వాటిని మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో స్థానిక నాయకులు బుధవారం బాధితుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. దుగ్గిరాల గ్రామానికి చెందిన చిలకా దిలిప్ రాజుకు రూ. 3 లక్షల 55 వేలు, పెదపాలెం గ్రామానికి చెందిన యలవర్తి హనుమంతురావుకు రూ. 85,000 వేలు, మోరంపూడి గ్రామానికి చెందిన బత్తుల గోపిచంద్‌కు రూ. 25,000 వేలు, రేవేంద్రపాడు గ్రామానికి చెందిన శృంగారపాటి సుజాతకు రూ 84,000 వేలు అందజేశారు. ఈ సందర్భంగా దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకట్రావు, మాజీ ఎంపీపీ వెనిగళ్ళ కృష్ణప్రసాద్, సర్పంచ్ పాటిబండ్ల కృష్ణప్రసాద్, ఎంపీటీసీ కొప్పుల మధు, మండల తెలుగుయువత అధ్యక్షులు దేవరపల్లి చంటి, గ్రామ పార్టీ అధ్యక్షులు ఇంటూరి శ్రీను, గొరికపూడి సత్యనారాయణ, నంబూరు యాకోబ్, మండల ఉపాధ్యక్షులు జముడుకాని భుజంగరావు, మండల కార్యదర్శి పుట్టా ఏడుకొండలు, పర్వతనేని హర్ష, మోరంపూడి ప్రభాకర్, కాసరనేని జశ్వంత్, ఉన్నం వెంకయ్య, పుతుంబాక మనోహర్, జంపాల హరిప్రసాద్, కేసంనేని వాసుబాబు, కొలకలూరి కళ్యాణ్ బాబు, పాల బాబురావు, కిశోర్ బాబు, రాము, శశి, సాయి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరి పట్టణంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ
### స్థానిక నాయకులతో పంపిణీ చేయించిన మంత్రి నారా లోకేష్



**మంగళగిరి, నవంబరు 25 (ఆంధ్రపత్రిక) :** మంగళగిరి పట్టణానికి చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను మంత్రి నారా లోకేష్ స్థానిక నాయకుల ద్వారా సోమవారం అందజేయించారు. టీడీపీ నాయకులు స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు. గండాలయ్యపేటకు చెందిన కోట మహేష్‌కు రూ. 80,000 వేలు, మంగళగిరి పట్టణంకు చెందిన మహమ్మద్ ఇబ్రహీంకు రూ. 26,626 /- వేలు, 18వ వార్డుకు చెందిన టిప్పబత్తుని చిన్ని కృష్ణకు రూ. 46,500 /- వేలు, వీవర్స్ కాలనీకి చెందిన చింతలపూడి లక్ష్మికి రూ. 28,800 /- వేలు, షరాఫ్ బజార్‌కు చెందిన అవ్వారు సాంబశివరావుకు రూ.48,541 వేలు అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ మాట్లాడుతూ నిరుపేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. మంత్రి నారా లోకేష్ చొరవతోనే ఎంతో మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు వస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు అధ్యక్షులు మల్లెల కళ్యాణ్ చక్రవర్తి, 3వ వార్డు అధ్యక్షులు యుద్ధం అప్పారావు, 11వ వార్డు అధ్యక్షులు కారంపూడి శివరామకృష్ణ, మంగళగిరి పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు పేరం ఏడుకొండలు, జంజనం శ్రీనివాసరావు, దామర్ల పద్మజ, కారంపూడి చిరంజీవి, బిట్రా దుర్గారావు, మల్లెల నాగయ్య, పొట్లబత్తిని దుర్గాప్రసాద్, జంజనం సత్యనారాయణ, కొల్లి వేణు, జంజనం చిన్న శ్రీనివాసరావు, దామర్ల పరమేష్, అవ్వారు ప్రసాద్, దామర్ల రాంబాబు, పాలాది విష్ణుదాసు, గుంటి మాధురి, కాటు సుబ్బారావు, పప్పు శంకర్, మోతుకూరి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## అట్రాసిటీ కేసుల్లో కుల ధృవీకరణ పత్రాలు వెంటనే ఇవ్వండి
### రెవెన్యూ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు




**నరసరావు పేట, నవంబరు 27 (ఆంధ్రపత్రిక) :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితుల కుల ధృవీకరణ పత్రాలను వెంటనే అందించి కేసుల పరిష్కారానికి కృషి చేయాలని రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని బీఆర్ అంబేద్కర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరిం గ్ కమిటీ సమావేశం నిర్వహించారు.కమిటీ సభ్యుల కోరిక మేరకు ప్రతి నెలా నాలుగో శనివారం కలెక్టరేట్ లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తామన్నారు. కమిటీ సభ్యుల ఉచిత బస్ పాస్, ఇళ్ల స్థలాల డిమాండును ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. అదే సమయంలో అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా చూసే బాధ్యత సైతం కమిటీ సభ్యులపై ఉంటుందని గుర్తు చేశారు. జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ కు సంబంధించి ఎస్సీ, ఎస్టీల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. అట్రాసిటీ కేసులను పర్యవేక్షిం చేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక అధికారిని నియమించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరె, డీఆర్వో మురళి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఓబుల నాయుడు, జిల్లా అధికారులు మరియు ఇతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చల్లగుండ్ల గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**నకరికల్లు, నవంబరు 27 (ఆంధ్రపత్రిక)** ది.27.11.2024న నకరికల్లు మండల వ్యవసాయ అధికారి కే దేవదాస్ చీమలమర్రి మరి యు చల్లగుండ్ల గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్ర మం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రానున్న తుఫాన్ నేపథ్యంలో రైతులు తో మాట్లాడుతూ కోత కోయిటకు సిద్ధంగా ఉన్నటువంటి వరి పొలాలను వెంటనే కంబైన్డ్ హార్వెస్టర్ చే కోత కోయించవలెనని తదుపరి ధాన్యమును బస్తాలకు పట్టి సురక్ష సురక్షిత ప్రాంతాలకు చేర్చుకోవాలని రైతులకు తెలియపరిచారు, అలాగే మనుషులు చేత వరి పంట కోత కోయదలచిన రైతులు ఐదు నుండి ఏడు రోజుల వరకు వరి కోతలను వాయిదా వేయవలెనని రైతులకు తెలియపరిచారు. ప్రభుత్వం మద్దతు ధర గ్రేడ్ ఏ వరి రకానికి క్వింటా 2320 /- రూపాయలు కా గా 75 కేజీలు బస్తా 1740 /- రూపాయలు, సాధారణ వరి రకం క్వింటా 2300 కాగా 75 కేజీల బస్తా 1725 రూపాయలు అని రైతులకు తెలియపరిచారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు జి జగదీష్ కుమార్,వ్యవసాయ విస్తరణ అధికారి కే దిలీప్ కుమార్, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు

## కేసానుపల్లి రైల్వే గేటు మూసివేత



**దాచేపల్లి, నవంబరు 27(ఆంధ్రపత్రిక)** :రోడ్డు మరమ్మతుల దృష్ట్యా పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం లోని కేసానుపల్లి రైల్వే గేటు ను బుధవారం ఉదయం నుంచి రాత్రి 7 గంటల వరకు మూసివేసినట్లు రైల్వే ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.గేటు కు అనుసంధానం గా రోడ్డు మరమ్మతుల చేస్తున్న దృష్ట్యా గేటు మూసివేత కారణంగా చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా అధికారులు సూచించారు.అధేవిధంగా దాచేపల్లి -కారంపూడి రోడ్డు లో తిరిగే వాహనాలు నడికుడి అలుగుమల్లి పాడు ల మీదుగా వాహనాలు రాకపోకలు కొనసాగాయి.

### ప్రపంచ మరుగుదొడ్ల వారోత్సవ సందర్భంగా చింతపల్లి గ్రామంలో
## బాలబాలికలు మరుగుదొడ్ల విశిష్టత తెలుసుకోవాలి
కోఆర్డినేటర్ సుబ్బారావు



**చింతపల్లి, నవంబర్ 27(ఆంధ్ర పత్రిక) :** ప్రపంచ మరుగుదొడ్ల వారోత్సవాల సందర్భంగా బుధవారం చింతపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్ల వినియోగం, చేతులు శుభ్రంగా ఉంచుకొనుట పై అవగాహన కల్పించి, తమ ఇళ్ల వద్ద ఎవరికైనా మరుగుదొడ్లు లేని ఎడల వారిని కారంపూడి ఎంపీడీవో ఆఫీస్ లో అర్జీలు పెట్టుకొని మరుగుదొడ్లు నిర్మించుకోవచ్చు అని చెప్పండని విద్యార్థిని విద్యార్థులకు మండల స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ సుబ్బారావు తెలియజేశారు. మన మరుగుదొడ్డి మన గౌరవం అనే నినాదంతో ఈ మరుగుదొడ్ల కార్యక్రమం మొదలుపెట్టినట్టుగా సుబ్బారావు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శకుంతల,ఉపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డి, బిక్షమయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రామాంజనేయ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం ద్వారా
### చిన్న కొదమగుండ్ల పెదకొదమగుండ్ల రైతులకు శిక్షణకార్యక్రమాలు



**కారంపూడి, నవంబర్ 27 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం ద్వారా మండలంలోని చిన్న కొదమగుండ్ల పెదకొదమగుండ్ల గ్రామంలో రైతులకు బుధవారం శిక్షణా తరగతులు రాష్ట్రీయ కృషి వికాస్ యోజన జిల్లా వనరుల వ్యవసాయ అధికారి పి ప్రవీణ్ నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ గురించి వివరిస్తూ గాలిలో కార్బన్డయాక్సైడ్ పెరిగిపోతుందని, రైతులు సస్యరక్షణ కార్యక్రమంలో భాగంగా ఎక్కువ మోతాదులో మందు కట్టలు పురుగుమందులు వాడటం వలన భూమిలో సారవంతం తగ్గిపోయి, భూమి నిస్సారంగా మారిపోతుంది కనుక తప్పనిసరిగా రైతులు భూసార పరీక్షలు చేయించుకో వలసిందిగా ప్రవీణ్ కోరారు. తక్కువ మోతాదులో మందులు వాడటం వలన, మరియు మా వ్యవసాయ అధికారులు వారి సిబ్బంది సూచించిన జీవన ఎరువులను , పచ్చిరొట్ట మొదలుగు ఎరులను వాడటం వలన భూమిలో నత్రజని 10 నుండి 20 శాతం పెరుగుతుందని ఈ విధానం వల్ల రైతుకు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వస్తుందని ప్రవీన్ చెప్పారు. మరీ ముఖ్యంగా రైతు సోదరులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒప్పిచర్ల,మిరియాల,లక్ష్మీపురం ప్రాంతాలలో వరి పొలాలను పరిశీలించి, తుఫాన్ హెచ్చరికలు జారీ చేస్తున్నందువల్ల రైతు సోదరులందరూ ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగాను వరి కోతకు వచ్చిన పొలాలను వెంటనే వరి కోతలు మొదలు పెట్టవలసిందిగా చెప్పారు. నాణ్యమైన ఒకటవ రకం వడ్లను 1750 రూపాయలు చొప్పున, సాధారణ రకం వడ్లను 1700 రూపాయలు చొప్పున క్వింటాళ్లకు కొనుగోలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.ఎలమందరెడ్డి సహాయకులు కె.వి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## తుఫాన్ నేపథ్యంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి
### పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఐ మురళీ



**నకరికల్లు నవంబర్ 27 (ఆంధ్రపత్రిక) ;** రానున్న మూడు రోజుల్లో తుఫాన్ ప్రభావం ఉంటుందని కావున రైతులు కోతకు సిద్ధమైన వరి ఫలాలను వెంటనే కంబైన్డ్ హార్వెస్టర్ చేత నూర్పిడి చేయాలని వచ్చిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు చేరవేయాలని పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి మురళి రైతులకు తెలిపారు. మనుషుల చేతపరి పంట కోత చేసి వారు తుఫాన్ నేపథ్యంలో ఐదు నుండి ఏడు రోజులు వరకు వాయిదా వేసుకోవాలన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు వరి కొనుగోలు కేంద్రాలను రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రారంభిస్తామని తెలిపారు 2024 ఈ పంట నందు పంట వివరాలను నమోదు చేసుకుని ఫార్మర్ ఈ కేవైసీ పూర్తి చేసుకున్న రైతులు ధాన్యాన్ని అమ్మాలి అనుకుంటే రైతు సేవ సిబ్బందిని సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రైతులకు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ద్వారా గ్రేడ్ ఏ రకం 100 కేజీల ధాన్యానికి 23 20 రూపాయలు చొప్పున నిర్ణయించినట్లు 75 కిలోల బస్తా బహిరంగ మార్కెట్లో 1600 ఉన్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో పుల్లారావు ఏవో దేవదాసు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

### పశ్చిమ నియోజకవర్గములో
### అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళ మాధవి శంకుస్థాపన



**గుంటూరు : నవంబర్ 27 (ఆంధ్రపత్రిక) ;** గుంటూరు పశ్చిమ నియోజకవర్గములోని 45వ డివిజన్ లో సిసి రోడ్లు మరియు డ్రైన్లు వంటి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళ మాధవి శంకుస్థాపన చేశారు. 45వ డివిజన్ లోని 3 ప్రాంతాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళ మాధవి మాట్లాడుతూ గుంటూరు నగరాన్ని మహా నగరాలకు దీటుగా దీర్చిదిద్దు తామని, గత పాలకుల అసమర్థతో నియోజకవర్గంలో అనెక్ చోట్ల యూజీడి పనులు నిలిచి పోయాయని, త్వరలోనే మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ సహకరముతో పనులను చేపడతామని ఎమ్మెల్యే గళ్ళ మాధవి హామినిచ్చారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగముగా జరుగుతున్నాయని, నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలతో పాటు, కనీస సౌకర్యాలను ఖచ్చితంగా అందిస్తామని ఎమ్మెల్యే గళ్ళ మాధవి హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి వెంకటేశ్వరావు, కొమ్మినేని కోటేశ్వరరావు, దామచర్ల శ్రీనివాస్ రావు, ముత్తునేని రాజేష్, కన్నసాని బాజి, రఫీ, సాయి, బెజవాడ కృష్ణ రెడ్డి,శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

### ప్రజాస్వామ్య మనుగడకు
## యువత ఓటే కీలకం
### - పెదకాకాని తహసీల్దార్ కృష్ణ కాంత్



**గుంటూరు : నవంబర్ 27 (ఆంధ్రపత్రిక) ;** 18 నుండి 20 సంవత్సరాల మధ్య వయసు గల యువత గత ఎన్నికల్లో 70 శాతం ఓటు హక్కును వినియోగించుకున్నారని, ఎటువంటి వారిని ఎన్నుకోవాలి ఏ విధమైన ప్రభుత్వం ఏర్పడాలి అనే అంశాలపై ప్రస్తుత యువతకు స్పష్టత ఉందని ప్రజాస్వామ్య మనుగడకు అది ఎంతో కీలకమని పెదకాకాని మండల తహసీల్దార్ కే కృష్ణకాంత్ అన్నారు. వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఏర్పాటుచేసిన స్వీప్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యి విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు కచ్చితంగా ఓటుహక్కుని నమోదు చేసుకోవాలని యువత ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక భూమిక వహిస్తారని ఆయన అన్నారు. 17 సంవత్సరాలు నిండిన వారు కూడా గత సంవత్సరం నుంచి కాబోయే ఓటర్లుగా నమోదు చేసుకోవచ్చని తదనంతరం 18 సంవత్సరాలు నిండగానే ఓటు హక్కును పొందవచ్చని ఆయన తెలిపారు. అలాగే ఎన్ఎస్ఎస్ విద్యార్థులు చుట్టుపక్కల ఇంట్లో ఓటు హక్కు లేని వారికి ఓటు హక్కుని నమోదు చేసుకునే విధంగా అవగాహన కలిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిఐటి ప్రిన్సిపాల్ డాక్టర్ వై మల్లికార్జునరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భక్త సింగ్, పెదకాకాని ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

### కార్యకర్తలకు అండాగ ఉంటాం ..బాలసాని కిరణ్ కుమార్



**ప్రత్తిపాడు నవంబర్ 27 (ఆంధ్రపత్రిక) :**ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం , మెడ వారి పాలెం గ్రామంలో ,కొద్ది రోజుల క్రితం ,ప్రమాదవశాత్తు మరణించిన వైఎస్ ఆర్ సీపీ కార్యకర్త సజ్జా . గోపి కుటుంబ సభ్యులను కలిసి , వారిని పార్మెంచి, పార్టీ తరపున నాయం చేస్తాము అని ,,వాళ్ళని అన్ని విధాలుగా అదుకొని వారికి అండగా ఉంటామని భరోసా కల్పించి,వారికి మనో ధైర్యం కలేపించేనా ప్రత్తిపాడు నియోజక వర్గ వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బలసాని కిరణ్ కుమార్...

# మృతుడి కుటుంబాన్ని ఆదుకోండి

(మొదటిపేజీ తరువాయి)

వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని, క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని ప్రభుత్వాన్ని కోరారాయన.ఫార్మా సిటీలోని ఠాగూర్ ఫార్మా కంపెనీలో విషవాయువు లీకై కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అప్రమత్తమైన తోటి కార్మికులు బాధితుల్ని అత్యవసర చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందారు. మరో ఇద్దరి పరస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.గతంలో జరిగిన ప్రమాదాల నేపథ్యంలో కఠిన చర్యలుంటాయని ఆదేశాలిచ్చినా.. కంపెనీలు నిర్లక్ష్య ధోరణిని వీడడం లేదు. ఈ ఘటనపై హోం మంత్రి అనిత, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ ఎం. దీపికతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నట్లు సమాచారం.

# సురక్షితంగా ఒడ్డుకు చేరిన మత్స్యకారులు

(మొదటిపేజీ తరువాయి)

సర్వే సెటిల్ మెంట్) శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా తెలిపారు. ఈ ఉదయం నుండి యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన చర్యలు సత్ ఫలితాలను ఇచ్చాయన్నారు. బోటులో చిక్కుకు పోయిన 9 మంది మత్స్యకారులను కాపాడి బోటును సురక్షితంగా ఒడ్డుకు చేర్చారని సిసోడియా వివరించారు. బుధవారం ఉదయం బోటు సముద్రంలో నిలిచిపోయిన విషయం కోస్ట్ గార్డ్, కృష్ణపట్నం ఓడరేవు అధికారులకు చేరగా వెంటనే అప్రమత్తమైన విపత్తుల నిర్వహణ శాఖ తదనుగుణ చర్యలకు ఉపక్రమించింది. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా వెంటనే రంగంలోకి దిగి తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, కృష్ణపట్నం మెరైన్ హెడ్ కెప్టెన్ రజత్ తో మట్లాడారు. చిక్కుకుపోయిన మత్స్యకారులను రక్షించేందుకు, ఓడరేవు ప్రాంతం నుండి లోపలకు వెళ్లేందుకు డీజీ షిప్పింగ్ అనుమతి ఆవశ్యకతను జిల్లా కలెక్టర్, సిసోడియాకు వివరించారు. డిజి షిప్పింగ్ తో మాట్లాడిన సిసోడియా అవసరమైన అనుమతులు మంజూరు చేసేలా చర్యలు తీసుకున్నారు. తుఫాను కారణంగా వాతావరణం ఇబ్బంది కరంగా ఉన్నప్పటికీ ఎంతో శ్రమ కోర్చిన అధికారులు, సిబ్బంది ఎట్టకేలకు విజయవంతంగా తాడును పడవతో అనుసంధానించి ఒడ్డుకు చేర్చగలిగారు. సచివాలయం నుండి విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, అటు జిల్లా కలెక్టర్ సంయిక్త కృషి ఫలితంగా 9 మంది ప్రాణాలను కాపాడగలిగతారు.

# తప్పకుండా వారిని శిక్షించాలి

(మొదటిపేజీ తరువాయి)

రాజు స్వాగతించారు. కస్టడీలో తనను హింసించిన వారంతా జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. సీఐడీ మాజీ చీఫ్ సునీల్‌కుమార్ విదేశాలకు పారిపోకుండా లుకౌట్ నోటీసులు ఇవ్వాలన్నారు.రఘురామకృష్ణ రాజును కస్టడీలో వేధించిన కేసులో విజయపాల్ మంగళవారం అరెస్టు చేహిసిన విషయం తెలిసిందే. మరోవైపు ఆయన బెయిల్ పిటిషన్‌ను ఇటీవల సుప్రీంకోర్టు కొట్టివేసింది. మంగళవారం రాత్రి నుంచి విజయపాల్ ఒంగోలు తాలుకా పోలీసు స్టేషన్లో ఉన్నారు. ఆయన్ను నేడు గుంటూరు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. నగరపాలెం పోలీసు స్టేషన్‌కు ఆయనను తీసుకురానున్నారు. గుంటూరు కోర్టులో హాజరుపరిచేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# భార్గవ్‌రెడ్డికి ఎపి హైకోర్టులో ఎదురుదెబ్బ

(మొదటిపేజీ తరువాయి)

పూర్తి అయ్యాయి. ఏపీలో పోలీసులు రూలింగ్ పార్టీ ఒత్తిడికి ప్రభావితం అవుతున్నారని కోర్టుకు తెలిపిన పిటిషనర్... వెంటాడి వరుసగా అక్రమ కేసులను పెట్టే ఇబ్బంది పెడుతున్నట్టు తెలిపారు. ఒక పోస్ట్ పెడితే శ్రీకాకుళం నుంచి కుప్పం వరకు రాష్ట్రమంతా కేసులు పెడుతున్నారన్న పీటిషనర్.... వందల సంఖ్యలో కేసులు పెట్టడం వల్ల అనేక మంది ఇబ్బందులు పెడుతున్నారన్నారు. సుప్రీం కోర్టు మార్గదర్శకాలు కూడా పక్కన పెడుతున్నారని కోర్టు దృష్టికి తెచ్చిన పిటిషనర్... ప్రస్తుతం 9 కేసులు ఉంటే అవి 90కి మించి పెరిగేలా కేసులు నమోదు. ప్రక్రియ ఉందని కోర్టుకు తెలిపారు పిటిషనర్. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ హక్కులను కూడా కాలరాసి అక్రమ కేసులు పెట్టారని వివరించారు పిటిషనర్.... కేసుల నమోదులో ప్రాథమికంగా స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని ప్రభుత్వం వెల్లడించింది. ఆధారాలు సేకరించి కేసులు నమోదు చేస్మనిస్ అసభ్య పోస్టులు పెట్టిన వారు ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగా కూడా కేసులు నమోదు చేసినట్టు తెలిపింది ప్రభుత్వం. ఇక ఇలాంటి అన్ని కేసుల పిటిషన్లు ఈ నెల 29 విచారణ చేస్తామని వాయిదా వేసింది ఏపీ హైకోర్టు.

# డీఎస్సీ అభ్యర్థులు శుభవార్త

**అమరావతి, నవంబరు 27 (ఆంధ్రపత్రిక):** మెగా డీఎస్సీ కోసం అభ్యర్థులు కళ్లలో వత్తులు వేసుకొని మరీ ఎదురు చూస్తున్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ ఎప్పుడు వస్తోందా అని వెయిట్ చేస్తున్నారు. క్యాండెట్స్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక అప్‌డేట్ ఇచ్చింది. బుధవారం మెగా డీఎస్సీకి సంబంధించిన సిలబస్ నోటిఫికేషన్ ఇస్తామని ప్రకటన చేసింది. ఉద్యోగం కోసం చదివేందుకు మరింత సమయం దొరికిందని అభ్యర్థులు తెగ సంబర పడుతున్నారు.

# ఎపి గవర్నర్‌ను కలిసిన వైఎస్ షర్మిల

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. ఈ డీల్ ను రద్దు చేయాలని గవర్నర్‌ను షర్మిలా అడిగారు. వెంటనే దర్యాప్తు జరిపించాలని గవర్నర్‌ను షర్మిలా కోరారు.ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు భారం..లాభం అధానికి వస్తుంది. అదానీకి లాభం కోసమే ఈ డీల్ గత ప్రభుత్వంతో కుదుర్చుకున్నారు.ఈ డీల్ కోసం ఆంధ్ర రాష్ట్ర ప్రజలను తాకట్టు పెట్టారు.రాబోయే 25 ఏళ్లు ఈ డీల్ అంటే వచ్చే తరాన్ని కూడా తాకట్టు పెట్టినట్లే అవుతుంది.ప్రజలకు నష్టం వచ్చినా పర్వాలేదు..కానీ అదానీ కి లాభం కావాలి అని అన్నారు.ఇదే సెకి తో గుజరాత్ 1.99 పైసలకు ఒప్పందం చేసుకుంది.కానీ ఆంధ్ర రాష్ట్రం మాత్రం 2.49 పైసలు చేసుకుంది.మొత్తంగా యూనిట్ కి 5 రూపాయలు పడుతుందిఈ డీల్ వల్ల లక్షల కోట్ల భారం పడుతుంది.ఇలాంటి ముడుపుల డీల్స్ వల్ల ప్రజలపై విద్యుత్ భారం పడుతుంది.ఇప్పటికే 17 వేల కోట్ల సర్దుబాటు చార్జీలు ఇంత జరిగినా రాష్ట్రం కానీ,కేంద్రం కానీ ఒక్క విచారణ కమిషన్ కూడా వేయలేదు. ఇదెక్కడి న్యాయం అని వైఎస్ షర్మిలా గవర్నర్‌ను అడుగారు.

# మోదీ నిర్ణయమే ఫైనల్

(మొదటిపేజీ తరువాయి)

షిండే కీలక వ్యాఖ్యలు చేశారు.ఆయన తనకు ఎలాంటి అసంతృప్తి లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పదవిపై ఎలాంటి నిర్ణయమైనా ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నిర్ణయమే తుది నిర్ణయమని ఆయన పేర్కొన్నారు. బుధవారం థానేలో తన నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు."పోరాటం నా రక్తంలో ఉంది,"అని ఏక్‌నాథ్ చెప్పారు. మహాయుతి గెలుపు కోసం ఆయన పలు సంవత్సరాల పాటు కార్యకర్తగా పనిచేసినట్లు పేర్కొన్నారు."నేను ఒక కార్యకర్తగా పని చేసి ఒక కార్యకర్తలా చెప్పులు అరిగేలా తిరిగానని పేర్కొన్నారు"అని తెలిపారు. పార్టీకి వచ్చిన విజయం గురించి, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు మహావికాస్ అఘాడీ కూటమిని తిరస్కరించిన విషయం మీద శింధే వ్యాఖ్యానించారు. "మా దృష్టిలో ముఖ్యమంత్రి అంటే ప్రజలతో నేరుగా సంబంధం ఉన్న వ్యక్తి," అని ఆయన చెప్పారు. తాను ఎప్పటికీ అధికారికంగా ఒక ముఖ్యమంత్రిగా ప్రవర్తించలేదని, ఒక సాధారణ వ్యక్తిగా ప్రజల మధ్య తిరిగానని చెప్పారు. ఆయన ఒక రైతు కుటుంబం నుండి వచ్చారని, పేదల కష్టాలను బాగా అర్థం చేసుకునే వ్యక్తిగా ఉన్నారని వెల్లడించారు. "జీవితంలో ఎన్నో అడ్డంకులు చూశాను," అని ఆయన తెలిపారు. మహారాష్ట్ర అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని, బాల్ థాక్రే ఆశయాలను కొనసాగించగలిగే విధంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఆయనకు ప్రధాని మోదీ నుండి పూర్తిగా మద్దతు ఉందని అన్నారు."ప్రమోషన్ల కోసం అనవసరంగా వార్తల్లో ఉండాలని నాకు అభిరుచి లేదు," అని స్పష్టం చేశారు. తన సహచర మంత్రులతో కలిసి తాను 24/7 పనిచేశామని, ఇకపై ముఖ్యమంత్రిగా ఎవరు నియమించబడతారో బీజేపీ హైకమాండ్‌నే నిర్ణయించాల్సి ఉందని చెప్పారు."ముఖ్యమంత్రి పదవిపై మోదీ,అమిత్ షా వారు తీసుకునే నిర్ణయమే తుది నిర్ణయమని, ఎవరైనా నిర్ణయం తీసుకున్నా, నేను అది అంగీకరించి, వారికోసం పనిచేస్తానని" అన్నారు.

# అదానీని కాపాడుతున్న కేంద్రం

(మొదటిపేజీ తరువాయి)

ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'అదానీ విషయం బయటకు వచ్చినా.. ఆయననెందుకు అరెస్టు చేయలేదు. అదానీపై ఆరోపణలు వచ్చినా.. సహజంగానే ఈ ఆరోపణల్ని ఆయన యధావిధిగా తిరస్కరిస్తారు. ఈ విషయంలో అదానీని అరెస్టు చేయమని మేము డిమాండ్ చేస్తున్నాం' అని ఆయన అన్నారు. కాగా, 'చిన్న చిన్న ఆరోపణలకే ప్రజల్ని అరెస్టు చేస్తున్నారు. అదే జెంటిల్మెన్ అయిన గౌతమ్ అదానీ వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు వచ్చిన వ్యక్తిని అరెస్టు చేయరా? జైల్లో ఉండాల్సిన అదానీని కేంద్ర ప్రభుత్వం కాపాడుతోంది' అని రాహుల్ ఆరోపించారు.

# ప్రభుత్వ ఏర్పాటులో మహాయుతి విఫలం: సంజయ్ రౌత్

**న్యూఢిల్లీ,నవంబరు 27 :** మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరన్నది ఇంకా తేలలేదు. నాలుగు రోజులుగా ఈ అంశంపై తీవ్రంగా చర్చ నడుస్తోంది. గత శాసనసభ గడువు మంగళవారంతో ముగిసినప్పటికీ కొత్త ప్రభుత్వ ఏర్పాటుపై మహారాష్ట్రలో ఇంకా స్పష్టత రాలేదు. ముఖ్యమంత్రిగా ఎవరు బాధ్యతలు చేపట్టాలన్నదానిపై సందిగ్ధత కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో శివసేన (యూటీబీ) నేత సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత అసెంబ్లీ గడువు ముగిసినప్పటికీ ప్రభుత్వ ఏర్పాటులో మహాయుతి కూటమి విఫలమైందని విమర్శించారు. ఈ మేరకు రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను అమలు చేయాలన్నారు. 'అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమికి భారీ మెజారిటీ వచ్చింది. నవంబర్ 26వ తేదీతో శాసనసభ పదవీకాలం కూడా ముగిసింది.

# లోక్‌సభలో విపక్షాల గందరగోళం

(మొదటిపేజీ తరువాయి)

గందరగోళం కొనసాగడంతో రోజంతా వాయిదా పడింది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ అదానీని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. "చిన్నారోపణలతో ప్రజలను అరెస్టు చేసే కేంద్రం, ఇంత పెద్ద ఆరోపణల విషయంలో ఎందుకు నిశ్శబ్దంగా ఉంది?" అని ప్రశ్నించారు.అదానీ ఈ ఆరోపణలను అంగీకరిస్తాడని ప్రభుత్వం నమ్ముతుందా అని ఆయన సూటిగా ప్రశ్నించారు.లంచాల ఆరోపణలపై ప్రభుత్వం ఎలా స్పదిస్తుందో అని ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.ఇక బీజేపీ ఎంపీ మహేష్ జెఠ్మలానీ మాత్రం ఈ వ్యవహారంపై కాంగ్రెస్‌ను విమర్శించారు.రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ఈ అంశాన్ని పెద్దది చేస్తోందని పేర్కొన్నారు. "భారత గ్రోత్ స్టోరీని అడ్డుకోవడమే యూఎస్ ఆరోపణల ఉద్దేశం," అని ఆయన అన్నారు. అదానీ గ్రూప్ కాంట్రాక్టులు పొందడంలో భారత శత్రు దేశాలను కూడా దాటగలిగిందని అభిప్రాయపడ్డారు. మరోవైపు ఏపీలో సోషల్ మీడియా పోస్టులపై ప్రకంపనలు కొనసాగుతున్నాయి. సోషల్ మీడియాలో కించపర్చేలా పోస్టులు పెట్టారంటూ ఇప్పటికే అనేక మందిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సోషల్ మీడియాలో విపరీత ధోరణులు కనిపిస్తున్నాయని.. నాయకులను, మహిళలను కించపరుస్తూ పోస్టులు పెడుతున్నారని సీఎం చంద్రబాబు నాయుడు సైతం పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టే వాళ్లను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. సోషల్ మీడియాలో మహిళలను వేధిస్తున్న వారిని ఎలా నియంత్రించాలనే అంశంపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇలా సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. దేశవ్యాప్తంగా ఇదేరకమైన వ్యతిరేకత, ఆగ్రహం వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో.. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టుల వ్యవహారంపై కేంద్రం ప్రభుత్వం లోక్‌సభ వేదికగా కీలక ప్రకటన చేసింది.. అలాంటి వాళ్ల సంగతి చూస్తామంటూ పేర్కొంది. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై సీరియస్ అయిన కేంద్రం.. అసభ్య కంటెంట్ నియంత్రించడానికి కఠిన చట్టం తెస్తామని కేంద్రం తెలిపింది. సోషల్ మీడియాలో అసభ్యకరమైన కంటెంట్‌ను తనిఖీ చేసేలా చట్టాలను రూపొందించాల్సిన అవసరం ఉందని కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ అంశంపై స్టాండింగ్ కమిటీ దృష్టిపెడుతుందని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. మనకు, విదేశాలకు సంస్కృతుల్లో చాలా తేడా ఉందని చెప్పారు..

సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై.. ప్రశ్నోత్తరాల్లో ఎంపీ అరుణ్ గోవిల్ ప్రశ్నకు అశ్వినీ వైష్ణవ్ ఈ విధంగా జవాబు చెప్పారు. దినపత్రికలు, మీడియా సంస్థల్లో ఎడిటోరియల్ కంటెంట్‌ను తనిఖీ చేయడానికి ప్రత్యే కంగా ఎడిటోరియల్ వ్యవస్థ ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశా రు. ఏవైనా తప్పులు దొర్లితే దాన్ని సరి చేస్తారని.. సోషల్ మీడి యాలో మాత్రం అలాంటి వ్యవస్థ ఏదీ లేదంటూ తెలిపారు. యూ జర్లు మీడియాకు మించి స్వేచ్ఛగా వ్యవహరిస్తోన్నారని, ఫలితంగా అనేక రకాల అసభ్యకరమైన కంటెంట్ పోస్ట్ అవుతోందని తెలిపారు. ఈ సమస్యను పార్లమెంటు స్టాండింగ్ కమిటీ టేకప్ చేస్తుందని.. కఠినమైన చట్టాలను రూపొందించాలని తాను కోరుకుంటున్నానని అశ్విని వైష్ణవ్ తెలిపారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో అసభ్యకరమైన కంటెంట్‌ను అరికట్టడానికి ప్రస్తుత చట్టాలను మరింత కఠినతరం చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ నొక్కిచెప్పారు.

# ప్రాతః కాలం పరమేశ్వరుని అభిషేకం

## శివనామ స్మరణతో మారుమోగింది !



**హైదరాబాద్,నవంబరు 27 (ఆంధ్రపత్రిక):** శివనామ స్మరణతో భారీగా తరలివచ్చిన భక్తులు పరమేశ్వరునికి నీరాజనాలు సమర్పించారు. బుధవారం ఉదయం 5 గంటలకు జరిగిన రుద్రాభిషేకంలో పలువురు పాల్గొన్నారు. పండితులు వాసుదేవాచార్యులు, గోవర్ధన శాస్త్రి, మహేష్ తదితరులు వేదమంత్రాలు , నమకం చమకంతో స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. మహిళలు హారతులు సేవ నిర్వహించారు. కార్తీక మాసం ముగింపు దశకు చేరుకుంది. దీనితో భక్తులు దీపదానం, సాలగ్రామ దానం, స్వయం పాక దానాలు సమర్పిస్తూ ముక్తి పొందాలని పూజలు నిర్వహిస్తున్నారు. ఇలా వుండగా ఈరోజు స్వామి అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. రిటైర్డ్ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ గూడూరి



వెంకట సత్యనరాయణ మూర్తి, శ్రీమతి విశ్వభారతి దంపతులు "ఆకాశ దీపం ప్రజ్వలన" చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్ శర్మ, పండితులు శ్రీ గోవిందరాజుల వాసుదేవాచార్యులు, మహేష్, శ్రీ శంకర మల్లిఖార్జున శర్మ , శ్రీమతి లక్ష్మీ శ్యామల , వాకాడ రామ్ కుమార్, అరుణ, సూర్య నారాయణ, సత్యనారాయణ, గాయని శ్రీమతి గాదిరాజు శుభాషిణి , గుత్తికొండ లక్ష్మి, పుష్ప పాల్గొన్నారు.

## శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఘనంగా కార్తీక వనభోజనాలు





**తిరుపతి, నవంబర్ 27 (ఆంధ్రపత్రిక):** శ్రీనివాస మంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో బుధవారం కార్తీక వనభోజనాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఇందులో భాగంగా ఉదయం 10 నుండి 11 గంటల వరకు ఆలయంలోని కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంలతో అభిషేకం, అనంతరం ఆస్థానం నిర్వహించారు.ఈ సందర్భంగా టిటిడి ఏర్పాటు చేసిన వన భోజనంలో వివిధ రకాల రుచికరమైన వంటకాలను భక్తులకు వడ్డించారు. శ్రీవారి వనభోజనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరిండెంట్ శ్రీ ముని బాలకుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు కిరణ్ కుమార్ రెడ్డి, ధనశేఖర్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# ధాన్యం కొన్న 48 గంటల్లో రైతులకు డబ్బులు

## మంత్రి కొలుసు పార్థసారధి



**నూజివీడు నవంబర్ 27 (ఆంధ్రపత్రిక):** చాట్రాయి మండలం పోలవరం గ్రామంలో రైతుల ధాన్యం కల్లాల్లోకి వెళ్లి రైతుల కష్ట నష్టాలు తెలుసుకొన్న తధనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు చిత్రపటానికి ధన్యాభిషేకం చేసిన మంత్రి కొలుసు పార్థసారధిమంత్రి మాట్లాడుతూ రైతుల నుండి ప్రతీ ఒక్కధాన్యం గింజ కొనుగోలు చేస్తాము అన్నారు తేమచేతము తక్కువచూపి మద్దతు ధర 17వందలు కంటే తక్కువ ధర రైతులకు చెల్లిస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి అన్నారు. రైతులతో మాట్లాడగా దళారులు తేమ శాతం ఎక్కువచూపి ధర తక్కువ ఇస్తున్నారని తెలియజేయగా తక్షణమే మంత్రి జాయింట్ కలెక్టర్ తో మాట్లాడి ధాన్యం కొనుగోలులో అవకత వకలు జరగకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు మద్దతు ధర వచ్చేలా పలు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.రైతుల నుండి ధాన్యం కొన్న 48 గంటల్లో నగదు జమ చేస్తున్న ప్రభుత్వం మాది మంత్రి అన్నారు కొంత మంది రైతులు ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే తమకు డబ్బులు బ్యాంకులో జమ అయ్యాయని తమ హర్షాన్ని ఆనందాన్ని వ్యక్తం చేశారు రైతులు కొంత మంది తమ పొలానికి సంబంధించి పాస్ బాక్స్ రోడ్లు పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకొని రాగా తక్షణమే తహాశీల్దార్ మరియు జాయింట్ కలెక్టర్ కు తక్షణమే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించిన మంత్రి దళారులకు అవకాశం లేకుండా ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొను గోలు చేయాలని అగ్రికల్చర్ అధికారులకు ఆదేశించిన మంత్రి ధాన్యానికి తక్కువ ధర చెల్లిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకొని రావాలనే మంత్రి అన్నారు ధాన్యం తేమ శాతం అధికారులు దగ్గరుండి పరిశీలించాలని ఆదేశించిన మంత్రి ఈ కార్యక్రమంలో రైతులు నాయకులు అగ్రికల్చర్ అధికారులు తహాశీల్ధార్ తదితరులు పాల్గొన్నారు

# మోదీతో డిప్యూటీ సీఎం పవన్ సమావేశం

(మొదటిపేజీ తరువాయి)

చర్చించారు. ఇటీవలే వచ్చిన ఎన్నికల ఫలితాలతో పాటు ఏపీ రాజకీయాలపై వీరద్దరి భేటీలో చర్చకు వచ్చినట్లు తెలిసింది. మరోవైపు ఏపీకి కేంద్రం చేస్తున్న సాయానికి పవన్ కృతజ్ఞతలు తెలిపారు.డిప్యూటీ సీఎం హోదాలో పవన్ ఢిల్లీకి వెళ్లడం ఇది రెండోసారి. కొన్ని రోజుల క్రితం ఆయన ఢిల్లీకి వెళ్లినప్పుడు కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిశారు. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత.. తొలిసారి ఢిల్లీలో ప్రధానితో పవన్ భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇక ప్రస్తుత పర్యటనలో వరుసగా పలువురు కేంద్రమంత్రులను కలిశారు. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌తో కూడా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు.ఎర్రచందనం అమ్మకాలు, ఎగుమతుల ప్రక్రియను సింగల్ విండో విధానానికి మార్చాలని విజ్ఞప్తి చేశారు. ఏపీకి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.ఢిల్లీ పర్యటనలో భాగంగా పవన్ కల్యాణ్ ను పలువురు ఎంపీలు కలిశారు. ఏపీ నుంచి బీజేపీ ఎంపీగా ఉన్న పురందేశ్వరితో కాసేపు మాట్లాడారు.పలు రాష్ట్రాల ఎంపీలతో కూడా పవన్ కల్యాణ్ కాసేపు ముచ్చటించారు.

# విమానాలకు బాంబు బెదిరింపులు..

(మొదటిపేజీ తరువాయి)

మురళీధర్ మోహోల్ మాట్లాడుతూ 2024లో ఇప్పటివరకు భారత విమానయాన సంస్థలకు 994 బూటకపు బాంబు బెదిరింపులు వచ్చినట్లు వెల్లడించారు. 2022 నుంచి 2024 నవంబర్ 13 వరకు మొత్తం 1,143 బెదిరింపులు నమోదయ్యాయని వెల్లడించారు. ఇటువంటి బెదిరింపులు క్రమంగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే బెదిరింపులకు పాల్పడుతున్న వారి లొకేషన్ గురించి సరైన సమాచారం తెలియక పోవడంతో దర్యాప్తు ఆలస్యమవుతోందని అన్నారు. ఇటువంటి చర్యలను కట్టడి చేయడానికి పౌర విమానయాన భద్రత మండలి, ఏవియేషన్ సెక్యూరిటీ రెగ్యులేటర్ కృషి చేస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. ఇందులో భాగంగా విమానాశ్రయాలకు వచ్చే బెదిరింపులపై దర్యాప్తు చేయడం కోసం బాంబు థ్రెట్ అసెస్మెంట్ కమిటీ ని ఏర్పాటు చేశామన్నారు.ఇటీవల భారత్కు చెందిన విస్తారా, ఎయిరిండియా, ఇండిగో, ఆకాశ ఎయిర్, స్పైసెట్, స్టార్‌ఎయిర్, అలయన్స్ ఎయిర్ సహా వివిధ భారతీయ విమానయాన సంస్థలకు వరుసగా బూటకపు బాంబు బెదిరింపులు రావడంతో ప్రయాణికులు, ఎయిర్లైన్స్ సిబ్బంది తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. దీంతో పలు సామాజిక మాధ్యమ వేదికలకు కేంద్ర ఐటీ మంత్రిత్వశాఖ మార్గదర్శకాలను జారీ చేసింది. బూటకపు బెదిరింపులకు పాల్పడిన పలువురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు.

# రంగంలోకి 'ఈగల్'

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటైన మంత్రుల ఉపసంఘం మూడో సమావేశం సచివాలయంలో జరిగింది. ఈ భేటీకి హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి ఆదేశానుసారం ఏపీ యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ ను ఈగల్ గా మారుస్తూ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. టాస్క్ ఫోర్స్ విధివిధానాలపై సుదీర్ఘంగా చర్చించారు. సభ్యులు పలు ప్రతిపాదనలు చేశారు.

**గంజాయి సాగు కట్టడికి టెక్నాలజీ వినియోగించుకోవాలి**

ఈ సందర్భంగా విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ పలు ప్రతిపాదనలు చేశారు. రాష్ట్రంలో గంజాయి సాగు కట్టడికి పంట సాగును గుర్తించేలా అధునాతన టెక్నాలజీ వినియోగించాలని అన్నారు. గంజాయి సాగు ధ్వంసానికి డ్రోన్లను వినియోగించాలని ఆదేశాలు జారీ చేసారు.

**పాఠశాలలు, కాలేజీలు, యూనివర్సిటీలు, గ్రామ, వార్డు సచివాలయాల్లో ఈగల్ కమిటీలు ఏర్పాటు**

గంజాయి, డ్రగ్స్ నియంత్రణతో పాటు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించేందుకు రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు, కాలేజీలు, యూనివర్సిటీలు, గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో 10 మందితో ఈగల్ కమిటీలు ఏర్పాటుచేయాలి. కమ్యూనిటీ పోలిసింగ్ కూడా జరగాలి. మహిళా సంఘాలు, ఆశా వర్కర్లను కుడా భాగస్వామ్యం చేయాలి. డ్రగ్స్ దుష్పరిణామాలపై పాఠ్యాంశం రూపొందించి విద్యార్థులకు బోధించాల్సిన అవసరం ఉంది. గంజాయి కేసుల్లో ఇరుక్కున్న వారి ఫోటోలను ప్రత్యేక వెబ్ సైట్ లో, పోలీస్ స్టేషన్ లో పొందుపర్చాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

**గంజాయి, డ్రగ్స్ విక్రయించే వారి కుటుంబానికి ప్రభుత్వం అందించే సంక్షేమం కట్**

గంజాయి, డ్రగ్స్ వలన యువత భవిష్యత్తు అంధకారంలోకి వెళ్ళిపోతుంది. మాదకద్రవ్యాల కారణంగా ఎన్నో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. ఇప్పుడు కఠిన నిర్ణయాలు తీసుకోకపోతే అనేక సమస్యలు ఎదుర్కోక తప్పదని సబ్ కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. గంజాయి, డ్రగ్స్ విక్రయించే వారి కుటుంబానికి ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలు కట్ చేసే ఆలోచనను మంత్రుల ఉపసంఘం సమావేశంలో చర్చించింది. దీని వలన గంజాయి, డ్రగ్స్ ను అరికట్టే అవకాశం మెరుగుపడుతుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయాన్ని అమలు చెయ్యడానికి సాధ్యాసాధ్యాలు, ఇతర రాష్ట్రాల్లో అమలు అవుతున్న విధానాలు కూడా అధ్యయనం చెయ్యాలని అధికారులను ఆదేశించారు.

**గంజాయి దుష్పరిణామాలను పాదయాత్రలో ప్రత్యక్షంగా చూశా**

పాదయాత్ర సమయంలో గంజాయి బాధిత కుటుంబాల వేదనను ప్రత్యక్షంగా చూశా. అనేక కుటుంబాలు నన్ను కలిశాయి. గంజాయికి ఎలాగైనా ఫుల్ స్టాప్ పెట్టాలని మహిళలంతా కోరారు. వీరంతా నిరుపేద కుటుంబాలకు చెందినవారే. కాబట్టి వీటి నియంత్రణకు పోలీసులు ఫీల్డ్ లోకి అగ్రెసివ్ గా వెళ్లాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పంజాబ్ లో డ్రగ్స్ నియంత్రణకు చేపడుతున్న చర్యలపై అధ్యయనం చేయాలని, ఇన్ ఫ్లూయెన్సర్స్ తో అవగాహన కల్పించాలన్నారు. ఈగల్ టీమ్ కు న్యాయపరమైన శిక్షణ కోసం సెమినార్ నిర్వహించాలని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా మెగా ర్యాలీ నిర్వహణపైనా సమావేశంలో చర్చించారు. ఇప్పటికే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972ను సీఎం చేతులమీదుగా వర్చువల్ గా ప్రారంభించారు. ఈగల్ లోగోను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు చేపట్టబోయే కార్యక్రమాలను పోలీసు ఉన్నతాధికారులు వివరించారు. ప్రత్యామ్నాయ పంటలకు గిరిజనగంజాయి పండించకుండా అవగాహన కల్పించడం తో పాటు వారికి ప్రత్యామ్నాయం కూడా కల్పిస్తున్నాం అని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఈ సమావేశంలో పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడానికి ఉచితంగా విత్తనాలు, ఎరువులు అందించాలని నిర్ణయం తీసుకున్నట్టు ఆమె సమావేశంలో వివరించారుఈ సమావేశంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారి లోకేష్, హోంశాఖ మంత్రి వంగలపూడి అనితతో పాటు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, డీజీపీ ద్వారకా తిరుమల రావు, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఈగల్ ఆకే రవికృష్ణ, ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# దేగల ప్రభాకర్ శ్రమకు తగిన గుర్తింపు

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖామంత్రి సవిత.**
**అట్టహాసంగా దేగల అభినందన సభ పసుపు మయంగా మరిన గుంటూరు నగరం.**
**కదం తొక్కిన దేగల యూత్, అభిమానులు**
**అభినందన సభలో ప్రముఖుల సందడి!**







**గుంటూరు : నవంబర్ 27 (ఆంధ్రపత్రిక) :** పార్టీకోసం నిలిచి, అవిశ్రాంతంగా పోరాడిన దేగల ప్రభాకర్‌ను ఏపీఐడీసీ చైర్మన్‌గా నియమించి ముఖ్యమంత్రి చంద్రబాబు తగిన గౌరవాన్ని కల్పించారని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖామంత్రి సవిత కొనియాడారు. ఏపీఐడీసీ చైర్మన్‌గా నియమితుడైన సందర్భంగా బుధవారం ఆయన అభిమానులు, దేగల యూత్ సభ్యులు అట్టహాసంగా అభినందన సభ నిర్వహించారు. తొలుత నాజ్ సెంటర్ ఆంజనేయ స్వామి గుడి వద్ద నుంచి సిద్ధార్థ గార్డెన్స్ వరకూ పెద్ద సంఖ్యలో ర్యాలీ నిర్వహించారు. అక్కడ ఆయనను అభిమానులు భారీ గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితా, అతిథులుగా ఉమ్మడి గుంటూరు జిల్లా కు చెందిన పలు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు హాజరై దేగల ప్రభాకర్‌కు అభిమానులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ పార్టీ కోసం, కార్యకర్తల కోసం నిరంతరం శ్రమించిన దేగల ప్రభాకర్ కు ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి దక్కడం అభినందనీయమన్నారు.ఇది మంచి ప్రభుత్వం అనటానికి ఈ పదవి ఒక నిదర్శనమన్నారు. ఈ పదవితో ప్రభాకర్‌కు మరింత భాధ్యత పెరిగిందని చెప్పారు. గత ప్రభుత్వం అనేక కేసులు పెట్టి వేధించిన పార్టీ కోసం పని చేసిన వ్యక్తి ప్రభాకర్ అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా రాష్టంలో నూతన పరిశ్రమల స్థాపనకు తనదైన శైలిలో కృషి చేయాలన్నారు. నూతన పరిశ్రమల ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పనా జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ పార్టీకి కష్ట కాలంలో అండగా, ఆర్థికంగా చేయూతగా ప్రభాకర్ నిలబడ్డారని కొనియాడారు. నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసేదిగా పని చెయ్యాలని కోరారు. ఉన్న పరిశ్రమలను అభివృద్ధి చేయాలని సూచించారు. అనంతరం చిలకలూరిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసేవారికి ఎప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందనటానికి నిదర్శనం దేగల ప్రభాకర్‌ను చైర్మన్‌గా నియమించడమేనని అన్నారు. రానున్న రోజుల్లో ప్రభాకర్ ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. గుంటూరు తూర్పు, పశ్చిమ ఎమ్మెల్యేలు నసీర్, గల్లా మాధవి మాట్లాడుతూ గుంటూరు నగర అభివృద్ధిలో దేగల ప్రభాకర్ ముందుండాలని ఆకాంక్షించారు. ఎన్నికలో తమకు అండగా ఉంటూ గెలుపు కోసం కృషి చేసారని గుర్తుచేసుకున్నారు. .గుంటూరులో నూతన పరిశ్రమల ఏర్పాటుకు దేగల ప్రభాకర్ కృషి చేయాలన్నారు. గుంటూరు అభివృద్ధిలో ప్రభాకర్ తన మార్క్ వేసుకునేలా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం దేగల ప్రభాకర్ మాట్లాడుతూ కష్ట పడేవారికి తగిన గుర్తింపు ఉంటుంది అనటానికి నిదర్శనం తనకు ఈ పదవిని దక్కడమేనని అన్నారు. తనకు ఇలాంటి గొప్ప పదవి కేటాయించిన ముఖ్యంమత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వంలో రాష్టంలో ఉన్న పరిశ్రమలను మూసివేశారని మండిపడ్డారు. కొత్త పరిశ్రమల ఏర్పాటుకు ఎలాంటి కృషి చెయ్యలేదని దుయ్యబట్టారు. నేడున్న కూటమి ప్రభుత్వం నూతన పరిశ్రమల ఏర్పాటుకు పెద్ద ఎత్తున కృషి చేస్తోందని అన్నారు. అభివృద్ధి అంటే చంద్రబాబు. చంద్రబాబు అంటే అభివృద్ధి అని స్పష్టం చేశారు. రానున్నరోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా నూతన పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తూ, నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి, బాపట్ల ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు, మాజీ మంత్రులు మోపిదేవి వెంకటరమణ, ఆలపాటి రాజేంద్రప్రసాద్, లిడ్ కార్పొరేషన్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, ఎమ్మెల్సీ అశోక్ బాబు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, టెక్నాలజీని సంస్థ చైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ, డిప్యూటీ మేయర్ షేక్ షాజిల, టూరిజం చైర్మన్ నుకసాని బాలాజీ, కోవెలమూడి రవీంద్ర, రాష్ట్ర నాయకులూ, చిత్తబత్తిన చిట్టిబాబు, మద్దిరాల మ్యాని,కాసుకుర్తి హనుమంతరావు కనపర్తి శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్, ఆమంచి సోములు, తెలుగు యువత నాయకులు అబ్బుర మల్లి, ఉగ్గిరాల సీతారామయ్య, జనసేన నాయకులూ,బోనబోయిన శ్రీనివాస్, గాదె వెంకటేశ్వర్లు పార్వతి నాయుడు,వడ్రాణం మార్కండేయ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి దిశగా గుంటూరు తూర్పు

## - ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్



**గుంటూరు : నవంబర్ 27 (ఆంధ్రపత్రిక) ;** బుధవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 6 డివిజన్‌లో 9.95 లక్షలతో సీసీ డ్రైన్ మరియు 53 డివిజన్లో శారదా కాలనీ 22వ లైన్ నుండి 29వ లైన్ వరకు సీసీ డ్రైన్ 75.90 లక్షల తో నిర్మాణానికి గుంటూరు తూర్పు శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లో అభివృద్ధి సర్వేగంగా జరుగుతుందని గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యంతో గుంటూరు తూర్పు నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోక గుంటూరును గుంటలూరుగా నామకరణం చేసే విధంగా రోడ్లను తయారు చేశారని కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో గుంటూరు తూర్పు నియోజకవర్గం కాకుండా రాష్ట్రం సంక్షేమం అభివృద్ధి దశగా పయనిస్తుందని కొత్త పరిశ్రమలు తరలివచ్చి పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో గుంటూరు తూర్పు నియోజకవర్గం లో ఎక్కడ వర్షపు నీరు డ్రైనేజ్ నీరు అలాగే పరిస్థితి లేకుండా రోడ్లు డ్రైన్లు నిర్మించి అభివృద్ధి పథంలో నడిపించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. అలాగే ప్రజలందరూ తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత్వాన్ని తీసుకొని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కావాలని ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచేందుకు 5 లక్షల రూపాయలు సహాయాన్ని అందించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోతురాజు సమత, సజీలా, గోళ్ళ ప్రభాకర్, గుడిమెట్ల దయారత్నం,మహంకాళి నరసింహారావు, చిట్టం సింధు,ఆనంద్, కొత్తూరు వెంకట్, బాబురావు, జనసేన నాయకులు కిషోర్, తదితర నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## 7న విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఆన్‌లైన్ ఎడ్యుకేషన్

# విద్యార్థుల 2వ స్నాతకోత్సవం

## 858 మంది విద్యార్థులకు డిగ్రీలు



గుంటూరు : నవంబర్ 27 (ఆంధ్రపత్రిక) విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఆన్‌లైన్ లెర్నింగ్, ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్‌లో ఎంసీఏ, ఎంబీఏ పూర్తి చేసిన విద్యార్థులకు డిసెంబర్ 7వ తేదీ శనివారం రోజున 2వ స్నాతకోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు కలిసి స్నాతకోత్సవ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ డిసెంబర్ 7న జరిగే 2వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్‌లోని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ శ్రీక్రిష్ణ దేవ రావ్ హాజరవుతున్నారని పేర్కొన్నారు. 2వ స్నాతకోత్సవం సందర్భంగా తమ యూనివర్సిటీ 858 (ఎంబీఏ-668, ఎంసీఏ-190) మంది ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయనుందని వైస్ చాన్స్‌లర్ తెలిపారు. 7న జరిగే 2వ స్నాతకోత్సవ కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్, చాన్స్‌లర్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, అకడమిక్ కౌన్సిల్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొంటారని పేర్కొన్నారు.

# జనం లేక వెలువేల బోయిన గ్రామ సభ



**ప్రత్తిపాడు, నవంబర్ 27 (ఆంధ్రపత్రిక) ;** ప్రత్తిపాడు నియోజక వర్గం ప్రత్తిపాడు గ్రామం లో బుదవారం సాయత్రం మూడు గంటలకు గ్రామ సభ అని అందరి నీ రమ్మనారు ,,కానీ 3.45 నిమిషాలకు కూడా గ్రామ సభ నడిపే వారు లేక వచ్చిన వార్డు సభ్యులకు ఖాళీ కుర్చీలు స్వాగతం అంటూ పలకరించాయి...

# రాష్టంలో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చేనేత శాఖామంత్రి సవితకు వినతి



**మంగళగిరి, నవంబరు 25 (ఆంధ్రపత్రిక) :** రాష్టంలో చేనేత కార్మికులు, చేనేత సహకార సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేనేత శాఖ మంత్రి సవిత కు 17 డిమాండ్లతో కూడిన వినతిపత్రం బుధవారం ఆమె కార్యాలయంలో అందజేశారు. ఆయా సమస్యల పట్ల మంత్రి సవిత సానుకూలంగా స్పందించినట్లు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలమర్రి నాగేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా చేనేత కార్మికుల సమస్యలు పరిష్కారం కాక చేతినిండా పని లేక ఉపాధిని కోల్పోయిన చేనేత కార్మికులు అప్పుల ఊబిలో కూరుకుపోతూ ఆత్మహత్యలకు ఆకలి చావులకు బలవుతున్నారని నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆరు సంవత్సరాలకు పైగా చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం నుండి రావలసిన 172 కోట్ల రూపాయల బకాయిలు రాకపోవటంతో ఆయా సహకార సంఘాలు ఆర్థిక పరమైన ఇబ్బందులను ఎదుర్కొంటూ కార్మికులకు పని చూపలేని దుస్థితిలో ఉన్నాయని ఆయన అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో చేనేతకు 2 వేలకోట్ల రూపాయలు కేటాయించాలని. కడప జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్త మాదవరం గ్రామంలో పాల వెంకట సుబ్బారావు అతని భార్య పెద్దకుమార్తె లు ముగ్గురూ ఆత్మహత్యకు కారకులైన దోషులను కఠినంగా శిక్షించి కబ్జాకు గురైన 5 ఎకరాల సాగు భూమిని తిరిగి వారి చిన్న కుమార్తె అప్పగించాలని డిమాండ్ చేశారు. చేనేత సహకార సంఘాలకు తక్షణమే పాలక వర్గ ఎన్నికలు నిర్వహించి సంఘాలకు ప్రభుత్వం చెల్లించించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని, 11 రకాల చేనేత వస్త్రాల రిజర్వేషన్ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని, చేతన్న నేస్తాని రూ. 24 వేల నుంచి రూ. 36 వేలకు పెంచి మగ్గం నేసే ప్రతి ఒక్క కార్మికునితో పాటు చేనేత ఉప వృత్తుల వారికి వర్తింప చేయాలని, చేనేత కార్మికుల కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను అందించాలని, రాష్ట్రస్థాయిలో చేనేత మంత్రి నాయకత్వంలో అన్ని కార్మిక సంఘాలతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని అలాగే ప్రతి జిల్లాలను కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని కార్మిక సంఘాలతో కూడిన కమిటీలు వేసి ప్రతి మూడు నెలలకు ఒకసారి చేనేతపై రివ్యూ మీటింగ్ జరపాలని. చేనేత ఎగ్జిబిషన్లలో చేనేత వస్త్రాలు మాత్రమే విక్రయించాలని అలా చేనేత వస్త్రాలు కాక పవర్ లూము వస్త్రాలు విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కడప జిల్లా జమ్మలమడుగు మండలం మైలవరం గ్రామంలో 50 ఎకరాల భూమి హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్ పార్కు కేటాయించి కోటి రూపాయలతో చుట్టూ ప్రహరీ గోడ 10 ఏళ్ళ క్రితం నిర్మించారని కానీ నేటికీ అక్కడ ఇండస్ట్రీ ఏర్పాటు చేయలేదని తక్షణమే అక్కడ చేనేత పార్కును ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని.వెంకటగిరి వద్ద బుస పాలెం లో 60 ఎకరాలు కేటాయించారని అక్కడ కూడా చేనేత పార్కును ఏర్పాటు చేసి కార్మికులకు ఉపాధి కల్పించాలని రాష్టంలోని ప్రధానచేనేత కేంద్రాలలో చేనేత పార్కులు ఏర్పాటు చేయాలని.అలాగే చేనేతపై కేంద్ర ప్రభుత్వం విదించిన జిఎస్టీని రద్దు చేయాలని, ఆదరణ పథకాన్ని పునరుద్ధరించి వృత్తి పరికరాలను సబ్సిడీ పై అందించాలని, చేనేత ఉత్పత్తులకు ప్రభుత్వమే మార్కెటింగ్ సౌకర్యం కల్పించి కార్మికులకు ప్రత్యేక బ్యాంకును ఏర్పాటు చేసిన సబ్సిడితో కూడిన రుణాలను మంజూరు చేయాలని తదితర డిమాండ్లపై చేనేత మంత్రి సవిత సానుకూలంగా స్పందించి నట్లు నాగేశ్వరరావు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో సహయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, మంగళగిరి మున్సిపల్ మాజీవైస్ చైర్మన్ నందం బ్రహ్మేశ్వరరావు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి బత్తూరి మోహన రావు. మంగళగిరి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దొడ్డి ఈశ్వరరావులు తదితరులు ఉన్నారు.

# మక్కెనవారిపాలెం గ్రామంలో చేపల చెరువు వేలం పాట



**సంతమాగులూరు నవంబర్ 27 (ఆంధ్రపత్రిక) :** 1,45 వేలు ధర పలికిన చెరువు వేలం పాట. మండలంలోని మక్కన వారి పాలెం గ్రామంలో 2024- 25, 2025 -26 సంవత్సరానికి సంబంధించి చేపల చెరువు వేల పాటను బుధ వారం గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో ఈవోపీఆర్డి శివకృష్ణ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ప్రభుత్వ పాటగా లక్ష 39,000 నుంచి ప్రారంభం కాక పాటల ముగ్గురు పాల్గొనగా మక్కెన వారి పాలెం గ్రామానికి చెందిన నాగుపోతు కొండలు 1,45,000-/ రూ పాడి కైవసం చేసుకున్నారు. సుమారు ఈ చెరువు 8 ఎకరాల 83 సెంట్లు విస్తీర్ణంలో ఉందని కార్యదర్శి నాగార్జున తెలిపారు.

# ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ



**బల్లికురవ నవంబర్ 27 (ఆంధ్రపత్రిక) ;** బల్లికురవ మండలంలోని అన్ని గ్రామ సచివాలయ పరిధిలో ఈ నెల 30వ తేదీన సామాజిక పింఛన్లు పంపిణీ చేసినట్లు బల్లికురవ మండల ఎంపీడీవో కుసుమకుమారి బుధవారం తెలిపారు. వచ్చే నెల ఒకటో తారీఖున ఆదివారం కావడంతో ప్రభుత్వం ఒకరోజు ముందు గానే 30వ తేదీన పంపిణీ చేస్తామని చెప్పారు. కావున ఈ విషయాన్ని ప్రతి ఒక్క పింఛన్దారుడు గమనించాలని కుసుమకుమారి కోరారు.

# శ్రీరామ్ ఏజెన్సీ దుకాణంలో 15 లక్షల చోరి



**అద్దంకి నవంబరు27 (ఆంధ్రపత్రిక) :** శ్రీరామ్ మోటారు దుకాణంలో 15 లక్షలు 35 వేల రూపాయలను సోమవారం రాత్రి గుర్తుతెలియని దొంగలు దొంగలించారని పట్టణ సీఐ పీ కృష్ణయ్య తెలిపారు సీఐ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని పోతురాజు గండి వద్ద గల శ్రీరామ్ మిల్క్ డైరీ శ్రీరామ్ ఏజెన్సీ మోటార్ల దుకాణమును మేడం రాంగోపాల్ రెడ్డి నడుపు చున్నారని సోమవారం ఉదయం ముండ్లమూరు నుండి పాలు బిల్లు నిమిత్తం 20 లక్షల రూపాయలను తీసుకొని పట్టణంలోని శ్రీరామ్ దుకాణానికి తీసుకురావడం జరిగినదని అందులో రెండు లక్షల 59 వేల రూపాయలను రమేష్ అనే వ్యక్తికి అశోక్ అనే వ్యక్తికి రెండు లక్షల 95 వేల రూపాయలను ఇవ్వడం జరిగిందని మిగిలిన 15 లక్షల 35 వేల రూపాయలను దుకాణంలోని సొరుగునందు ఉంచామని దుకాణం యజమాని రాంగోపాల్ రెడ్డి తెలిపారు అన్నారు మరుసటి రోజు ఉదయం దుకాణం తెరిచి లోనకి వెళ్లి చూడగా సొరుగును పగలగొట్టి ఉన్నట్లు పైరేకులను పగలగొట్టి లోనకి వచ్చి సోరుగులో ఉన్న 15 లక్షల ముప్పై వేల రూపాయలను ఎవరో గుర్తుతెలియని దొంగలు దొంగలించారని ఫిర్యాదు చేశారన్నారు అన్నారు రద్దీగా ఉండే ప్రాంతంలో దొంగతనం జరగడంపై స్థానికులు నివ్వెర పోతున్నారు మంగళవారం బాపట్ల నుండి వేలిముద్ర నిపుణులను డాగ్ స్క్వాడ్ బృందాన్ని వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలన చేశారు చీరాల డి.ఎస్.పి మహమ్మద్ మోయిన్ పరిశీలించారు వీరి వెంట సిఐ కృష్ణయ్య ఎస్ ఐ ఖాదర్ భాష డాగ్ స్క్వాడ్ బృందం ఉన్నారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని త్వరలో వారిని పట్టుకుంటామని సిఐ పి కృష్ణయ్య తెలిపారు

# భూసార పరీక్ష మేరకు ఎరువులు వాడాలి

## ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ బాల మురళీధర్ నాయక్



**అద్దంకి నవంబరు 27 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రంలో సాగు చేస్తున్న వ్యవసాయ భూములలో భాస్వరం పొటాషియం పోషకాలు కొద్దిగా ఎక్కువగానే ఉన్నాయి భూసార పరీక్షల పత్రాలలో సిఫార్సు చేసిన మోతాదులో ఎరువులు వాడటం వలన పంట పెట్టుబడి ఎక్కువగా కాకుండా ఉంటుంది రైతులు కాంప్లెక్స్ ఎరువులు తగ్గించి సూటీ ఎరువులు వాడకం ద్వారా ఖర్చు తగ్గించుకోవచ్చు అప్పుడు భూసారం పెంచుకొనుటకు రసాయన ఎరువులు తగ్గించుకొని పచ్చి రొట్టె ఎరువులు పశువుల ఎరువులు వాడుకుంటే నేల ఆరోగ్యం మెరుగుపడటం సేంద్రియ గర్భము పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని బాపట్ల ఏరువాక కేంద్రం కో- ఆర్డినేటర్ డాక్టర్ ఆర్ బాల మురళి నాయక్ తెలియజేశారు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ బాపట్ల ఏరియా కో-ఆర్డినేటర్ ఎం శ్రీలత అధ్యక్షతన మండలంలోని ఎస్సీ, ఎస్టి రైతులకు నిర్వహించిన భూసార పరీక్షల ఫలితాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడినారు ఈకార్యక్రమంలో ఏరువాక కేంద్రం సైంటిస్ట్ డాక్టర్ ఎం. ఉష మాట్లాడుతూ భూసార పరీక్షల సిఫార్సు చేసిన దానికంటే ఎరువులు మోతాదు మించి ఎరువులు వాడటం ద్వారా పంట బాగా ఎదిగి పురుగు తెగుళ్లు ఎక్కువ వచ్చే అవకాశం ఉంటుంది ఇటువంటి పరిస్థితులలో కాండం తొలిచే పురుగు ఆకు ముడత పాము పొడ తెగులు వచ్చే అవకాశం ఉంటుంది తద్వారా శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు ఇచ్చే సలహాలు మేరకు రసాయన రసాయన ఎరువులు వినియోగం మందులు వినియోగం చేయాలి ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిబిఆర్సి రీజనల్ కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ రైతులు చావు చేస్తున్న పైర్లకు ముందస్తుగా చేసిన భూసార పరీక్షల మేరకు అవసరమైన ఎరువులువాడాలి ఎరువులు కావలసినవారు గ్రామ రైతు సేవ కేంద్రాలలో వినియోగించుకొని ఎరువులు విత్తనాలు పొందాలని ఆయన తెలియజేశారు ఈకార్యక్రమంలో భూసార పరీక్షలు చేయించుకున్న రైతులకు సర్టిఫికెట్స్ బహుకరణ చేయడం జరిగినది

## మండలంలో హైందవ శంఖారావనికి

# సన్నాహ సమావేశలు



**బంటుమిల్లి, నవంబర్27 (ఆంధ్రపత్రిక) ;** బంటుమిల్లి మండల పరిధిలోని అర్తమూరు, కంచడం, బర్రిపాడుగ్రామాలలో బుధవారం నాడు హైందవ శంఖారావం బహిరంగ సభకు సన్నాహ సమావేశాలను వి హెచ్ పి, సేవా భారతి ప్రతినిధులతో గ్రామాలలోని హిందూ బంధువులతొ నిర్వహించడం జరిగింది. దేశ స్వాతంత్రాన్ని పొంది 77 సంవత్సరాలు పూర్తయిన హిందువులకు మాత్రం తమ దేవాలయాలు తాము నిర్వహించినే స్వతంత్రత నేటికీ రాలేదని, హిందూ దేవాలయాలను ప్రభుత్వ నియంత్రణ నుండి విముక్తి చేసి స్వయం ప్రతిపత్తి కలిగిన ఒక ఉత్తమ ధార్మిక వ్యవస్థకు అప్పగిస్తూ వెంటనే చట్ట సవరణ చేయాలని విశ్వహిందూ పరిషత్ ఒక జాతియోధ్యమానికి శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా సెప్టెంబర్ 30వ తేదీన దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కలిగిస్తూ చట్ట సవరణ చేయాలని కోరుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల గవర్నర్లకు మెమొరండం సమర్పించిన విహెచ్పి ప్రతినిధులు. విజయవాడలో జనవరి 5వ తేదీన జరిగే హైందవ శంఖారావం భారీ బహిరంగ సభకు లక్షలాదిగా హిందూ బంధువులు పాల్గొనాలని వి హెచ్ పి, సేవా భారతి ప్రతినిధులు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వి హెచ్ పి మరియు సేవ భారతి ప్రతినిధులు నాగబాబు వెంకటరత్నం గంగాధర్ రమేష్ శర్మ శ్రీరామ్మూర్తి రాంబాబు ప్రకాశరావు నందికేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న తరహా పరిశ్రమల సర్వేకు సహకరించాలి

## - ఎంపీడీవో బి సింగయ్య



**అద్దంకి, నవంబరు 27 (ఆంధ్రపత్రిక) :** చిన్న మధ్య తరగతి పరిశ్రమల యజమానులు సర్వేకి సహకరించాలని ఎంపీడీవో బి సింగయ్య కోరినా రు వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మండలంలోని అన్ని గ్రామాలలో 29 వ తేదీ నుండి సన్న చిన్న మధ్యతరహా పరిశ్రమల సర్వే సచివాలయ ఉద్యోగుల ద్వారా చేపట్టడం జరుగుతుందని ఈ సర్వే ద్వారా సదరు పరిశ్రమల ప్రస్తుత స్థితిగతులను తెలుసుకోవడం ద్వారా ఈ పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన ప్రభుత్వ విధానాల రూపకల్పన కు ఉపయోగించుకోవడం కోసం వీరికి అవసరమైన శిక్షణ ఇతర సదుపాయాల కల్పన కోసం ఈ సర్వే లో వచ్చిన వివరములను ఉపయోగించుకోవడం జరుగుతుంది కావున మండలం లోని అందరు పరిశ్రమల యజమానులు సర్వే సిబ్బంది కి సహకరించి సర్వే కు అవసరమైన సమాచారాన్ని అందించవలసినదిగా కోరుచున్నాము

# పూల సాగు రైతులకు మేలు ఉద్యానవన శాఖ అధికారి ఎస్ దీప్తి



**అద్దంకి నవంబరు27 (ఆంధ్రపత్రిక) :** పూల సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తున్నదని ఉద్యాన శాఖ అధికారిణి ఎస్ దీప్తి తెలిపారు దేనువకొండ గోపాలపురం గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో ఉద్యానశాఖ అధికారి ఎస్ దీప్తి మాట్లాడుతూ బంతి చామంతి రోజా మల్లె సంపంగి పూల సాగుకు ఎకరాకు 6400 రూపాయలు ప్రోత్సాహం అందిస్తు న్నట్లు తెలిపారు ఉద్యాన పంటలలో మల్చింగ్ పేపర్ వేసుకొనేం దుకు హెక్టారుకు 16 వేల రూపాయలు అందిస్తు న్నట్లు తెలి పారు. 5 ఎకరాలలోపు భూమి ఉన్న రైతులకు 90 శాతం రాయితీ పై బిందు సేద్య పరికరాలు రాయితీ పై అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ రబీ ఈ పంట నమోదు మొదలైందని రబీ లో సాగు చేసిన పంటలు రైతులు నమోదు చేసుకోవాలని సూచించారు కార్యక్రమంలో నాగినేని రామకృష్ణ గ్రామ వ్యవసాయ సహాయకులు వీరేశ్ అన్నాబతిన అజయ్ బాబు యర్రా నరసింహారావు మార్కెట్ కమిటీ అసిస్టెంట్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# పంటల బీమాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి




**సంతమాగులూరు నవంబర్ 27 (ఆంధ్రపత్రిక) ;** పంటల బీమాను మండలంలోని పరిధిలోని అన్ని గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఏఈవో మాధురి కోరారు. బుధవారం సంతమాగులూరు మండల కేంద్ర%శీ%లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె రైతులతో కలిసి పొలాలను పరిశీలించారు. అనంతరం రైతులకు పంట పొలాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు సూచనలను తెలియజేసి గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది ప్రసన్న, పలువురు రైతులు పాల్గొన్నారు.

# దొమ్మేటి వెంకటరెడ్డి, మహాత్మ జ్యోతిరావు పూలే ఆదర్శనీయులు

## కార్మిక శాఖా మంత్రి సుభాష్



అమలాపురం,నవంబర్ 27 (ఆంధ్రపత్రిక): ప్రముఖ సంఘ సంస్కర్తలు, దొమ్మేటి వెంకటరెడ్డి, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలను కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ బుధవారం ఆవిష్కరించారు. పి.గన్నవరం మండలం నరేంద్రపురంలోని బల్లవంతెన దగ్గర ఏర్పాటు చేసిన శెట్టి బలిజ వన సమారాధన కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. శెట్టిబలిజ జాతి కోసం అహర్నిశలు కృషి చేసిన కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి, అట్టడుగు వర్గాల స్త్రీల అభివృద్ధి, సామాజిక మార్పు కోసం పోరాటం చేసిన జ్యోతిరావు పూలే వంటి మాహనీయుల విగ్రహాలను తన చేతుల మీదుగా ఆవిష్కరించడం పూర్వ జన్మ సుకృతమన్నారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుక బడిన తమ జాతి ప్రజలును సంస్కరించి విద్యావంతులు చేయడానికి దొమ్మేటి వెంకటరెడ్డి చేసిన సేవలను మంత్రి సుభాష్ కొనియాడారు. స్వాతంత్రానికి ముందే శెట్టిబలిజ సంక్షేమ సంఘం స్థాపించి ఈ సంఘం ద్వారా పాఠ శాలలు, గ్రంథా లయాలు, వయోజన విద్య, రాత్రి పాఠశాలలు నెలకొల్పి శెట్టిబలిజ జాతి అభ్యున్నత కోసం కృషి చేశారని కీర్తించారు. స్వాతంత్ర సంగ్రామంలో శెట్టిబలిజలతో ఒక సైన్యం ఏర్పాటు చేసి స్వాతంత్ర పోరాటంలో పాల్గొనడం దేశం పట్ల దొమ్మేటి వెంకటరెడ్డి కున్న చిత్తశుద్ధిని మంత్రి సుభాష్ చాటి చెప్పారు. జాతి ఔన్నత్యం, సమాజ శ్రేయస్సు కోసం ఎన్నో పుస్తకాలు, రచనలు చేసారని గుర్తు చేశారు. అలాగే సమాజంలో సామాజిక మార్పులు తెచ్చేందుకు మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవలు నేటి యువతకు ఆదర్శ మని మంత్రి శుభాష్ పేర్కొన్నారు. కుల వ్యవస్థ నిర్మూలనలో, మహిలోద్ధరణ, స్త్రీల విద్య కోసం 'సత్య శోదక్ సమాజ్' ను పూణే లో స్థాపించి బాలికల విద్యను ప్రోత్సహించారన్నారు. అనంతరం శెట్టి బలిజ జాతి ఐక్యత కోసం ఏర్పాటుచేసిన కార్తీక వన సమారాధనలో పాల్గొని తన సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు, పి గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ, శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, సంఘ నాయకులు చెల్లు బోయిన శ్రీనివాసరావు, దొంగ శ్రీను, కుడిపూడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత సార్వత్రిక ఎన్నికల్లో మంత్రి సుభాష్ ఎమ్మెల్యేగా గెలవాలని మొక్కుకున్న కుడుపూడి వెంకటేష్ అనే అభిమాని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి 108 కొబ్బరికాయలు కొట్టి తన మొక్కును మంత్రి సుభాష్ సమక్షంలో తీర్చుకున్నారు.

# ఎమ్మెల్యే వంశీకృష్ణకు వినతుల వెల్లువ



విశాఖపట్నం, నవంబర్ 27 (ఆంధ్రపత్రిక): దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కు, స్థానికుల నుంచి అధిక సంఖ్యలో వినతులు వచ్చాయి. స్థానిక 27 వార్డులో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ , స్థానిక జోనల్ కమిషనర్ శివ ప్రసాద్ , సిబ్బంది తో కలిసి వార్డులో వివిధ ప్రాంతాలు పర్యటించి ప్రజలును వారి సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు . ఈ క్రమంలో ముఖ్యంగా దొండపర్తిలో నెహ్రూ బజార్ శిథిలావస్థలో ఉన్నందువలన, నూతనంగా నిర్మాణం చేయాలని, శ్రీనగర్ కోపరేటివ్ కాలనీ దగ్గర రజకులకు ఇళ్ళ నిర్మాణం చేపట్టాలని , భగత్ సింగ్ నగర లో సచివాలయం ను వేరొక చోటకి తరలించి , సామాజిక భవనం ను ప్రజా ఉపయోగం మేరకు అందుబాటులో తేవాలనీ, శిథిలావస్థ లో వున్న మీ సేవా కేంద్రమును ప్రజలకు అందుబాటులో తేవాలని, వార్డ్ లో వున్న గెడ్డ లను ఆధునీకరణ చేయాలని, మండా వారి వీధిలో గల ప్రభుత్వ పాంశాలను మరమ్మతు చర్యలు చేపట్టాలని, రోడ్లు నిర్మాణం చేయాలని, డ్రైనేజీ వ్యవస్థ, సామాజిక భద్రత పెన్షన్ లు, గృహాలు నిర్మాణం , మంచినీటి కొలయిలు , కొత్త రేషన్ కార్డులు , నూతన కొళా యి కనెక్షన్లు వంటి అనేక సమస్యలు ఎమ్మెల్యే దృష్టకి వచ్చాయి. అదే విధంగా స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, వార్డులు ప్రతి పనినీ వేగవంతం గా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. వార్డులో ప్రజల ద్వారా తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వార్డు పర్యటనలో మళ్ళీ చేస్తామని, మళ్ళీ ఇవే సమస్యలు తమ దృష్టికి రాకూడదని అధికారాలు తెలిపారు .కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గొలగాని వీరరావు మాజీ కార్పొరేటర్ రాజు, స్థానిక జనసేన వార్డు అధ్యక్షుడు గుండు సురేష్ బాబు, టిడిపి అధ్యక్షులు అల్లూరి సత్యనారాయణ రెడ్డి, బిజెపి అధ్యక్షులు మహేష్ , కూటమి శ్రేణులు లక్ష్మి శివ , పి వి రమణ , స్థానిక నాయకులు, ప్రభుత్వ సిబ్బంది, జివిఎంసి సిబ్బంది జోనల్ కమిషనర్ శివ ప్రసాద్ , సౌత్ జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

# కైలాసగిరి అడ్వెంచర్ స్పోర్ట్స్ ప్రారంభం



విశాఖపట్నం, నవంబర్ 27 (ఆంధ్రపత్రిక): కైలాసగిరిపై విఎం ఆర్ డిఏ ఆధ్వర్యంలో సుమారు రూ 2 కోట్ల వ్యయంతో పర్యాటకులను ఆకర్షించే విధంగా విఎంఆర్డిఏ, శ్రీ సాయి మోక్ష షిప్పింగ్, లాజిస్టిక్స్ మధ్య ఆదాయము పంపిణీ విధానంలో నెలకొల్పిన అడ్వెంచర్ స్పోర్ట్స్ - జిప్ లైనర్ స్కై - సైక్లింగ్ లను వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న గ్లాస్ బ్రిడ్జి ఏప్రిల్ 2025 నాటికి పూర్తి చేసుకొని పర్యాటకులకు అందుబాటులోకి రానున్నదని విఎం ఆర్ డిఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ తెలిపారు. తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, మెట్రోపాలిటన్ కమీషనర్ కెఎస్ విశ్వనాథన్, జీవీఎంసీ టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు .

## బ్యాంకు ఖాతాకు ఎన్పీసీఐ లింకు తప్పనిసరి

### సర్పంచ్ పి. రామ్మూర్తి



దుంబ్రిగూడ, నవంబర్ 27 ( ఆంధ్రపత్రిక): పంచాయితీ పరిధిలో ఉన్న బ్యాంకు ఖాతాదారులు ఎన్ పి సి ఐ లింకు తప్పనిసరిగా చేయించుకోవాలని స్థానిక సర్పంచ్ పి. రామ్మూర్తి, పంచాయితీ కార్యదర్శి కె. గురుమూర్తి బుధవారం స్థానిక విలేకరులకు ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ పంచాయితీ వ్యాప్తంగా 54 మంది బ్యాంకు ఖాతాదారులు ఎన్పీసీఐ లింకు (ఆక్టివ్) ఇప్పటివరకు చేయించుకోలేదని ఆ లబ్ధిదారులు తప్పనిసరిగా యాక్టివ్ చేయించుకోవాలని కోరారు.అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, ఇతర ఇతర సంబంధమైన లావాదేవీలు లబ్ధిదారుల ఖాతాలో జమ కావాలంటే తప్పనిసరిగా ఎన్పీసీఐ లింకు చేయించుకోవాలని ఖాతాదారులకు విజ్ఞప్తి చేశారు. ఈ అవకాశం ఈనెల 30 తేదీ వరకు గడువు ఉన్నట్లు ప్రభుత్వ అధికారులు పత్రిక ప్రకటన ద్వారా తెలిపి ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపా సర్పంచ్ వి. భీమన్న, వార్డు సభ్యుడు బి. సుందర్, నేచర్ సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ జె. సింహాచలం, కస్తూరి కావ్య పాల్గొన్నారు.

# గొండుపాలెంలో రైతులకు విత్తనాలు పంపిణీ



కె.కోటపాడు,నవంబర్27(ఆంధ్రపత్రిక): మండలంలోని గొండుపాలెం రైతు సేవా కేంద్రంలో బుధవారం వేరుశనగ, పెసర, మినుములు విత్తనాలను రాయితీపై రైతులకు పంపిణీ చేశారు. గ్రామానికి సుమారుగా 60 క్వింటాళ్ల వేరుశనగ, 100 కేజీలమినుములు, 48 కేజీలు పెసర విత్తనాలకు రైతులకు రిజిస్ట్రేషన్ చేశారు.ఈ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండారు కనకమల్లేశ్వరి ప్రతినిధి బండారు లక్ష్మణరావు, ఎంపీటీసీ(మండల ప్రాదేశిక నియోజకవర్గం) సభ్యురాలు వంటాకు నారాయణమ్మ ప్రతినిధి వంటాకు కన్నంనాయుడు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ (వి.ఎ.ఎ.)సుధీర్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సినీ హీరో కంచర్ల ఉపేంద్రబాబు రూ 3 లక్షలు భూరి విరాళం



విశాఖపట్నం, నవంబర్ 27 (ఆంధ్రపత్రిక): ఎరిమేలి అయ్యప్ప అన్న సమారాధన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిత్య అన్నదాన కార్యక్రమానికి ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డా,కంచర్ల అచ్యుతరావు కుమారుడు, మిలీనియం సినీ హీరో కంచర్ల ఉపేంద్రబాబు భూరీ విరాళం అందజేశారు. అక్కయ్యపాలెం ఆంధ్రజ్యోతి ఆఫీస్ ప్రక్కన అయ్యప్ప స్వామి మాల ధారణ చేసిన స్వాములకు నిత్య అన్నదానం ఏర్పాటు చేస్తున్న విషయం పాఠకులకు విధితమే. ఎరిమేలి అయ్యప్ప అన్న సమారాధన సేవా ట్రస్ట్ సభ్యులు ఈ మేరకు ఉపేంద్రబాబును కలిసారు. ఈ సందర్భంగా కంచర్ల అచ్యుతరావు సమక్షంలో రూ 3 లక్షల చెక్ ను ఉపేంద్రబాబు ఎరిమేలి అయ్యప్ప అన్న సమారాధన ట్రస్ట్ సభ్యులకు అందజేశారు.అనంతరం ఉపేంద్రబాబు మాట్లాడుతూ, తన తండ్రి కంచర్ల అచ్యుతరావు అనుసరిస్తున్న సేవా స్ఫూర్తితో తాము ముందుకు సాగుతున్నానన్నారు. అన్ని ధానాలకన్నా అన్నదానం మిన్న అనే నినాదం కి కట్టుబడి తమ సేవలు కొనసాగుతాయన్నారు.ఇటువంటి బృహత్తరమైన ఆధ్యాత్మిక కార్యక్రమంలో తాము పలుపంచుకోనే భాగ్యం కలుగడం అదృష్టం భావిస్తున్నట్టు వెల్లడించారు. తమ ఉపకార్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇప్పటికే అనేక పీఠా లకు, ఆలయాలకు అంబలం పూజలకు, అన్నదానానికి భారీగా విరాళాలు ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ఈ ట్రస్ట్ కు 3లక్షల రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింద న్నారు. ఏరిమెలి అయ్యప్ప సేవ ట్రస్ట్ మాలధారణ చేసిన స్వాముల కోసం ప్రతీ సంవత్సరం నిత్య అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చెయ్యడం అభినందనీయమని కొనియాడారు. ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ, తండ్రికి తగ్గ తనయుడిగా ఉపేంద్రబాబు చేస్తున్న సేవలను కొనియాడారు.

# ఠాగూర్ ఫార్మా ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలి

## - సీఐటీయూ డిమాండ్






అనకాపల్లి నవంబర్ 27 (ఆంధ్రపత్రిక ): పరవాడ ఫార్మా సిటీలోని ఠాగూర్ ఫార్మా కంపెనీలో విషవాయువులు లీకైన ఘటనలో 8 మంది కార్మికులు అస్వస్థకు గురవ్వగా ఒక కార్మికుడు మృతిచెందాడు. మృతి చెందిన కార్మికుని కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలని, అస్వస్థకు గురైన వారికి మెరుగైన వైద్యం అందించాలని, ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి కంపెనీ యాజమాన్యం పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీఐటీయూ అనకాపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది.మంగళవారం రాత్రి విష రసాయన వాయువులు లీకై 9 మంది కార్మికులు అస్వస్థకు గురయ్యారు. వీరిని కిమ్స్ ఐకాన్ ఆసుపత్రికి తరలించారు. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన అభిత్ బాస్ (23) అనే కార్మికుడు చికిత్స పొందుతూ మృతి చెందగా, మరో ఇద్దరు కార్మికులు సిహెచ్.వీరశేఖర్, టి.చిన్ని కృష్ణల పరిస్థితి విషమంగా వుంది. ఈ బయటకు తెలియకుండా వుండేందుకు రహస్యంగా యాజమాన్యం వారిని తరలించింది. ఫార్మా పరిశ్రమల్లో కార్మికుల ప్రాణాలను యాజ మాన్యాలు గాలికి వదిలేస్తున్నాయని, భద్రతా ప్రమాణాలు పాటించడంలో ఫార్మా కంపెనీలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నాయనీ, కార్మికులకు పని ప్రదేశాల్లో భద్రత లేకుండా పోతుందని, కార్మికుల ప్రాణాలు పోతున్న పట్టించుకోవడంలేద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యాల పట్ల ఉదాసీనంగా వుం డడం వల్లే తరుచూ ఈ ప్రమాదాలు సంభవిస్తున్నాయ న్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు కమిటీలు వేసి చేతు లు దులుపు కుంటున్నారు .

తప్ప ఆ కమిటీలు ఇచ్చిన నివేది కలను బహిర్గతం చేసి ప్రమాదాలకు కారణమైన కంపెనీ యాజ మా న్యాలపై చట్ట పరమైన చర్యలు తీసుకోకపోవడం వలనే ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం స్పందించి ప్రమాదా లకు కారణమై న కంపెనీపై సమగ్ర విచారణ జరిపి క్రిమినల్ చర్యలు తీసుకోవాలనిసీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ శంకర్రా వు,ప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు.

# తగ్గించిన పాల రేటు పెంచాలని రైతులు డిమాండ్



అచ్యుతాపురం, నవంబర్ 27, (ఆంధ్రపత్రిక): అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం చీమలాపల్లి మరియు మడుతురు గ్రామాల్లో బుదవారం పాల రైతులు నిరసనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు పాల రైతుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కర్రి అప్పారావు, రైతు సంఘం జిల్లా నాయకులు బుద్ధ రంగారావు పాల్గొని రైతులుతో మాట్లాడుతూ విశాఖ డైరీ అర్ధాంతరంగా ఆవుపాలకు మూడు రూపాయలు రేటు తగ్గించిందని, దీనిని పెంచాలని గత నెల 29వ తేదీని డైరీ దగ్గర పెద్ద ఎత్తున ధర్నా జరిపామని, మరియు నాలుగు జిల్లాల్లో గల ఎమ్మెల్యేలకు, మంత్రులకు, జిల్లా కలెక్టర్లకు దరఖాస్తులు ఇచ్చామని, ఈ నేపథ్యంలో అసెంబ్లీలో పెద్ద చర్చ జరిగిందని, హౌస్ కమిటీ వేయడానికి ఎమ్మెల్యేల తీర్మానం చేశారని, అయినా డైరీ యాజమాన్యం తగ్గించిన పాల ధరను పెంచలేదని, దీనికి నిరసనగా రెండు డిసెంబర్ 2024న గాజువాక వద్ద విశాఖ డైరీ ముట్టడి చేయడానికి రైతులు కదలాలని, పాలు ధర పెంచుకోవడమే కాకుండా బోనస్ సాధించాలని, దాణా రేట్లు తగ్గాలని నినాదాలు చేశారు.

# స్కాటింగ్ టెస్టులో ప్రతిభ కనబరిచిన సోంపురం హై స్కూల్ విద్యార్థులు

## విద్యార్థులను అభినందించిన పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది



వేపాడ,నవంబర్,27(ఆంధ్రపత్రిక):మండలంలోని సోంపురం జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గల రుద్రమదేవి గైడ్స్ యూనిట్ విద్యార్థులు ఈనెల 23 నుండి 27 వరకు విజయనగరం ప్రాంతీయ శిక్షణ మరియు క్యాంపింగ్ కేంద్రంలో జరిగిన తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపులో పాల్గొన్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీపీఏ రాజు బుధవారం తెలి పారు.కాగా పాఠశాల స్థాయిలో ప్రవేశ, ద్వితీయ స్థాయిలను పూర్తిచేసుకుని తృతీయ సోపాన్ పరీక్షకు హాసిని, స్వరూప, మేఘన, హైందవి, తనుశ్రీ అర్హత సాధించినట్లు తెలిపారు.

ఎస్టిమేషన్, ముడులు,ప్రధమ చికిత్స, హైక్ తదితర స్కౌటింగ్ నైపుణ్యాల పరీక్షలలో అర్హత సాధించి,రాజ్య పురస్కార్ అందుకో వాలని ఆకాంక్షిం చారు. విద్యార్థులు స్కౌటింగ్ లో చేరి నైతిక విలువలు పెంపొందించుకోవాలని అలాగే ఉన్నత విద్య అవకాశాల్లో ప్రత్యేక రాయితీలు సద్వినియోగం చేసుకో వాలని కోరారు. తృతీయ సోపాన్‌కు ఎంపికైన విద్యార్థులను ఇన్చార్జి ప్రధానోపా ధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు జగన్నాథం, రవిశంకర్,గౌరీ, భవాని,మునిషా, గోవిందరావు, సన్యాసిరావు తదితర పాఠశాల సిబ్బంది అభినందించారు.

# పూర్తికావస్తున్న పల్లె పండగలో నిర్మాణం పనులు



కె.కోటపాడు,నవంబర్27(ఆంధ్రపత్రిక): మండలంలో పల్లె పండగ కార్యక్రమంలో "మహాత్మా గాంధీ" జాతీయ గ్రామీణ ఉపాధి పథకం నిధులతో చేపట్టిన నిర్మాణం పనులు ఇప్పటి వరకూ సగానికి పైగా పూర్తికాగా మిగతావి వచ్చే నెలలో పూర్తయ్యేలా ప్రగతిలో ఉన్నాయి. ఎం.జి.ఎన్.అర్.ఇ. జి.ఎస్. నిధులు సుమారు ఆరు కోట్ల 29లక్షల రూపాయల నిధులతో 11 గ్రామాల్లో 51సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణం పనులు గడచిన అక్టోబర్ మొదటి వారంలో ప్రారంభమయ్యాయి.ఇప్పటి వరకూ 27పనులు పూర్తయ్యాయి.ఈ విషయాన్ని మండల ఇంజనీరింగ్ అధికారి పి.సుమతి తెలిపారు. మిగతా 24 పనులను వచ్చే డిసెంబర్ 15వ తేదీకల్లా పూర్తి చేసేలా నిర్మాణాలు జరుగుతున్నాయని ఆమె తెలిపారు. మండలంలో పైడంపేట గ్రామం నుండి రూ.95లక్షల వ్యయంతో శరవేగంగా నిర్మాణం జరుగుతున్న బి.టి. రోడ్డు(తారు రోడ్డు)పనులను పంచాయతీ రాజ్ శాఖ క్వాలిటీ కంట్రోల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ టి.రమణ, అస్సిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.శ్రీనివాస్ తనిఖీచేసి సంతృప్తి వ్యక్తం చేశారని మండల ఇంజనీరింగ్ అధికారి సుమతి తెలిపారు.

# విశాఖ డెయిరీ ముట్టడిని విజయవంతం చేయాలి



కె.కోటపాడు,నవంబర్ 27(ఆంధ్రపత్రిక): ఆవుపాల సేకరణను తగ్గించిన విశాఖ డెయిరీ యాజ మాన్యాన్ని నిలదీయడానికి పాడిరైతులంతా ఐక్యంగా కదలి రావాలని మండల ప్రజా సంఘాల కన్వీనరు యర్రా దేముడు పిలుపు నిచ్చారు. మండలంలోని గొండుపాలెంలో పాలకేంద్రం రైతులతో బుధవారం అయన మాట్లాడుతూ వచ్చే డిసెంబర్ 2న చేపట్టనున్న డెయిరీ ముట్టడి కార్యక్రమంను జయప్రదం చేయాలని కోరారు. తగ్గించిన ఆవుపాల ధరను పునరుద్ధరిం చాలని, రైతులకిచ్చే పాలుధరలో కోతపెట్టి బోనస్ ఇవ్వడానికి బదులు డెయిరీ లాభాల నుంచి నాలుగు నెలలకోసారి బోనస్ ఇవ్వాలని, డెయిరీ అవినీతిపై విచారణ జరిపి దోషులను శిక్షించాలని, డెయిరీని 1964 హకార చట్టం పరిధిలోకి తీసుకురావాలని దేముడు కోరారు.

# రోడ్డు భద్రత, ట్రాఫిక్ సమస్యలు సంబంధించి అవగాహన కార్యక్రమం



అచ్యుతాపురం, నవంబర్ 27(ఆంధ్రపత్రిక): అచ్యుతాపురం సెజ్ కంపెనీలో పనిచేస్తున్న డ్రైవర్లందరికీ రోడ్డు భద్రత, ట్రాఫిక్ సమస్యలు మరియు అతివేగం సంబంధించి అవగాహన కార్యక్రమం మంగళ వారం రాత్రి జరిగింది. ఇందులో భాగంగా సైబర్ క్రైమ్ జరుగుతున్నటువంటి నేరాలు మరియు డ్రగ్స్ కు బానిసవ్వడం మత్తు పదార్థాలకు సంబంధించి అవేర్నెస్ ప్రోగ్రాం ను క్రియేట్ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి డిఎస్పీ కే.వి.సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యి డ్రైవర్లు అందరిని ఉద్దేశించి మాట్లాడటం జరిగింది.

## పడవ ప్రయాణంలో పదనిసలు

# పట్టించుకోరా..?



**వి.ఆర్.పురం,నవంబరు 27 (ఆంధ్రపత్రిక) :** రుద్రంకోట కూనవరం గోదారీ మీద నడిచే బోటు యాజమాన్యం పై వచ్చే పిర్యాదు ల పై అధి కారులు ఎటు వంటి చర్యలు తీసుకున్నారో.. ప్రజలకు తెలిపే భాధ్యత అధికారులకు లేదా..? అసలు బోటు యాజమాన్యన్ని పిలచి వివరణ ఐనా అడిగారా..? అడిగారంటే కొద్దిగా ప్రజలకు పత్రిక లకు సమాచారం ఇస్తే సంతోషిం చేవారుగా..? లేక మనవాళ్ళు ఎక్కడ ఏమి చేసిన అడగక్కం లేదా..? మొన్నటి పిర్యాదు అందరూ డబ్బులు ఎక్కువ తీసుకోవడం అనుకుంటారు.. కానీ ముఖ్యమైన ప్రమాద కరమైన విషయం ఎవరైనా గమనించారా..? పడవ లో ప్రయాణికులకు ఒక్కరికి కూడా పడవ ప్రమాదం జరిగినప్పుడు రక్షణ కొరకు వాడే "లైఫ్ జాకెట్స్ " ఒక్కరు ధరించ లేదు..ప్రమాదం ఎప్పుడు చెప్పి రాదు.. అందుకే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం నిబంధనలు పెట్టారు. అవి ఇక్కడ మచ్చుకైనా కనిపించడం లేదు.పాపికొండల ప్రయాణం లో గతంలో జరిగిన ప్రమాదం అప్పుడే మర్చిపోయారా.. అధికారులు.. పడవ యాజమా న్యం..? అధికారులు.. ఏదన్నా ప్రమాదం జరిగిందా..? ప్రభుత్వం.. ప్రజ లు మీ మీదే పడిపోతారు.. జాగ్రత్త వహించండి.. పడవ యాజమాన్యం ఇచ్చే ప్రసాదం తిని.. గమ్మున వున్నారంటే.. మీ ప్రాణాలమీదకు వస్తుం ది..మన వారికి కూడా సామాజిక భాద్యత వుంటే బాగుంటుంది .. పైస మే పరమాత్మ అనుకుంటే ప్రమాదం జరిగిందా.. గోవిందా..? కొద్దిగా ఐనా నిబంధనలు పాటించాలని మన మిత్రుడు పడవ యాజమాన్యం కు చెప్పండి..గోదావరి నీళ్లు తగ్గినప్పుడు కొందరు గ్రామస్తులు కాలి నడక న గోదారి దాటినప్పుడు అధికారులు వారిని మందలించి అలా వెళ్లానించే వారు కాదు..ఇప్పుడు లైఫ్ జాకెట్స్ లేకపోతే ప్రమాదం జరిగిందా పరిస్థితి ఏమిటి.. ఆరోగ్యనికి హాని కలిగించే వాటికి డబ్బులు ఎక్కువ తీసు కుం టున్నరని అడిగే మనం ఇలాంటి వాటిపై మాట్లాడకపోవడం శోచనీయం..

## వి.ఆర్.పురం మండల నిర్వాసితుల సమస్యలను మంత్రి దృష్టికి..!



**వి.ఆర్.పురం,నవంబరు 27 (ఆంధ్రపత్రిక) :** మండలం లోని నిర్వాసితులు పడుతున్న ఆగచాట్లు ప్రతి ఏడు వరదలవల్ల ఆర్థికంగా నష్టం వ్యవసాయనికి కాలం దాటిపోవడం వల్ల పంటలనష్టం తదితర పొలవరం సమస్యల గురించి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని అమరావతి సచివా లయంలో వి.ఆర్.పురం మండల టిడిపి నాయకులు దేవాంగ సాధికారిక సమితి రాష్ట్ర అధ్యక్షులు బీరక ప్రసాద్ ఆధ్వర్యంలో మండల టిడిపి నాయ కులు ప్రధాన కార్యదర్శి బురక కన్నారావు, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్యప్రకాశరావు సమక్షంలో కలిశారు.మండలం తెలుగు దేశం పార్టీ నాయకులు నిర్వాసితులను తీసుకొని బుదవారం నాడు అమరావతి సచివాలయం లో పోలవరం సమస్యల మీద జల వనరుల శాఖ మాత్యులను మర్యాదపూర్వకంగా కలిసి వారికి వి.ఆర్.పురం బిసి కాలని గ్రామంలో రెవెన్యూ సమస్య వల్ల పోలవరం ముంపు లో 209 స్ట్రక్చర్స్ గురించి.కొప్పలి & జల్లి వారి గూడెం గ్రామం లో పోలవరం ప్రాజెక్టు ముం పు కు గురవుతున్న భూమికి మరియు ఆర్ అండ్ ఆర్ సమస్యల గురించి వివరించారు .రామవరం గ్రామంలో 2022 వ సం " లో ఆర్ అండ్ ఆర్ సర్వే చేసినప్పుడు ఆ గ్రామంలో మొత్తం కుటుంబాలు 276 వాటిలో 166 కుటుంబాలను సర్వేలో తీసుకోవడం జరిగింది. 110 కుటుంబాలు సర్వేలో కి రాలేదు. వాటి గురించి కూడా మంత్రి నిమ్మల రామా నాయుడు దృష్టికి తీసుకెళ్లారు . వీటన్నిటి సమస్యల మీద జల వనరుల శాఖ మాత్యులు వెంటనే స్పందించి సానుకూలంగా సమస్యల గురించి స్పందించారు. ఈ సమస్యలన్నిటిని త్వరలోనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కార మయ్యే విధంగా చూస్తానని హామీ ఇవ్వటం జరిగింది. అలాగే తానే స్వయం గా మీ ముంపు ప్రాంతాలను పర్యటిస్తానని చెప్పారు .ఈ విషయంలో సాను కూలంగా స్పందించిన మంత్రి నిమ్మల రామానాయుడు టిడిపి పార్టీ నాయ కులు నిర్వాసితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బింగి విష్ణు మూర్తి, మోదుగు వెంకన్నబాబు, మడకం రాజు, గొర్రె వెంకటేశ్వర్లు, గొర్రె సీతారాములు, జల్లి బాబురావు, జల్లి బిక్షం, జల్లి సత్యనారాయణ, మడివి వీర్రాజు, మినప రమేష్, సోయం చిన్న గంగరాజు, కొమరం రాంబాబు, జల్లి లక్ష్మణ్, జల్లిసింధు బాబు, జల్లి సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకున్న రోజును గుర్తు చేసుకుంటూ భారత వానికి శుభాకాంక్షలు

### అరుకు ఎంపీ డాక్టర్ గుమ్మ తనూజరాణి



**అరకులోయ,నవంబరు 27 (ఆంధ్రపత్రిక) :** పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పార్టీ రాజ్యసభ సభ్యులు ఎంపీలతో కలిసి నివాళులర్పించిన అరుకు ఎంపీ, డాక్టర్ తనూజరాణి అరుకులోయ ఎంపీ తనుజరాణి మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం ఉన్న మనదేశంలో భిన్నత్వంలో ఏకత్వమని, ప్రజల హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడడంలో భారత రాజ్యాంగందే కీలక పాత్ర అని ఆమె వ్యాఖ్యాని ంచారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటితో 75వ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంలో రాజ్యాంగ నిర్మాతలైన డాక్టర్ బీఆర్ అంబేద్కర్, న్యాయ కోవిదులు, రాజ్యాంగ నిపుణులు, స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకోవడం మన కర్తవ్యమని మన అరుకు లోయ ఎంపీడాక్టర్ గుమ్మ తనూజరాణి అన్నారు.వైసిపి రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, మెడ రఘునాథ్ రెడ్డి, పార్టీ ఎంపీ, గురుమూర్తి తదిరులు పాల్గొన్నారు.

# ఔటర్ రింగ్‌రోడ్‌కు మా భూములు ఇవ్వలేం

## ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌కు తేల్చి చెప్పిన భూ యజమానులు



**మైలవరం, నవంబర్ 27 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణానికి తమ భూములు ఇచ్చేది లేదని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్కు భూ యజమానులు తేల్చి చెప్పారు. బుధవారం నాడు మైలవరం నియోజకవర్గ జి కొండూరు మండలం కోడూరు, చిన్న నందిగామ గ్రామాలకు చెందిన రైతులు మైలవరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో వసంత కృష్ణ ప్రసాద్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జి కొండూరు మండలం, కోడూరు, చిన్న నందిగామ గ్రామాలలో ఔటర్ రింగ్ రోడ్డు కొరకు ఇటీవల సంబంధిత అధికారులు ఆ ప్రాంతంలో ఉన్న రైతులమైన మాకు ఎటువంటి సమాచారం లేకుండా, మాకు తెలియజేయకుండా భూములను సర్వే చేసి భూములో రాళ్లను పాతారని వారు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. గతంలో ఔటర్ రింగ్ రోడ్డు కోసం మైలవరం, చిన్న నందిగామ, గణపవరం, ఈదర అడ్డరోడ్డు మీదుగా ఔటర్ రింగ్ రోడ్డు కోసం ఆ ప్రాంతంలోని రైతులకు నోటీసులు ఇచ్చి, అధికారులు సర్వే చేసి రాళ్లు పాతినారన్నారు. కానీ ప్రస్తుతం దానిని పక్కన పెట్టి తాజాగా ఔటర్ రింగ్ రోడ్డు పేరుతో అధికారులు మరో మార్గంలో సర్వే నిర్వహిస్తున్నారనీ, తాజాగా నిర్వహించే సర్వేలో ఎక్కువగా మామిడి, సపోటా వంటి తోటలతో పాటు మిర్చి, పత్తి, పసుపు, వేరుశనగ, వరి వంటి వాణిజ్య పంటలు వండుతున్నాయన్నారు. అంతేగాక చెరువులు, భూగర్భ జలాలు అధికంగా ఉండే సారవంతమైన భూములు ఉన్నాయన్నారు. వీటిలో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం జరిగితే అనేక సారవంతమైన భూములు నాశనమై పోవటమే కాకుండా పంటలకు సాగునీటిని, పశువులకు, మనుషులకు తాగునీటిని అందించే చెరువులు కూడా ధ్వంసం అయ్యే ప్రమాదం ఉందన్నారు. గతంలో ఇవే భూములలో గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్(గెయిల్), రిలయన్స్ గ్యాస్ పైప్ లైన్, ఏపీ 400 కె.వి విద్యుత్ టవర్ లైను, మరియు నాగార్జునసాగర్ ప్రాజెక్టు వాటర్ కెనాల్ మొదలగు లైన్లు ఏర్పాటు చేసి ఉన్నారనీ, వీటి వలన మా భూములలో ఎటువంటి దీర్ఘ కాలిక పనులు చేయలేక, సరైన పంటలు పండించుకునే అవకాశం లేక, అమ్ముదాం అన్నా భూములు కొనే నాథుడు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నామనీ వారు ఎమ్మెల్యేకు వివరించారు. ప్రస్తుతం మాకు ఉన్న ఈ కొద్ది భూములలో తాజాగా మళ్లీ ఔటర్ రింగ్ రోడ్డు కోసం సర్వే చేయడం, ఔటర్ రింగ్ రోడ్డు వేయటం జరిగితే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన సన్న, చిన్నకారు రైతులమైన తాము జీవనం కోల్పోవాల్సి వస్తుందన్నారు. తాతలు, తండ్రుల నాటి నుండి దశాబ్దాలుగా అర ఎకరం, ఎకరం పొలంతో తాము తమ కుటుంబాలను పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నామని, అసలే అంతంత మాత్రంగా ఉన్న వ్యవసాయ రంగంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నామని, ఈ పరిస్థితులలో అరకొరగా ఉన్న మా భూములలో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం జరిగితే ఉన్న భూములను కూడా కోల్పోయి జీవనాధారం లేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇటువంటి పరిస్థితులలో కుటుంబాలు గడవక మా కుటుంబాలన్నీ మూకుమ్మడిగా పురుగుల మందు తాగి ఆత్మహత్యలకు పాల్పడటం తప్ప మరో మార్గం లేదన్నారు. గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (గెయిల్), రిలయన్స్ గ్యాస్ పైప్ లైన్, ఏపీ 400 కె వి విద్యుత్ టవర్ లైను, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాలువ మా భూములనుండే వెళ్తున్నందు వలన ఇప్పటికే కోడూరు గ్రామానికి చెందిన అనేక మంది రైతులమైన తాము తీవ్రంగా నష్టపోయాం అని వాపోయారు. మళ్లీ ఈ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం జరిగితే తాము మరింత నష్టపోవాల్సి వస్తుందన్నారు. గతంలో ఔటర్ రింగ్ రోడ్డు కోసం సర్వే చేసిన మైలవరం, చిన్న నందిగామ, గణపవరం, ఈదర అడ్డరోడ్డు ప్రాంతాలలోని భూములు ఎక్కువ భాగం ప్రభుత్వ భూమి, ఖాళీ భూమి, చౌడు భూమి అయినందువల్ల ఎవరికీ నష్టం లేదని, రోడ్డు వంకరలు లేకుండా సమాంతరంగా ఉందని అధికారులు సైతం అంగీకరిస్తున్నారన్నారు. ఈ రోడ్డుకు కోడూరు, చిన్న నందిగామ గ్రామాలు రింగురోడ్డుకు లోపల గా ఉండి కనెక్టివిటీ కూడా పెరుగుతుంది. కానీ తాజాగా అధికారులు సర్వే చేస్తున్న మార్గం అనేక మలుపులతో కూడి ఉందనీ, అంతేకాక అత్యంత విలువైన మా భూములలో ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయటం వలన తాము తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని వివరించారు. అంతేకాక మా భూములలో అత్యంత విలువైన మామిడి, సపోటా వంటి తోటలతో పాటు పత్తి, మిర్చి, పసుపు, వరి వంటి వాణిజ్య పంటలు కోల్పోవాల్సి వస్తుందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు కోసం తాజాగా అధికారులు నిర్వహించే సర్వే ప్రాంతంలో రెండు చెరువులు కూడా ఉండటం, వాటి గుండా అవుటర్ రింగ్ రోడ్డు వెళితే చెరువులు రెండు పూడిపోయి ఎగువ నుండి వచ్చే వరద చెరువులలోకి వెళ్లే అవకాశం లేక నూతనంగా నిర్మించబోయే ఔటర్ రింగ్ రోడ్డు కోతకు గురయ్యే అవకాశం ఉంది. అంతేకాక కోడూరు, చిన్న నందిగామ, భీమవరప్పాడు, సీతారాంపురం తదితర గ్రామాల ప్రజలకు, పశువులకు తాగునీరు, పంటలకు సాగునీరు లేక ఇబ్బందులు పడే ప్రమాదం ఉంది. పర్యవసానంగా ఈ ప్రాంతం అంతా ఎడారిగా మారే ప్రమాదం కూడా ఉందన్నారు. అంతేగాక పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందనీ, గ్రామాలలో ఉండే ప్రజలకు వ్యవసాయ పనులు లేక వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ గ్రామాలలో ఎక్కువ శాతం ప్రజలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు సుమారు 5000 మంది జనాభా ఉన్నారన్నారు. వీరందరూ జీవనోపాధి కోల్పోవడంతో పాటు, వ్యవసాయ కూలీలకు పనులు లేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అరకొర భూములతో ఏళ్ళ తరబడి సాగు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న తాము ఈ భూములను కోల్పోతే జీవనోపాధి లేక పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకోవటం తప్ప మాకు మరో మార్గం లేదని పేర్కొన్నారు. కావున తమరు మా విజ్ఞప్తిని మన్నించి మా పరిస్థితులను, జీవన ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని తాజాగా సర్వే చేస్తూ, ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి చేస్తున్న ప్రయత్నాలను విరమించుకొని, గతంలో మార్కింగ్ చేసిన ప్రకారం ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని కొనసాగించవలసిందిగా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ను కోరారు. కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, ఎప్పటికీ సహకరిస్తామని హామీ ఇచ్చారు. మా విజ్ఞప్తిని మన్నించి, ఈ విషయాన్ని పెద్ద మనసుతో పరిశీలించి గతంలో మార్కింగ్ చేసిన మార్గంలో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేసే విధంగా సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయవలసిందిగా నిరుపేద రైతులమైన మేము మిమ్ములను వేడుకుంటున్నామన్నారు.

# ఒకే వేదికపై కళాత్మక హస్త కళాఉత్పత్తులు



**- హస్తకళా ఉత్పత్తులను నేటి తరం ఆదరిస్తుండటం అభనందనీయం- మన సంస్కృతీ సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదీ- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ జి.రేఖారాణి**

**విజయవాడ, నవంబర్ 27 (ఆంధ్రపత్రిక):** హస్తకళాభిమానులకు నాణ్యమైన కళాత్మక ఉత్పత్తులను అందించడంతో పాటు కళాకారులకు ఆర్థిక ప్రయో జనాలు కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో రూపొందించిన హస్తకళా ఉత్పత్తులను ఒకే వేదికపైకి తీసుకొచ్చి ప్రదర్శన, అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు చేనేత, జౌళి శాఖ కమిషనర్ జి.రేఖారాణి తెలిపారు.కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ ప్రాయోజికత్వంతో రాష్ట్ర హస్తకళల అభి వృద్ధి కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని మేరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న లేపాక్షి గాంధీ శిల్ప్ బజార్‌ను బుధవారం కమి షనర్ రేఖారాణి సందర్శించి, హస్తకళా ఉత్పత్తులను స్వయంగా కొనుగోలు చేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన హస్తకళాకారులతో ఆమె ముచ్చటించి, వారు రూపొందించిన ఉత్పత్తుల తయారీ విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మన దేశం ప్రాచీన హస్తకళలు, ఘనమైన సంస్కృతీ సంప్రదాయాలకు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. అనేకమంది హస్తకళాకారులు వారి కళా నైపుణ్యంతో రూపొందించిన కళాత్మక ఉత్పత్తులను నేటితరం ఆదరించడం అభినందనీయమన్నారు. నరసాపురం లేస్ అల్లికలకు భౌగోళిక గుర్తింపు (జీఐ) ట్యాగ్ లభించడం ఆనందం కలిగిస్తుందని మనందరికీ గర్వకారణం అని పేర్కొన్నారు. మన సంస్కృతీ సంప్రదాయాలకు జీవంపోసి వాటిని భావితరాలకు అందించాలంటే హస్తకళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. మన రాష్ట్రానికి చెందిన కళా ఉత్పత్తులతో పాటు పలు రాష్ట్రాల్లో తయారైన అనేక కళారూపాలను ఒకేవేదికపైకి తీసుకొచ్చి వినియోగదారులకు అందించేలా ప్రదర్శన, అమ్మకాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే చేనేత వస్త్ర ప్రదర్శనలను ఎంతగానో ఆదరిస్తున్నారని, అదేవిధంగా లేపాక్షి హస్తకళా ప్రదర్శనను కూడా ఆదరించి కళాకారులకు మరింత జీవనోపాధి కల్పించేందుకు వినియోగదారులు ముందుకురావాలని ఆమె కోరారు.

**ఇప్పటివరకు రూ. 40 లక్షల అమ్మకాలు:** ఏపీ హెచ్‌డీసీ లిమిటెడ్ ఎండీ ఎం.విశ్వ ఏపీ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ (ఏపీ హెచ్‌డీసీ) లిమిటెడ్ వీసీ, ఎండీ ఎం.విశ్వ మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీన ప్రారంభమైన లేపాక్షి గాంధీ శిల్ప బజార్ ప్రజలను ఎంతగానో ఆకర్షిస్తోందన్నారు. ఇప్పటివరకు రూ. 40 లక్షల అమ్మకాలు జరిగినట్లు తెలిపారు. డిసెంబర్ 1వ తేదీ వరకు ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని..

ఈ ప్రదర్శనలో టెక్స్‌టైల్స్, ఎంబ్రాయిడరీ, గ్రాస్ లీఫ్, ఇమిటేషన్ జువెలరీ, కార్పెట్స్, లెదర్ ఆర్టికల్స్, హ్యాండ్ బ్లాక్ ప్రింటింగ్, టై అండ్ డై చీరలు, ఉడ్ కార్వింగ్, లేస్ బ్యాగులు, డ్రెస్ మెటీరియల్స్, కొండపల్లి బొమ్మలు, బాటిక్ ప్రింట్స్ వంటి ఉత్పత్తులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏడీ అపర్ణ లక్ష్మి, లేపాక్షి మేనేజర్ మహంకాళి సురేష్, హెచ్పీఓ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# సాధక్ హుస్సేన్‌కు పురస్కారం




**అమలాపురం నవంబర్ 27 (ఆంధ్రపత్రిక):** ఐ మైండ్స్ విద్యాసంస్థల అధినేత , సీనియర్ పాత్రికేయుడు సాధక్ హుస్సేన్ కు ప్రతిష్టాత్మకమైన పవిత్రమ్మ ఫౌండేషన్ పురస్కారం లభించింది. విద్యా, సామాజిక సేవా రంగాల్లో గత నాలుగు దశాబ్దాలుగా హుస్సేన్ చేస్తున్న కృషిని గుర్తించి ఉత్తమ సేవాశీలిగా ఎంపికచేసింది . హైదరాబాద్ లోని మాదాపూర్ బుట్టా కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో పవిత్రమ్మ పురస్కారాన్ని ఎమ్మెల్సీలు రమేష్ యాదవ్ , దువ్వాడ శ్రీనివాస్ , మహిళా సంఘ నాయకు రాలు ఉమాబాల అందజేసారు . ఈ పురస్కారం తనపై మరింత బాధ్యత పెంచిందని తనను ఎంపిక చేసిన కమిటీకి హుస్సేన్ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త చలమలశెట్టి సునీల్ , ఫౌండేషన్ చైర్మన్ ప్రణీత్ కుమార్ , టీఆరెఎస్ అధికార ప్రతినిధి డా దాసోజు శ్రావణ్ , కాంగ్రె స్ నేత బండి రమేష్ , అడ్వైజర్ అడపా దుర్గ , డాక్టర్ నందమూరి దిలీప్ ,జక్కంపూడి గణేష్ , చీకట్ల కిషోర్ ఆయా రంగాల ప్రముఖులు పాల్గొన్నారు .

## రాష్ట్ర స్థాయి నిరంతర ఔషధ విజ్ఞాన సదస్సు



**మునగపాక, నవంబరు 27 (ఆంధ్రపత్రిక)** :మునగపాక మండల కేంద్రం లో రాహుల్ గాంధీ కల్యాణ మండపంలో 2024 నవంబర్ 28,29 తేదీలలో వైద్యులు అలుగోలు ప్రసాదరావు పర్యవేక్షణలో పరంపర్య వైద్య మహాసంఘం,తిరుపతి మరియు గురూజీ మూలికా వైద్య సమాఖ్య మునగపాక వారి నిర్వహణ లో రాష్ట్ర స్థాయి నిరంతర ఔషాద విజ్ఞాన సదస్సు జరుగును. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుండి సుమారు 250 మంది వైద్యులు పాల్గొనటం జరుగుతుంది. ఈకార్యక్రమానికి మండ ల రెవెన్యూ అధికారి ఆది మహేశ్వరరావు ముఖ్య అతిధిగా విచ్చేస్తారు. వారి చేతుల మీదుగా సాంప్రదాయ వైద్య యోగ రత్నావాళి అనే పుస్తకం విడుదల చెయబడును. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఆయుష్ డాక్టర్స్ డాక్టర్ కె.లావణ్య, కోడూరు ఆశ్రమ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ సుందర్ రాజ్ పెరుమాళ్ళ తదితరులు ముఖ్య అతిదులుగా పాల్గొంటారు.

## సుబ్రహ్మణ్యేశ్వరుని దర్శించిన జక్కంపూడి గణేష్



**కోరుకొండ, నవంబర్ 27 (ఆంధ్రపత్రిక) :** కోరుకొండ మండలం నరసాపురం గ్రామంలో ప్రతిష్టించిన శ్రీవల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని వైఎస్ఆర్సిపి యువజన విభాగం జోనల్ కోఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ దర్శించి పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా విగ్రహ దాత, ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు జక్కంపూడి గణేష్ ను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో విగ్రహ ప్రతిష్ట దాత తోట సత్యనారాయణ, వారి తనయులు వెంకట రామకృష్ణ, పాండవులు, ఆలయ కమిటీ, రాజకీయాల కతీతంగా గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గాజింగం సత్తిబాబు వల్లీదేవి ఆధ్వర్యంలో గోకవరంలో ఘనంగా కార్తీక వనసమారాధన

### వనసమారాధనకు వేలాది మంది హాజరు





**గోకవరం, నవంబర్ 27 (ఆంధ్రపత్రిక) :** గోకవరం సొసైటీ మాజీ చైర్మన్ గాజింగం సత్తిబాబు వల్లీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వనసమారాధన బుధవారం గ్రామ శివారున బురదకాలువ సమీపంలోని మామిడి తోటలో ఘనంగా జరిగింది. ఉదయం తోటలోని ఉసిర చెట్టు వద్ద గాజింగం సత్తిబాబు వల్లీదేవి దంపతులచే పురోహితులు ద్విభాష్యం సుబ్బారావు శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం నిర్వహించిన వనసమారాధనలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వేలాది మంది వన సమారాదనలో పాల్గొన్నారు. ఈసందర్భంగా గాజింగం సత్తిబాబు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో కుల, మతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా వన సమారాదన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈసంవత్సరం కూడా వనభోజనాలను నిర్వహించుకున్నాము. నాపిలుపు మేరకు సుమారు వేల మంది వచ్చి వన సమారాదన కార్యక్రమంలో పాల్గొన్నారని ఆయన అన్నారు. వన సమారాదన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఈకార్యక్రమంలో మండలంలోని అధికారులు, అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష బిల్వార్చన





**అయినవిల్లి , నవంబర్ 27 (ఆంధ్రపత్రిక) :** అయినవిల్లి సిద్ధి వినాయక స్వామి వారి ఆలయ ప్రాంగణంలో శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారికి దేవాదాయ ధర్మాదాయ శాఖ వారిచే ఉదయం గణపతి పూజ పుణ్యాహవాచనం పంచగవ్య మండ పారాధన త్రిశూల పూజ రుద్రాభిషేకం లక్షపత్రి పూజ కుంకుమ పూజ రుద్ర హెూమం శాంతి కల్యాణాన్ని ఆలయ అర్చకులు అల్లవరపు బాల సుబ్రమణ్యం అల్లవరపు సూర్యనారాయణమూర్తి సూరిబాబు అల్లవరపు సుబ్రహ్మణ్య దీక్షిత అవధాని మరియు ఇతర శైవాగమ పండితుల చేఘనంగా నిర్వహించిరి భక్తులందరికీ తీర్థ ప్రసాదము స్వీకరించిరి.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందించిన నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్



**కైకలూరు, నవంబర్ 27 (ఆంధ్రపత్రిక):** ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం కైకలూరు ట్రావెల్స్ బంగ్లా వద్ద బుధవారం సాయంత్రం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులైన మండవల్లి మండలం గన్నవరం గ్రామస్తులు గుబిలి నాగ వెంకట వీరాంజనేయులు కి,60858/-రూపాయలు, మరియు గుబిలి నాగమణికి 35,028 /-రూపాయలు, కైకలూరు మండలం ఆలపాడు గ్రామస్తులు మండా రూప వెంకట నాగ పావని కి 5,78,148 /-లక్షల రూపాయలు చెక్కులనునేరుగా బాధితులకు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నికుల క్షత్రియ చైర్మన్ పాపారావు ప్రమాణ స్వీకారానికి హాజరైన విప్. నాయకర్



**మొగల్తూరు, నవంబర్ 27 (ఆంధ్రపత్రిక):** విజయవాడలో అగ్నికుల క్షత్రియ ఓంక్షేమ అభివృద్ధి చైర్మన్ గా చిలకలపూడి పాపారావు ఎన్నికై బుధవారం విజయవాడలో ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వవిప్, నరసాపురం శాసనసభ్యులు శ్రీ బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి కూటమి నాయకులు కార్యకర్తలు మరియు వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మను పరామర్శించిన మొగల్తూరు బిజెపి నాయకులు



**మొగల్తూరు,నవంబర్ 27 (ఆంధ్రపత్రిక):** కేంద్ర భారీ పరిశ్రమలు మరియు ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మని మొగల్తూరు మండల భారతీయ జనతా పార్టీ క్రియాశీల అర్హత పొందిన సభ్యులు , పశ్చిమగోదావరి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు దాసరి బాబి నాయకత్వంలో బిజెపి నాయకులు పులపర్తి రమేష్,బొరుసు శివ ఇంటి ఏడుకొండలు ఆముదాలపల్లి వెంకటాచార్యులు కొల్లాటి చెన్నకేశవులు కోపనాతి పెద్దిరాజు తిరుమనీ స్వామి కొత్తపల్లి మురళీకృష్ణ, కొత్తపల్లి రాంబాబు దాసరి సాంబశివరావు కొల్లాటి చూడాలని కదలి శ్రీమన్నారాయణ,కంబాల అంజి కదలి సుబ్బారాయుడు కందులపాటి మూలస్వామి తదితరులు కలిసి పరామర్శించారు. వర్మ తండ్రి సూర్యనారాయణ రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## ముగిసిన రీసర్వే భూసమస్యల పరిష్కార గ్రామసభలు



**కె.కోటపాడు,నవంబర్27(ఆంధ్రపత్రిక):** రీసర్వే భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం మండలంలో నిర్వహించిన గ్రామసభలు ముగిసా యి. ఆఖరి గ్రామసభ బుధవారం రామయోగిఅగ్రహారంలో నిర్వహించారు. మండలంలోని 32 పంచాయతీలకు 27పంచాయతీలలో ఈసభలు నిర్వహించారు. గతనెల 17వ తేదీన గ్రామసభలు సూదివలస గ్రామంనుంచి ప్రారంభమయ్యాయి. 27 రోజుల పాటు నిర్వహించిన రీసర్వే భూ సమస్యల పరిష్కార గ్రామసభల్లో 1,209 అర్జీలు తహశీల్దార్ పి.భాగ్యవతికి అందచేశారు. ఈ సభల్లో ఉపతహశీల్దార్ డి.రమేష్ బాబు, రీసర్వే డి.టి.సూరి, మండల సర్వేయర్ కె.రామచంద్రమూర్తి,ఆయా గ్రామాల వి.అర్.ఒ.లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు. అర్.వై. అగ్రహారం సభలో 22అర్జీలు అందాయి. ఈ సభలో సర్పంచ్ ప్రతినిధి కన్నూరు నాగభూషణం, ఉప సర్పంచ్ లెక్కల అచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు. రీసర్వే జరగని కారణంగా గొట్లాం, దాలివలస, అర్లి, కింతాడ, చౌడువాడ గ్రామాల్లో సభలు నిర్వహించలేదు.

## నేడు ఏపీజేయూ ఆత్మీయ సమ్మేళన

**నరసాపురం నవంబర్ 27 (ఆంధ్రపత్రిక) :** నరసాపురం అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపీజేయూ) ఆధ్వర్యంలో జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని గురువారం ఉదయం 10 గంటల నుంచి నిర్వహిస్తున్నామని ఏపీజేయూ జిల్లా అధ్యక్షుడు బొడ్డు కృష్ణభగవాన్ తెలిపారు. గురువారం ఉదయం 10 గంటల నుంచి నిర్వహించే ఈ కార్యక్రమంలో బాగంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ప్రభుత్వ సలహాదారులు, శాసన మండలి మాజీ చైర్మన్ ఏం.ఏ షరీఫ్ లకు ఆత్మీయ సన్మానాలు జరుపుతామని పేర్కొన్నారు. ఈ సదస్సులో జర్నలిస్టు, ఎడిటర్ల సోదరులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# పీడిఎస్ బియ్యం విదేశాలకు తరలిపోకుండా నిఘా పటిష్టం

### కలెక్టర్ షాన్ మోహన్





**కాకినాడ, నవంబర్ 27 (ఆంధ్రపత్రిక):** కాకినాడ యాంకరేజి పోర్ట్ ద్వారా పీడిఎస్ బియ్యం అక్రమంగా విదేశాలకు తరలి పోకుండా నిరోధించేందుకు పటిష్టమైన నిఘా, నిశితమైన తనిఖీ వ్యవస్థలను ఏర్పాటు చేసామని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి తెలిపారు. కాకినాడ యాంకరేజ్ పోర్టు నుంచి విదేశాలకు పీడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారంతో బుధవారం యాంకరేజి పోర్టో స్టేల్లా ఎల్ నౌకలో లోడింగ్ జరుగుతున్న బియ్యాన్ని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన రెవెన్యూ, మెరైన్ పోలీస్, టెక్నికల్ అధికారులు, పోర్ట్ సిబ్బందితో కలిసి తీరంలోని రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం కార్యాలయం నుంచి సముద్రంలో లంగరు వేసిన ఈ షిప్పు వద్దకు చేరుకుని తనిఖీలు చేశారు. నౌకలో అప్పటికే లోడ్ చేసిన బియ్యం నమూనాలను సేకరించి, సిబ్బందిని లోడ్ చేస్తున్న బియ్యం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన యాంకరేజ్ పోర్టుకు చేరుకుని తనిఖీ వివరాలను మీడియా ప్రతినిధులకు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాకినాడ యాంకరేజ్ పోర్టు నుంచి విదేశాలకు అక్రమంగా బియ్యాన్ని తరలిస్తున్నారనే సమాచారంతో రెవెన్యూ, మెరైన్ పోలీస్, టెక్నాల్ అధికారులు, పోర్ట్ సిబ్బందితో కలిసి సముద్రంలో బియ్యం లోడింగ్ జరుగుతున్న స్టేల్లా ఎల్ షిప్పును ఆకస్మికంగా తనిఖీ చేసి నమూనాలు సేకరించామన్నారు. నౌకలోని 5 హేచస్లో 52 వేల టన్నుల లోడింగ్ సామర్థ్యంతోసు 38 వేల టన్నులు అప్పటికే లోడింగ్ జరిగిందన్నారు. దీనిలో బాయిల్స్ రైస్తో పాటు, 640 టన్నులు పీడిఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ 640 టన్నుల బియ్యం కూడా గతంలో ప్రభుత్వం సీజ్ చేసి, బ్యాంక్ గ్యారంటీలు తీసుకుని రిలీజ్ చేసిన స్టాక్గా గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. కాకినాడ పోర్ట్ నుండి పీడిఎస్ బియ్యం అక్రమ తరలింపు నిరోధానికి నిరంతరం పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసామని, అనుమానిత కార్యకలాపాలపై తనిఖీలు కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ తెలిపారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లిబాబు, పోర్టు సీఐ పి సునీల్ కుమార్, ఏపీ ఎస్పీఎఫ్ అధికారి ఓ శ్రీధర్, పోర్టు కన్జర్వేటర్ వీరబాబు, సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

# కోరుకొండలో టిడిపి నాయకులు దీపోత్సవం

### రుడా చైర్మన్ బొడ్డు దంపతులు హాజరు





**కోరుకొండ, నవంబరు 27 (ఆంధ్రపత్రిక) :** కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ ప్రాంగణంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తనకాల నాగేశ్వరరావు దంపతులు, టిడిపి రైతు విభాగం జిల్లా ఉపాధ్యక్షులు అడపా వీరబాబు దంపతులు, శ్రీరంగపట్నం మాజీ సర్పంచ్ లు తనకాల వెంకట్రావు, తనకాల బాబు, సీనియర్ జనసేన నాయకులు అడపా శ్రీనివా స్, బుధవారం రాత్రి కార్తీక దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి దంపతులు ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. కార్తీకమాసం పురస్కరించుకొని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో దాతలు, భక్తుల సహకారంతో కార్తీకమాసం నెల రోజులు మధ్యాహ్నం భక్తులకు ఆలయ ప్రాంగణంలో విశేష అన్నదానం నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ప్రతిరోజు రాత్రి స్వామి వారి ఆలయ ప్రాంగణం, స్వామివారు స్వయంభుగా వేంచేసి యున్న కొండ మెట్లకు దీపోత్సవం నిర్వహిస్తున్నారు.

ఈకార్యక్రమంలో భాగంగా రాత్రి ఆలయ అర్చక స్వాములు వాడపల్లి నాగాచార్యులు మంత్రో చ్ఛరణతో నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అత్యంత భక్తిశ్రద్ధలతో దీపోత్సవం చేశారు. ఈసందర్భంగా బొడ్డు వెంకట రమణ చౌదరి దంపతు లతో పాటు పూజలు నిర్వహించిన నాయకుల దంపతులను నాయకులను ఘనంగా సత్కరించారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన దీపోత్సవ కార్యక్రమంలో పలువురు ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు. అనంతరం ప్రసాద వితరణ జరిగింది.

# ఘనంగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి,కార్తీకమాసోత్సవం





**కె.కోటపాడు, నవంబర్27(ఆంధ్రపత్రిక):** శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 416వ జయంతి, కార్తీక మాసం ముగిం పోత్సవంలను పురస్కరించుకొని ఇక్కడి విశ్వబ్రాహ్మణుల వీధిలోగల శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో బుధవారం భక్తి శ్రద్ధలతో పలు పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం పంచామృత అభిషేకాలు, సహస్ర బిల్వార్చనలు, విశేష పూజలు చేశారు. అనంతరం 10:00 గంట లకులోక కళ్యాణార్థం శాంతి హోమం నిర్వహించారు. మధ్యాహ్నం 12:00 గంటలకు భారీ అన్న సమారాధన నిర్వహించారు. సాయంత్రం6:00 గంటలకు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామివారిని ఘనంగా ఊరేగిం చారు. ఈ కార్యక్రమంలలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఇంజరపు బ్రహ్మాజీ, వెదురుపర్తి వెంకటరావు, సాతివిల్లి వాసు, ముండూరు రాజు, పందూరి సన్యాశిరావు, ఇంజరపు కృష్ణ, కణితి వీరాచారి, రాలి వీరా చారి, ఇంజరపు సురేష్, ఆరిపాక తేజ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం,ముద్రగడ గిరిబాబులను మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి నాయకులు



**ప్రత్తిపాడు,నవంబర్ 27 (ఆంధ్రపత్రిక):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం నగర పంచాయతీ కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లుమండల పరిధిలోని గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు సొసైటీ డైరెక్టర్లు పలు సంస్థల ప్రతినిధులు వైసిపి నాయకులు కార్యకర్తలు వైసిపి నాయకుడు బదిరెడ్డి గోవిందు ఎర్రవరం సర్పంచ్ బీసెట్టి అప్పలరాజు ల ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర వైఎస్సార్ సీపీ నాయకులు మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం వైసిపి యువనాయకుడు ముద్రగడ గిరిబాబు లను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆయానాయకులు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధి ముద్రగడ పద్మనాభం హయాంలోనే జరిగిందని ముఖ్యంగా ఏలేరు ప్రాజెక్టు త్వరితగతిని నిర్మాణం పూర్తికావ్వానికి అప్పట్లో ప్రధాన పాత్ర దారి ముద్రగడ పద్మనాభమేనని వారన్నారు ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు అప్పటికప్పుడు నష్టపరిహారం భారీ స్థాయిలో ఇప్పించిన ఘనత కూడా ముద్రగడ పద్మనాభం దే ననిఆ నాయకులు అన్నారు. ఏలేశ్వరం మండలంలోని గ్రామాల్లో రహదారులు సిమెంట్ రోడ్లు ఇప్పటి రామాలయాలుగా పేర్కొంటున్న కమ్యూనిటీహాలుల నిర్మాణం కూడా పద్మనాభమే చేశారని ముద్రగడను కలిసిన సందర్భంగా ఆ నాయకులు గుర్తుతెచ్చుకున్నారు. రాబోయే ఎన్నికల్లో ముద్రగడ కుటుంభంనుండేఎమ్మెల్యే అభ్యర్థిగా నిలవాలని తామంతా ఘనమైన మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత తీసుకుంటామని భవిష్యత్తులో తామంతా ముద్రగడ వెంటే నడుస్తామని వారు ఈ సందర్భంగా అన్నారు.

తనను కలవడానికి వచ్చిన ఏలేశ్వరం మం డల పరిధిలోని నాయకులు కార్యకర్తలను ముద్రగడ పేరుపేరునా పలకరి ంచి ఏలేశ్వరం నాయకులతో గత నుండి తనకున్న అనుబంధాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు తనపై చూపుతున్న అభిమానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు ముద్రగడను కలిసిన వారిలో రమణయ్యపేట మాజీ ఉపసర్పంచ్ పట్టా సుబ్బారావు పలివెల రామచంద్రరావు సొసైటీడైరెక్టర్ సిరిపురపురాజేష్ ప్రత్తిపాడు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సఖి రెడ్డి బుజ్జి సఖి రెడ్డి గాంధీ మాజీ కౌన్సిలర్లు జువిని వీర్రాజు గొడుగు నాగేంద్ర కుమార్ వాడపల్లి శ్రీను కాకినాడ జిల్లా ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి అధ్యక్షుడు రాచర్ల రమేష్ బదిరెడ్డి శ్రీను మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి గుసుపూడి కొండబాబు విద్యా కమిటీ చైర్మన్ ముత్యాల రాజు వైసిపి నాయకులు గుడాల వెంకటరత్నం సేరు కృష్ణ అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యుడు ద ల్లె చిట్టిబాబు పలు గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు ముద్రగడని కలిసిన వారిలో ఉన్నారు.

## పండుగల సందర్భంగా నైనా టిట్కోఇళ్లను ఇవ్వండి

### జువ్వల రాంబాబు



**నిడదవోలు, నవంబర్27(ఆంధ్రపత్రిక):** నిడదవోలు పట్టణంలో నిర్మించిన టిట్కో ఇళ్లను లబ్ధిదారులకు పండుగల సందర్భంగా నైనా అందించండి అని సిపిఎం నాయకులు జువ్వల రాంబాబు రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ ను కోరారు.స్థానిక తీరుగూడెం లో నిర్మించిన టిట్కో ఇళ్ల సముదాయాన్ని బుధవారం జువ్వల రాంబాబు సందర్శించారు ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ 2014- 2019 సంవత్సరంల మధ్య కాలంలో నిర్మించిన టిట్కో ఇళ్లను గత వైసిపి ప్రభుత్వం లబ్ధిదారులకు ఇవ్వకుండా తాత్సారం చేసిందని దీనివల్ల లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోయారని రుణాలు ఇచ్చిన బ్యాంకులవారు మాత్రం ప్రతి నెల ఈఎంఐ లు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.లబ్ధిదారులంతా పేదవారేనని వారి ఆవేదనను అర్థం చేసుకొని స్థానిక శాసనసభ్యులు మరియు రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ చొరవ తీసుకొని కనీసం ప్రస్తుత పండుగల సందర్భంగా నైనా ఇళ్లను లబ్ధిదారులకు అందించాలని రాంబాబు కోరారు ఇవ్వకపోతే 1200 మంది లబ్ధిదారులతో నిరసన కార్యక్రమం చేపడతామని రాంబాబు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఘనంగా భారీ కల్యాణ విందు



**అనకాపల్లి ,నవంబర్27(ఆంధ్రపత్రిక):** గవరపాలెంలో ప్రసిద్ధి చెందిన శ్రీ వినాయక గౌరీ సేవా సమితి ఆధ్వర్యంలో పీలా వారి గౌరీపరమేశ్వరుల మహోత్సవంలో భాగంగా ఇటీవల శ్రీ గౌరీ పరమేశ్వరుల కళ్యాణం జరిగిన సందర్భముగా, బుధవారం ఆలయం వద్ద భారీ కల్యాణ విందు ఘనంగా జరిగింది. అమ్మవారి దర్శించుకోవడానికి కళ్యాణ విందులు ప్రారంభించిన ఆలయ గౌరవ అధ్యక్షులు కొణతాల రఘునాథ్ దంపతు లు, ప్రారంభించారు ఈ కార్యక్రమంలో. శాశ్వత చైర్మన్ భీమర శెట్టివరా హ నూకరాజు, అధ్యక్షులు బీమరశెట్టి శ్రీనివాసరావు, కార్యదర్శి బుద్ధ బల్లమ్మ నాయుడు, కోశాధికారి బీమరశెట్టిలక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు. మారిశెట్టి జగన్నాథరావు, జాయింట్ సెక్రెటరీ దాడి రామకృష్ణ, బుద్ధ శ్రీనివాసరావు, బీమరశెట్టి మహాలక్ష్మి నాయుడు కొణతాల కృష్ణ, బుద్ధ శివ,ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సూచనలు అందించిన అధికారి జెడ్ వెంకటేశ్వరరావు



**మొగల్తూరు, నవంబర్ 27 (ఆంధ్రపత్రిక):** జిల్లా వ్యవసాయ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు మొగల్తూరు మండలంలోని బుధవారం పర్యటించారు.వరి పంట కోత కోసి ఆరబెడుతున్నటువంటి పలువురు రైతులను ఆయన కలిసి మాట్లాడారు. రాబోవు మూడు రోజులలో వర్షాభావ పరిస్థితులు ఉన్నందున రైతులు తాము పండించుకున్నటువంటి ధాన్యాన్ని త్వరితగతా అన్న రైతు సేవ కేంద్రాల ద్వారా అమ్మకము చేయాలని మరియు కోతలు కోయుటకు సిద్ధంగా ఉన్న రైతులు వారి యొక్క కోతను మూడు రోజులు వరకు కోయకుండా ఉండాలని సూచన చేశారు. దళారీలను నమ్మి రైతు మోసపోకుండా రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యాన్ని త్వరిత అన్న అమ్మకము చేయాలని సూచించారు రైతు సేవకేంద్రాలనందు గోనెసంచెలు అందుబాటులో ఉన్నాయని తెలియపరిచారు. ఈయన వెంట నరసాపురం వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఈదా అనిల్ కుమారి, మొగల్తూరు ఏవో అబ్దుల్ రహీం తదితరులు ఉన్నారు.

## అస్వస్థకు గురైన బాధితులను పరామర్శించిన కలెక్టర్ ఎస్పీ



**అనకాపల్లి ,నవంబర్ 27 (ఆంధ్రపత్రిక):** జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తో కలిసి అనకాపల్లి జిల్లా పరవాడ లోని జవహర్ లాల్ నెహ్రూ ఫార్మా సిటీలో ఠాగూర్ ఫార్మా కంపెనీలో విషవాయువు (హైడ్రోక్లోరిక్ ఆమ్లం) లీక్ అయిన ప్రమాద ఘటన లో విష వాయువు పీల్చి అస్వస్థతకు గురైన బాధితులను వారు చికిత్స పొందుతున్న గాజువాక లోని పవన్ సాయి ఆసుపత్రి మరియు కిమ్స్ ఆస్పత్రి లకు వెల్లి పరామర్శించారు.వారికి అందుతున్న చికిత్స గూర్చి డాక్టర్ లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పెడతుళ్ళు



**మునగపాక, నవంబర్27(ఆంధ్రపత్రిక):** మునగపాక మండలం వాడ్రాపల్లి గ్రామపంచాయతీ చిన్న రామాలయం గుడిలో అయ్యప్ప స్వామి పీఠం వద్ద పేడతుళ్ళు బుధవారం ఘనంగా నిర్వహించారు. వాడ్రాపల్లి, గొల్లలపాలెం, మల్లవరం, నాగవరం, కుంచవానిపాలెం స్వాములందరూ అయ్యప్ప స్వామి పెడతుళ్ళు జరిగిన అనంతరం పడిపూజ నిర్వహించారు.




ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో మర్యాద పూర్వకంగా కలిసిన ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి....



ఢిల్లీలో రోడ్డు, రవాణా మరియు రహదారుల శాఖా కేంద్ర మంత్రివర్యులు నితిన్ గడ్కరీని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లాలోని పలు సమస్యలను, అభివృద్ధి పనులను ఆయన దృష్టికి తీసుకువెళ్లిన మాగుంట..

## 9వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సులో పాల్గొనటం

# నా అదృష్టం

**దేవులపల్లి పద్మజా**





**విజయవాడ,నవంబరు27 (ఆంధ్రపత్రిక):** 9వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు నవంబర్ 22,23 తేదీలలో, దోహా, ఖతార్ దేశంలో వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, ఆంధ్ర కళా వేదిక, ఖతార్ సంయుక్త నిర్వహణలో జరిగిన సదస్సులో విశాఖ నగరానికి చెందిన సాహితీవేత్త, గీర్వాణ ఘన సేవిక డాక్టర్ దేవులపల్లి పద్మజ పాల్గొని "జానపద గేయ సాహిత్యం" అనే అంశంపై ప్రసంగించారు. భారత పూర్వ ఉపరాష్ట్రపతివర్యులు వెంకయ్యానా యుడు, మాజీ పార్లమెంటు సభ్యులు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, గేయ రచయితలు డాక్టర్ జొన్న విత్తుల రామ లింగేశ్వర రావు, మౌనశ్రీ మల్లిక్ మరియూ అనేక సాహితీ స్రష్టలు, సాహితీ వేత్తలు, రచయితలు, కవులు పాల్గొన్న సభకు ఆహ్వానించడం తన అదృష్టంగా భావిస్తు న్నానని డాక్టర్ దేవులపల్లి పద్మజ అభిప్రాయపడ్డారు. వంగూరి ఫౌండేషన్ ద్వారా డాక్టర్ చిట్టెన్ రాజు ముప్పై ఏళ్ళ క్రితం ఫౌండేషన్ స్థాపించి,తెలుగు భాషా సాహిత్యాలకి సేవచేస్తూ, సాహితీవేత్తలను ప్రోత్సాహిస్తున్నారు. భారతదేశంలో ఈ ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ వంశీరామరాజు, మంగిపూ డిరాధిక కార్యక్రమ వ్యవహారాలు చూస్తారు. ఈ సంవత్సరం దోహా, ఖతార్ ఆంధ్ర కళావేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సు ఆద్యంతం అద్భుతం.అద్యక్షులు భాగవతుల వెంకప్ప, వారి సతీమణి, విక్రమ్ సుఖవాసి, రమేష్ దాసరి, సాయి రమేష్, గణేష్ మరియూ వారి బృందం జీవిత పర్యంతం గుర్తుండిపోయే ఆతిధ్యం, అభిమాన ఆప్యాయతలు పంచారు. వారికి కృతజ్ఞతలు తెలిపారు. రచయిత్రి అనేక పురస్కారాలు, సన్మానాలు అందుకున్నా, దోహా వేదికపై ప్రసంగించడం మధురస్మృతిగా ముద్రింపబడుతుందన్నారు. ఈ సందర్భంలో చిట్టెన్ రాజుకి ధన్యవాదాలు తెలిపారు.

52 లక్షల టీడీపీ సభ్యత్వాల నమోదు

లోకేశ్‌ను అభినందించిన సీఎం చంద్రబాబు

భవిష్యత్తులో కార్యకర్తలను ఆర్థికంగానూ, రాజకీయంగానూ పైకి తీసుకువస్తా..

టీడీపీ నేతలతో టెలీ కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు

# టీడీపీలో కష్టానికి తగిన గుర్తింపు



**అమరావతి, నవంబర్ 27 (ఆంధ్రపత్రిక):**ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ నేతలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వల్ప వ్యవధిలోనే 52 లక్షల టీడీపీ సభ్యత్వాలు నమోదు చేయించడంపై పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను అభినందించారు. సభ్యత్వ నమోదులో తొలి 10 స్థానాల్లో ఉన్న నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, నాయకులను కూడా అభినందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇచ్చి వారి కష్టానికి తగిన గుర్తింపును ఇచ్చామని అన్నారు. సరైన వ్యక్తిని సరైన చోట ఉంచుతామని చెప్పామని, చెప్పిన మాటను నిలబెట్టుకున్నామని అన్నారు. ఇక, కొత్తగా పొలిటికల్ గవర్నెన్స్ విధానం తీసుకువచ్చామని చంద్రబాబు వెల్లడించారు. పార్టీని ప్రభుత్వంతో అనుసంధానం చేసి కార్యక్ర మాలను ప్రజల్లోకి తీసుకెళతామని చెప్పారు. త్వరలో సాగునీటి సంఘాలు, సహకార సంఘాల ఎన్నికలు ఉన్నాయని...ఈ ఎన్నికల్లో నూ కూటమి అభ్యర్థులే గెలిచేలా కృషి చేయాలని చంద్రబాబు కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. భవిష్యత్తులో కార్యకర్తలను ఆర్థికంగా నూ, రాజకీయంగానూపైకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. గడచిన ఐదేళ్లలో పార్టీ క్యాడర్ బీమా, ఆరోగ్యం, విద్య కోసం రూ.140 కోట్ల మేర సాయం అందించామని వెల్లడించారు. రాష్ట్రంలో రోడ్ల మరమ్మతులకు రూ.1,400 కోట్లు మంజూరు చేశామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. సంక్రాంతి నాటికి రోడ్లపై గుంతలు లేకుండా చూస్తామని చెప్పారు. యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ముందుకెళుతున్నామని వివరించారు. మనం చేసే రాజకీయం కేవలం ప్రజల కోసమేనని స్పష్టం చేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని తప్పులు చేసేవారికి చట్టపరంగా శిక్ష పడేలా చేస్తామని అన్నారు. గత ఐదేళ్లు విచ్చలవిడిగా ఎక్కడిక్కడ భూ సమస్యలు సృష్టించారని చంద్ర బాబు ఆరోపించారు.

# వైభవంగా లక్ష కుంకుమార్చన




**తిరుపతి, నవంబర్ 27 (ఆంధ్రపత్రిక):**తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని బుధవారం ఉదయం లక్ష కుంకుమార్చన వైభవంగా జరిగింది. హిందూ సనాతన ధర్మంలో కుంకుమకు ఎనలేని ప్రాధాన్యత ఉంది. వివాహితురాలైన మహిళ నుదుట కుంకుమ ధరించడం వల్ల భర్త దీర్ఘాయుష్షు పొందుతాడని హిందూ ధర్మం చెబుతోంది. లక్ష్మీ, సరస్వతి, పార్వతి అమ్మవార్ల పేర్లతో పిలుస్తున్న శక్తి అమ్మవారికి ప్రతిరూపంగా సింధూరం లేదా కుంకుమకు ప్రాశస్త్యం ఉంది. అమ్మవారి ఆలయాల్లో బ్రహ్మోత్సవాలు లాంటి భారీ ఉత్సవాలను నిర్వహించే ముందు అర్చకులు లక్ష కుంకుమార్చన నిర్వహించడం సంప్రదాయం. ఈ విశిష్టమైన సేవ ద్వారా అమ్మవారు ప్రసన్నమై ఉత్సవాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా జరిగేలా ఆశీర్వదిస్తారని అర్చకులు తెలిపారు. ఆలయంలోని శ్రీకృష్ణ ముఖ మండపంలో శ్రీ పద్మావతి అమ్మవారిని ఆశీనులను చేసి ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అర్చకులు శాస్త్రోక్తంగా లక్ష కుంకుమార్చన సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చ కులు లక్ష్మీ అష్టోత్తరం, లక్ష్మీ సహస్రనామాలను వల్లిస్తూ అమ్మవారిని కుంకు మతో అర్చన చేశారు.

పెద్ద సంఖ్యలో మహిళలు ఈ సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జేఈవో గౌతమి, ఆలయ డెప్యూటీ ఈవో గోవిందరాజన్, పాంచరాత్ర ఆగమ సలహాదారు మణికంఠ భట్టర్, అర్చకులు బాబుస్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కేంద్రానికి పవన్ విజ్ఞప్తి

**ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ సింగిల్ విండోకు కస్టోడియన్‌గా ఉంటుంది**

**ఎర్ర చందనం అమ్మకాలు, ఎగుమతికి సింగిల్ విండో విధానం కావాలి**



**అమరావతి, నవంబర్ 27 (ఆంధ్రపత్రిక):** ఎర్రచందనం అమ్మకాలు, ఎగుమతుల ప్రక్రియను సింగల్ విండో విధానానికి మార్చాలని, దీని ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే 'ఈ–వేలం'లో మెరుగైన ఫలితాలు వస్తాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌కు తెలియ చేశారు. దేశ రాజధాని ఢల్లీలో పర్యటి స్తున్న పవన్ కళ్యాణ్ బుధవారం ఉదయం భూపేంద్ర యాదవ్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎర్రచందనం రక్షణ, స్మగ్లింగ్ నిరోధం, దుంగల అమ్మకం విషయంలో అనుసరి స్తున్న విధానాల మీద కేంద్ర మంత్రితో చర్చించారు.



విజయవాడలో పేదల నుంచి ఇంటి స్థలాల దరఖాస్తులను సేకరించిన సీపీఐ నాయకులు..




ఆంధ్రపత్రిక ఫోటోలు: సిహెచ్.విజయభాస్కర్

స్నాతకోత్సవానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేసిన యూనివర్శిటీ ప్రతినిధులు..



## తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలకు

# శాస్త్రోక్తంగా అంకురార్పణ

**తిరుపతి, నవంబర్ 27 (ఆంధ్రపత్రిక):**తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో నవంబరు 28 నుండి డిసెంబరు 6వ తేదీ వరకు వైభవంగా జరుగనున్న వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలకు బుధవారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది.సాయంత్రం 6 నుండి రాత్రి 8.30 గంటల నడుమ పుణ్యాహవచనం, రక్షాబంధనం, సేనాధిపతి ఉత్సవం, యాగశాలలో అంకురార్పణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం దంపతులు, డెప్యూటీ ఈవో గోవింద రాజన్, ఏఈవో దేవరాజులు, ఆలయఅర్చకులు పాల్గొన్నారు.




Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com